Issued on 29-5-'59

Volume XXI **11th December, 1958.**

No. 4 **(Thursday)**

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

	Pages
Papers laid on the Table of the House	
Amendments to the Andhra Inams Abolition and Conversion into Ryotwari Rules, 1957 .	225
Amendment to the Andhra Pradesh General Sales Tax Rules, 1957	225–226
Business of the House	226–227
Discussion Re Flood havoc caused in the State	227–230 231–254 248–319
Message from the Council	
Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1958	230
Discussion on the Report of the Andhra Pradesh Public Service Commission ...	254–284

NOTE *at the commencement of the speech denotes confirmation from the Member not received in time

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad–A. P.

THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[*Part II – Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

Sixteenth day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 11th December, 1958

The House met at Nine of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

Amendments to Andhra Inams abolition and Conversion into Ryotwari Rules, 1957

The Minister for Revenue (Sri K Venkata Rao) – Sir I beg to lay on the Table of the House under Section 17 of the Andhra Inams Abolition and Conversion into Ryotwari Act 1956, a copy of the amendments to Andhra Inams Abolition and Conversion into Ryotwari Rules 1957, published at page 606 of the Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette dated 27th November 1958

Mr Speaker Papers laid on the Table of the House

Amendment to the Andhra Pradesh General Sales Tax, Rules, 1957

The Minister for Local Adminstration and Labour (Sri K. Brahmananda Reddy) Sir, I beg to lay on the Table of the House under sub- section 4 of Section 39 of the Andhra Pradesh Sales Tax 1957, a copy of the

amendment to the Andhra Pradesh General Sales Tax Rules 1957 published at page 560 of the Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette dated 13th November, 1958.

Mr Speaker Papers laid on the Table of the House.

BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ అతివృష్టి, అనావృష్టులవల్ల, నదులు పొంగడంతో ఏర్పడిన పరిస్థితిని చర్చించుటకు 3 గంటలు వేసుకున్నాము తరువాత పబ్లిక్ సర్వీసు కమీషన్ నివేదిక మీద చర్చకు ఒక గంట అనుకొన్నాము పబ్లిక్ సర్వీసు కమీషన్ చర్చ మధ్యాహ్నం పెట్టుకొందామని అనుకొన్నాము కాని ప్రతిపక్ష నాయకులకు, వారి పార్టీవారికి ఏవో engagements ఉండడమువల్ల వీలులేదని అంటున్నారు

శ్రీ పి సుందరయ్య (గన్నవరం) పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ సమావేశము ఈ రోజున మధ్యాహ్నం పెట్టుకొన్నాం. అసెంబ్లీ ఉండదని ఆ నిర్ణయానికి వచ్చాము. దానిని యిప్పుడు మార్చడానికి వీలుఉండదు అదిగాక ముఖ్యమంత్రిగారికి కూడ కొన్ని కార్యక్రమాలుఉన్నాయని, అనికూడ మార్చుకొనడానికి వీలు ఉండదని అన్నారు

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్ సంజీవరెడ్డి) అధ్యక్షా, వరదల విషయంలో అన్ని జిల్లాలవారు మాట్లాడనవసరం లేదనుకొంటాను, వరదలకు గురిఅయిన ప్రాంతాల సభ్యులు మాట్లాడినట్లయితే వారు ఎక్కువ సంగతులు చెప్పగలుగుతారు రెవిన్యూ మంత్రిగారు వాటిని గురించి తగు ప్రయత్నం చేస్తారు ఇక పబ్లిక్ సర్వీసు కమీషన్ గురించి చాలా టైము అక్కరలేదని అనుకొంటాను నేను ఆ నివేదికను యిప్పుడే, యిక్కడ కూర్చొని చదివాను అందులో పెద్ద విషయాలు ఏమీ లేవు దానికి ఒక గంటకన్న ఎక్కువ అక్కర్లేదని నా ఉద్దేశం అవసరంఅయితే 1-30 వరకు అయినా కూర్చొని ఆ రెంటిని ఈ రోజే పూర్తిచేయవచ్చు

మిస్టర్ స్పీకర్ That is what I thought 12-30 కు వరదలపై చర్చ close చేసి, 1-30 కు మించకుండా సర్వీస్ కమీషన్ చర్చ కూడ ముగిద్దాం!

శ్రీ పి సుందరయ్య Flood relief 12 గంటలతో పూర్తిచేసి, 12 నుంచి 1½ గంటకు సర్వీస్ కమీషన్ నివేదికకు కేటాయిస్తే బాగుంటుంది

మిస్టర్ స్పీకర్ వరదలుకు రెండు గంటలు యిస్తాను 12-30 నుంచి సర్వీస్ కమీషన్ నివేదికమీద చర్చ చేయవచ్చు.

Discussion Re Flood havoc caused in the State

Sri K Venkata Rao Sir, I move that the Flood Havoc caused in the State be taken into consideration.

Mr Speaker Motion moved

శ్రీ కె వెంకటరావు అధ్యక్షా! మొన్ననే దీనికి సంబంధించిన వివరాలు అన్నీ మేజాపై ఉంచాను గౌరవ సభ్యులను దానిమీద చర్చ జరుపవలసినదిగా కోరుతున్నాను కాని ఈచర్చలో ఎక్కడెక్కడ ఏ లోపాలుఉన్నవో లేక క్రొత్తగా తీసుకోవలసిన చర్యలు ఏమిటో సభ్యులు వివరించినట్లయితే దీనివల్ల ఎక్కువ ఉపయోగం ఉంటుంది అటువంటి వాటిని వీలైనంత వరకు note చేసుకొంటాను ఇంకా individual cases లో ముఖ్యమైన విషయాలు ఉంటే వాటిని నాకు వ్రాసిపంపితే తగుచర్య తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాను.

మిస్టర్ స్పీకర్ గౌరవ సభ్యులకు ఒక మనవి వరద ప్రాంతాలలోని సభ్యులే మాట్లాడితే బాగుంటుంది ఇది జనరల్ డిస్కషన్ కాదు

శ్రీ యన్ సంజీవరెడ్డి అధ్యక్షా! దెబ్బతిన్న ఏరియా సభ్యులు మాట్లాడితే ఎక్కువ వివరాలు చెప్పగలుగుతారు సానుభూతి అందరికీ వుంటుంది కాని అనంతపురం జిల్లావారు, శ్రీకాకుళం జిల్లాలో వరదల గురించి అంత ఎక్కువ వివరాలు యివ్వలేకపోవచ్చు

మిస్టర్ స్పీకర్ ఆ ప్రకారంగా చేద్దాం

శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం-జనరల్) జనరల్‌గా మాట్లాడడానికి అవకాశంలేదా ?

మిస్టర్ స్పీకర్ లేదు కొంత అయినా affected ప్రాంతం అయిఉండాలి

శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ అసలు వరదలు రాకుండా ఉండడానికి మంచి suggestions యివ్వడానికి వీలులేదా ?

మిస్టర్ స్పీకర్ అది యిప్పుడు కాదు. దానికి Flood Preventive Department అని దేశం మొత్తంమీద ఉన్నది వాళ్ళు దానిని పరిశీలిస్తున్నారు దానిని గురించి యిక్కడ చర్చ అవసరంలేదు

శ్రీమతి సి అమ్మనరాజా (అత్తిలి) ఈ వరదలు గురించి రెవిన్యూ మంత్రిగారికేగాక P W D మంత్రిగారికికూడ సంబంధం ఉన్నది కాబట్టి

వారుకూడా ఉన్నట్లయితే, వారూ ఆ విషయాలువిని, సమాధానం చెప్పడానికి వీలు ఉంటుంది

మిస్టర్ స్పీకర్ ఇది మంత్రులందరి సమిష్టి బాధ్యత ఒకరి కొకరు జవాబుదారిగా ఉంటారు కాబట్టి ఫలానావారు ఉండాలి అని చెప్పడానికి వాక్కులేదు ఎవరో ఒకరు ఉంటే సరిపోతుంది

శ్రీ మహమ్మద్ తహసీల్ అధ్యక్షా, క్రిందటి సమావేశము పూర్తి అయిన తరువాత మేము ఇళ్ళకువెళ్ళి వరదలు రావుకదా అని ప్రశాంతంగా వున్నాము ఆగష్టునెల పూర్తయినది ఈ సంవత్సరము పంటలు బాగా పండాయి అని రైతులు ధైర్యంతో ఆశతోవున్నారు కాని సెప్టెంబరు 1వ తేదీని గోదావరి నదికి వరదలువచ్చి ఏజెన్సీ ప్రాంతాలన్ని పూర్తిగా మునిగి పోయాయి నేను యిప్పుడు కొన్ని లోపాలనుగురించి మంత్రిగారికి మనవి చేస్తున్నాను వరదలు వచ్చినపుడు స్థానిక అధికారులు చాలా నిర్లక్ష్యంగా ప్రవర్తించారని చెప్పక తప్పదు వరదలు ఉధృతంగా వచ్చిన పరిస్థితులలో అక్కడి ప్రజలు తిండిపదార్థాలనైనా తీసుకోకుండా ప్రాణాలను రక్షించుకోవడానికి మెరక ప్రదేశాలకు వెళ్లారు అక్కడి అధికారులు సానుభూతి మాత్రము చూపించారు లాంచీలలో తిండిగింజలను తెచ్చి ప్రజలకు ఉచితంగా యివ్వడానికి నిరాకరించారు వరదలు వచ్చిన సమయంలో కనీసం రెండు, మూడు రోజులవరకైనా వరద బాధితులకు ఉచితంగా ఆహారపదార్థా లివ్వాలని ప్రభుత్వంవారు అనేక దఫాలు చెబుతున్నారు కాని మేము అడిగినప్పటికీకూడ అధికారులు ఉచితంగా యివ్వడానికి అవకాశంలేదని చెప్పారు కోనవరం ప్రాంతంలో నియమించబడిన తహశీల్దారుగారు సక్రమంగానే పనిచేశారు డబ్బు తీసుకోకుండానే ప్రజలను మెరక ప్రదేశాలకు పంపించారు కాని దుమ్ముగూడెం దగ్గర ఆగిపోయిన ప్రజలు వెంకటాపురం వెళ్ళే సందర్భంలో అక్కడ వున్న ఆర్ డి ఓ డబ్బుయిస్తేనేగాని వెళ్ళడానికి వీల్లేదు అన్నారు అందుకోసం ప్రజలనుంచి 8, 9 రూపాయలు కఠినంగా వసూలు చేశారు ప్రజలదగ్గర డబ్బు లేకపోయినందువల్ల పైమీద కండువాను తాకట్టుపెట్టి ప్రయాణము చేయవలసిన పరిస్థితి ఏర్పడింది వరదలువచ్చి ప్రజలు బాధపడుతుంటే వారి దగ్గర నిర్బంధంగా డబ్బు వసూలుచేయడానికి పూనుకోవడం మంచిది కాదు "వరద బాధితులకందరకు సహాయం చేయవలసిన అవసరంవున్నది వెంటనే వైర్లెస్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసి తిండిగింజలు యిప్పించవలె"నని నేను అక్కడున్న ఆర్ డి ఓ తో చెప్పినాను "స్థానిక ప్రజలనుంచే ఫండ్స్ వసూలు చేసుకోవాలిగాని ప్రతిదానికి పైనుంచి డబ్బురావాలిఅంటే ఎల్లావస్తుంది" అని వారు నిర్లక్ష్యంగా జవాబు యిచ్చారు భీభత్సంగావున్న వరదలలో ప్రజలు

బాధపడుతుంటే వారి దగ్గరనుంచి ఫండ్స్ వసూలు చేయడం మంచిది కాదు అధికారమున్నదిగదా అని ప్రజలమాటను నిర్లక్ష్యముచేసి వసూలుచేయడం విచారకరము వరదలు పోయినతరువాత ఫ్లడ్ రిలీఫ్ కమిటీవేశారు అందులో కమ్యూనిస్టుపార్టీ తరఫునుంచి, కాంగ్రెసుపార్టీ తరఫునుంచికూడా ముఖ్యమైన సూచనలివ్వడం జరిగింది కాని ఆ సూచనలవల్ల యేమి పని జరుగలేదు ఆ ప్రాంతంలోని రోడ్లమీదనే కాకుండా యిండ్లలో కూడ ఎక్కువగా సిల్టు వేసింది ఇండ్లలోవున్న ఒండ్రుమట్టిని తీసుకోడానికి అనేక బాధలు పడుతున్న ప్రజలు రోడ్లమీద వున్న ఒండ్రుమట్టిని కూడ తీయాలంటే ఎట్లా సాధ్యమవుతుంది ఇటువంటి పరిస్థితిలో కనీసం రోడ్లమీదవున్న సిల్టునైనా తీయించమని అధికారులకు చెప్పుకుంటే "గ్రామాలలోని ప్రజలు ఏమిచేస్తున్నారు, ఆ పని వారే చేయాలి, సోషల్ సర్వీసు ఎందుకు చేయకూడదు" అంటూ సమాధానాలు చెబుతున్నారు మేము ఎన్నిచెప్పినప్పటికీకూడా విసేస్థిలో ఆ ఉద్యోగులు లేరు కోనవరం గ్రామములో వేసిన సిల్టు యీనాటివరకు అలాగేవుంది కొద్దిపాటి వర్షము వచ్చినా మోకాటి లోతు బురద ఏర్పడుతుంది నేను ఆర్ డి ఒ దగ్గరకు వెళ్ళినప్పుడు కొద్దిగా వర్షము వచ్చినది "నేను ఇక్కడకు వచ్చేటప్పుడు బూట్లతో వచ్చాను ఇప్పుడు యింటికి వెళ్ళాలంటే ఆ బూట్లు వూడదీసి చేత్తోపట్టుకొని యింటికి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది. కాబట్టి వెంటనే సిల్టు తీయించే ఏర్పాటు చేయించా"లని వారితో చెప్పాను సోషల్ వర్కు చేయమని చెప్పడమే తప్ప యింతవరకు యేమి పనిచేయడం జరుగలేదు వరదలో పాడైపోయినఇంటికి 30 రూపాయలు చొప్పున యివ్వాలని ప్రభుత్వము వారు శాంక్షను చేశారని నేను చెప్పిన తరువాత కూడ ఆలస్యముచేసి సెప్టెంబరు 1వ తేదీన వరదలు వస్తే అక్టోబరు 20 వ తేదీన డబ్బు యివ్వడం జరిగింది కూనవరం గ్రామములో కూలిపోయినవైతేనేమి కొట్టుకొని పోయినవైతేనేమి మొత్తం 275 ఇండ్లు పాడైపోయినవి అందులో 75, 80 ఇండ్లకు మాత్రమే నష్టపరిహారము యివ్వడం జరిగింది 15 రూపాయల చొప్పున 40 ఇండ్లకు రు.ల 30 చొప్పున 35 యిండ్లకు మాత్రమే యివ్వడం జరిగింది మిగతా యిండ్లకు యివ్వడానికి నిరాకరించారు ఇచ్చినవాటికైనా చాలా ఆలస్యంగా యిచ్చారు గుడిసెలు పడిపోయినవారు కష్టపరిస్థితిలో చుట్టపక్కాల యింటికి వెళ్ళి వేరే యిండ్లు కట్టుకోకుండా వున్నవారికి మాత్రమే డబ్బు యివ్వడం జరిగింది ఏదో అప్పుచేసుకొని చిన్న యిండ్లు కట్టుకున్నవారికి వారు ఎలాగు యిండ్లు కట్టుకున్నారుగదా అని ప్రభుత్వంవారు డబ్బు యివ్వడం మానివేశారు ఈవిధంగా అనేకచోట్ల జరిగింది దీనిని గురించి నేను జిల్లా కలెక్టరుకు వ్రాశాను ప్రజలంతా మెమోరాండాలు పెట్టారు ప్రభుత్వంవారు యీ

విషయాన్ని మరల పరిశీలించి నష్టపడినవారందరికి ఇంటికి రు ల 30 చొప్పున యిచ్చే ప్రయత్నము చెయ్యాలని మనవిచేస్తున్నాను

మరొకముఖ్యవిషయం మనవిచేస్తున్నాను సర్వసాధారణంగా గోదావరి నదికి వరదలు వచ్చుచునేవున్నవి వరదలు రావనే నమ్మకం ప్రజలకు యే మాత్రము లేదు ఇంచుమించు ప్రతిసంవత్సరము వరదలవల్ల ప్రజలు బాధ పడుతున్నారు మెరకప్రదేశాలలో స్థలాలు యిప్పించాలని అనేకమంది ప్రజలు కలెక్టరుగారికి దరఖాస్తులు పెట్టుకున్నారు ప్రజలు ముందుకొస్తున్నారు కాబట్టి ప్రభుత్వంవారు శ్రద్ధవహించి వారిని మెరకప్రదేశాలకు పంపించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను

భద్రాచలంనుంచి కూనవరంవరకు వున్న 30 మైళ్ళ రోడ్డులో చాలా భాగము కొట్టుకొని పోయింది అక్కడ ప్రతిసంవత్సరముకూడ డిశంబరు 1వ తేదీనుంచి బస్సు సర్వీసు వేస్తూవుంటారు ఈ సంవత్సరం మాత్రము డిశంబరు 1 కి రాలేదు సరికదా జనవరి 1వ తేదీకైనా వస్తుందనే నమ్మకంలేదు. ప్రత్యేక సిబ్బందినివేసి ఆరోడ్డును బాగుచేయించి జనవరి 15 నుంచైనా బస్సు సర్వీసు వేయాలి గోదావరిలో నీరు తగ్గిపోయింది కాబట్టి లాంచీలుకూడా నడవవు ఇటు బస్సు సౌకర్యముకూడ లేకపోతే ప్రయాణీకులకు ఆటంకం కలుగుతుంది అర్జంటుపనులు వుంటూవుంటాయి నడచి వెళ్ళడం సాధ్యంకాదు కాబట్టి వెంటనే ఆ రోడ్డును బాగుచేయించాలని కోరుతున్నాను

Message from the Council

Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1958

Mr Speaker I have to announce to the House that I have received the following message dated 10-12-58 from the hon Chairman of the Legislative Council

"In accordance with Rule 111 of the Andhra Pradesh Legislative Council Rules as adopted under Clause (2) of Article 208 of the Constitution of India, I return herewith a copy of the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1958 (L A. Bill No 37 of 1958) which was passed by the Legislative Assembly at its sitting held on the 5th December 1958 and transmitted to the Legislative Council for its recommendations, duly signed by me and state that this House has no recommendations to make to the Legisltive Assembly in regard to the said Bill."

శ్రీ జి లచ్చన్న (సోంపేట) అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మనకు ఇచ్చిన రిపోర్టులో ఇప్పటివరకు వచ్చిన లెక్కలను అనుసరించి వివరాలను తెలియజేశామని చెప్పినారు ఈ లెక్కలలో చాలా పొరపాట్లున్నాయని మనవి చేస్తున్నాను శ్రీకాకుళం జిల్లాకు సంబంధించినంతవరకు మేము సేకరించిన ఫోగట్టాకు మంత్రిగారు తెలియజేసిన ఫోగట్టాకు తేడా ఉన్నదని మనవి చేస్తున్నాను మా ఫోగట్టా ప్రకారం వరదలవల్ల 520 గ్రామాలు affect కాగా మంత్రిగారు 302 గ్రామాలే affect అయినట్లు తెలియజేసియున్నారు River channels విషయం తీసుకుంటే 90 channels వరకు దెబ్బతిన్నట్లు మేము తెలుసుకోగలిగాము, మంత్రిగారు 81 అని చెప్పినారు చెరువులు 140 వరకు దెబ్బతిన్నాయి మైనరు ఇరిగేషన్ వసతులు, మేము తెలుసుకున్న దానినిబట్టి, 3750 దెబ్బతిన్నాయి, మంత్రిగారు ఇచ్చిన అంకె 3074 వంతెనలకు కలిగిన నష్టం సంబంధించి, నాగావళి, కందివలస వంతెనలగురించి చెప్పినారేకాని కోమర్తిదగ్గర వంతెననుగురించి చెప్పలేదు నేను ఇదివరలో ఇచ్చిన motion ఈరోజున చర్చకు వస్తుందని తెలియజేసియున్నారు నిన్న రూలు 74 క్రింద మంత్రిగారు స్టేటుమెంటు ఇవ్వడం జరిగింది దానిపై నాఅభిప్రాయం ఇవ్వడానికి వీలులేక పోయింది ఇప్పుడుకూడా మంత్రిగారు లేకపోయినా—

రహదారులశాఖ మంత్రి (శ్రీ ఎమ్ నరసింగరావు) ఉన్నానండి

శ్రీ జి లచ్చన్న నాగావళిపై వంతెనకు ఇపుడు మరమ్మతుచేస్తామని అంటున్నారు నేను technical man ను కాకపోయిన, retire అయిన ఒక technical man ను నేను కనుక్కున్నాను మరమ్మతు చేయించవచ్చునా అనే విషయం గురించి 12 units కు పునాదులే ఊడిపోయాయి పునాదినుంచి మరమ్మతులు చేస్తాము అంటే ఇపుడున్న design పనికిరాదన్నది లోకానికి తెలిసిన సత్యం నాగావళి చాలా వడిగల నది Retire అయిన Overseer చెప్పినదానినిబట్టి చూస్తే, 70 అడుగుల వరకు loose sand ఉన్న ప్రాంతం 8 అడుగుల పునాదిని consolidation of sand అనే system ప్రకారం ఒక అమెరికన్ డిజైనును తయారుచేసి ఎక్కడో మారుమూలనవున్న నాగావళిమీద experiment చేయడం జరిగింది శ్రీకాకుళంజిల్లా దురదృష్టమో నాగావళి దురదృష్టమో తెలియదుకాని జరిగిన వ్యవహారం ఇది తిరిగి దీనికి మరమ్మతులు చేస్తాము అనుకోవడం చాలా పొరబాటు ప్రజల సొత్తును ఇంకా దండగ చేయడం అవుతుందేకాని మరమ్మతులు సాధ్యంకావు శంకున పోస్తేనేగాని తీర్థంకానట్లు technical man చెప్పిందే నిజం అనుకుంటే అనుకోవచ్చును కాని ఒక్కప్పుడు technical man కూడా పొరపాటు పడుతుంటాము అని

కూడా అనుకోవచ్చును అలాగె ప్రతిపక్ష గురించి ప్రాకులాడవలసి వస్తున్నదేమో తెలియదుకాని ఇది చాలా ప్రమాదకరమైన విషయం ఎన్ని సంవత్సరాలుగానో అవస్థపడగా వచ్చిన బ్రిడ్జి ఇది దీనికి ఈ పరిస్థితిలో మరమ్మతులు చేయడం ఆలోచిస్తాం పరిశీలిస్తాం, తెలుసుకుంటాం, అనడంబట్టి— ఆలోచించకుండాను పరిశీలించకుండాను ఎవరూ పనిచేయలేకపోయినా— బ్రిడ్జివేసినచోట మరమ్మతులుచేసే అవకాశం లేదని ప్రభుత్వదృష్టికి తీసుకురావలసియున్నది కంట్రాక్టర్లు ఇచ్చిన ప్రోగ్రాముబట్టి మొదట select చేసిన స్థలం execution లో మారిపోయిందని ఇదివరకు ఉండే design కూడా మారిపోయిందని high level లో డిపార్టుమెంటులో చర్చలు జరుగుతున్న సమయంలోనే సామాన్యమైన వరదలలో ఒక పునాది కదులుతుండగానే sink అయి drift అయిపోయిన ఘట్టం ప్రభుత్వ రికార్డులో ఉన్నదని తెలుస్తున్నది అప్పుడే objections raise అయినాయి విచారణ జరిగింది అయినా ఆ చోటనే కట్టడానికి నిర్ణయం జరగడం చాలా విచారకరమైన విషయం మరమ్మతులు చేయాలనే ఆలోచన సరియైనది కాదని తెలియచెప్పడానికి ఈవిషయం చెబుతున్నాను ఈ bridge ని submergeable bridge గా తయారుచేశారు అది చాలా పెద్దనది ఏజన్సీ ప్రాంతాలను పెద్ద market centre అయిన విజయనగరంతో కలపడానికి 40 సంవత్సరాల క్రితం ఉద్దేశించిన బ్రిడ్జి అది మొన్ననే చాలా నష్టం వచ్చి కొట్టుకుపోవడం జరిగింది ఆగస్టులోనేపనిపూర్తి అయినది ప్రారంభోత్సవం కొరకు రెండు నెలలు ఆగవలసి వచ్చింది అక్టోబరు రెండవ తేదీన గౌరవనీయులైన రహదారుల మంత్రిగారు ప్రారంభోత్సవం చేయనున్నారని తెలుసుకోగలిగాము దురదృష్టవశాత్తు వారు హాస్పిటల్‌లో ఉండడంవల్ల ప్రారంభోత్సవం ఈ రకంగా జరిగింది మరమ్మత్తులు చేయాలనేది ప్రమాదకరమైన ఆలోచన అని, క్రొత్త బ్రిడ్జి కట్టడానికి ఆలోచించాలని తిరిగి మనవిచేస్తున్నాను

శ్రీ ఎమ్ నరసింగరావు ఈవిషయమై ఒక స్టేటుమెంటు చదువుతాను

మిస్టర్ స్పీకర్ మీరు సమాధానం చెప్తారుకదా, అప్పుడే చదువవచ్చును

శ్రీ జి లచ్చన్న మిగతా రెండు వంతెనలు కిందివలస, కోమర్తికిసంబంధించినవి అవి national highways కు చెందినవి వాటిని తొందరగా నిర్మించడానికి చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను ఇక కలిగిన నష్టం గురించిన వివరాలు చెప్పడానికి నాకు ఇచ్చిన పది నిమిషాలు చాలదు అయితే ఒక్క విషయం మాత్రం చెప్పవలసియున్నది ఈ ప్రమాదంజరిగే సమయంలో జిల్లా కలెక్టరు సెలవుమీద హైదరాబాదులో ఉన్నాడు ఇక్కడ A.D C C.

సమావేశాలుండడంవల్ల తంతులు ఇచ్చినా మంత్రులు వెంటనే చర్య తీసుకునే అవకాశం లేకపోయింది కాకినాడ క్యాంపులో ఉన్న రివెన్యూ బోర్డు సభ్యులొకరు, ఆయనతోబాటే జిల్లా కలెక్టరు మా జిల్లాకు రావడం తటస్థించింది వెను వెంటనే జరుగవలసిన సహాయ కార్యక్రమాలు సక్రమంగా జరుగలేదని చెప్పవలసియున్నది ఏదో Philanthropic గా ఉదార దృష్టిలో జరుగవలసిన పని అని ఎంతైనా చెప్పవచ్చును ఆహార పదార్థాల సరఫరా గురించి rehabilitation కార్యక్రమాల గురించి ఏవో లెక్కలు తెలియచేశారు శ్రీకాకుళం జిల్లాలో నాలుగు కోట్ల రూపాయిల నష్టం జరిగినది ఒకపూట భత్యమైనా లేక గ్రామాలలోని ప్రజలందరు, స్త్రీలు పిల్లలతో సహా, పశులమాదిరి, ఇండ్లమీద అటకలమీద ఎక్కి, మూడురోజులు—ఒక రాత్రి, రెండు పవళ్లు— అలోమని గోలపెడుతున్నా ఏమాత్రం సహాయం వారికి అందకపోవడం కలెక్టరు సెలవులో ఉండడంవల్లనో మిగతావారికి ఏమి చేయాలో తెలియకపోవడం వల్లనో భగవంతుడు తెచ్చిన ప్రమాదం అనుకొనడమువల్లనో తెలియదుకాని ఈ విషయమై ఉదాసీనత చూపడం జరిగిందనీ, ఇది దురదృష్టకరమైన విషయం అనీ చెప్పవలసియున్నది మూడురోజులవరకు ఏ సహాయమూ వారికి చేరలేదు తరువాత రివెన్యూ బోర్డు మెంబరుగారు వచ్చారు రివెన్యూ మంత్రిగారు వచ్చిన రోజుకు ముందు P W D మంత్రిగారు వచ్చారు అప్పటికి జిల్లా అధికారుల రిపోర్టు తయారుకాలేదు నామకహా రిపోర్టు కూడా తయారుకాలేదు రివెన్యూ మంత్రిగారు వస్తున్నారని తెలిసి అప్పటికప్పుడు కలెక్టర్ ఆఫీసులో కూర్చుని తయారుచేసిచ్చిన రిపోర్టు అని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను అంతేకాని R D Os ను తాసిల్దారులను రివెన్యూ ఇనస్పెక్టర్లను అడిగి, విచారించి వ్రాసిన రిపోర్టు కాదని మనవిచేస్తున్నాను రివెన్యూ మంత్రిగారి కోసం తయారుచేసిన రిపోర్టు అది దీనిపై ఆధారపడకుండా అజమాయిషి చేయిస్తాను అని మంత్రిగారు తమ రిపోర్టులో తెలియచేసియున్నారు ఆ రకమైన వాగ్దానం వారు ఇచ్చినా ఆచరణలో ఒక ప్రమాదకరమైన ఇబ్బంది ఉన్నది

ఇదివరకు వ్రాసినదానికి stick up అవుదామనే తత్వముతో తాలూకా అధికారులు, జిల్లా అధికారులు వున్నారని మంత్రిగారి దృష్టికి తేదలచుకొన్నాను కళింగపట్నంలో ఇళ్ళు పడిపోయినవారి గురించి నిన్ననే నాకు ఒక రిపోర్టు వచ్చింది "ఇళ్ళు పడిపోయిన వారికి ఇదివరకే ఇచ్చివేసినాము, కొత్తవి లేవు ఏమీ పడలేదు" అనే ధోరణిలో జిల్లా అధికారులు వున్నారు గౌరవ సభ్యులు చెప్పినా లేక 10 వేల జనాభా వచ్చి సాక్ష్యమిచ్చినా, ఆ జిల్లాకు సంబంధించిన అధికారి తెలియచేయనంతవరకు ప్రభుత్వము చర్యలు తీసుకొనే

పద్ధతిలో లేదు మనము వ్రాసిన దానికి కట్టుబడివుండాలి దీనిని మార్చ కూడదు అనే తత్వాన్ని వదలుకొని అవసరమైనప్పుడు ప్రతి జిల్లాకు సహాయ పడాలని మనవి చేస్తున్నాను Irrigation tanks కి sfaff ని ఇస్తున్నామని మంత్రిగారు చెప్పారు మా జిల్లా పర్యటన చేసినపుడే extra staff ని ఇస్తున్నామని చెప్పారు కాని వస్తున్న రిపోర్టులను బట్టి చూస్తే సక్రమముగా పని జరగడములేదు దానికి ఎంత staff యిచ్చినారో తెలియడము లేదు Remission విషయము ఒక మాట చెప్పవలసియున్నది Remission ఇవ్వడానికి తీర్మానించుకున్నా మన్నారు శ్రీకాకుళం జిల్లాలోని Drought areas విషయములో ప్రత్యేక Consideration చూపించింది 2 అణాలకు తక్కువపంట వున్నపుడే remission ఇవ్వాలని Revenue Board Rules లో వున్నది క్రిందటిసారి 4 అణాలుగాని అంతకు తక్కువగాని పంట వున్నప్పటికి remission ఇవ్వవచ్చునని ప్రభుత్వము నిర్ణయించి వుంది ఈ సూత్రము flood affected areas లో అమలు చేయాలని మనవి చేస్తున్నాను

Mr Speaker Time is short చాలమంది స్పీకర్సు ఉన్నారు

శ్రీ జి లచ్చన్న ఒకపూట ఇస్తారని ఆశపడ్డాము రెండు గంటలన్నారు 2 నిమిషాలు మాట్లాడుతాను పాతపట్నం, పాలకొండ, బొబ్బిలి, చీపురుపల్లి, సాలూరుప్రాంతాలు శిస్తుల వసూళ్ళు అపుదల చేయమని అన్నారు దానిదిగువనే flood affected areas కనుక ఇంకావుంటే ఇస్తామన్నారు ప్రభుత్వము orders ఇస్తేగాని కలెక్టరులుచేసే ధోరణిలోలేరు నాగావళి, వంశధారలవల్లనే కాకుండా, చెరువులు తెగిపోయి జాహ్నుదా, మహేంద్రతనయా, చంపావతి మున్నగు యితర చిన్నవాగులవల్లను, బెండిగడ్డ మొదలైన గడ్డలవల్లను, ప్రమాదాలు ఏర్పడివున్నవి ఏ చెరువుతెగినా, ఏ వాగువచ్చినా, flood affected ప్రాంతాలకు శిస్తులవసూళ్ళ అపుదల చేయవలయునని కలెక్టరుకు ఆదేశాలు పంపవలయును దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వని ధోరణిలో ఈవ్యవహారం జరుగుతున్నది ఈ floods అనేవి దైవికముగా వస్తూవుంటాయి ఎవరిని నిందించలేము వీటిని సర్దుకొనడానికి కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నవి దానినిగురించి ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను ఈ విషయములో చాల erosion కూడ జరిగిపోయింది మంత్రిగారు వచ్చినపుడు Housing colonies గురించి చెప్పివున్నారు ఇంత వరకు చర్యలు తీసుకొనలేదు, వాటిగురించి reminders ఇచ్చి క్రొత్త ప్రాంతాలను ఏర్పాటుచేసి వారికి పునరావాసము కల్పించవలసి వున్నది ఇంక destitutes అనే సమస్యవుంది కొంతమంది ఒక్క అర ఎకరము భూమి, ఒక గుడిసె వున్నవారు వున్నారు ఆ రెండు కొట్టుకొనిపోయినవారు వున్నారు.

వీరు destitutes క్రిందకు వస్తారు వారు ఎంతమంది వున్నారో ప్రత్యేకముగా విచారించి వారికి వసతులు కల్పించవలసి వున్నదని మనవిచేస్తూ విరమిస్తున్నాను

శ్రీ ఆర్ లక్ష్మీనరసింహందొర (పెక్కలి) అధ్యక్షా, మా శ్రీకాకుళం వరద భీభత్సాన్నిగురించి శ్రీ లచ్చన్నగారు కూలంకషముగా చెప్పారు మాకు ఈవరదలు మొదటిసారికాదు నేను ఎరిగివున్న 30 సం॥ల కాలములో ఇది 3 వ పర్యాయమో 4 వ పర్యాయమో అందుచేత వరదలుగురించి మిక్కిలి శ్రద్ధవహించవలసిన అవసరము కలిగినది వరదలు రావడము నదీతీరములోని వారికి సహజమే మేము అందుకు అలవాటు పడిపోయాము మాదౌర్భాగ్యమేమోకాని ఈ నదులవలన ఏమి లాభము లేకపోగా 10 సం॥ల కొకసారి ప్రజలు నిరాశ్రయులు కావడం, పంటలు పాడైపోవడము జరుగుతున్నది దీనికి ఈనాగరిక ప్రపంచములో ప్రతిక్రియలేదా ఇంత science advance అయిన ఈ ఆధునిక యుగములో నదులవల్లవచ్చు ఈవరదలకు ఇంత పరితపించవలసి రావడం మాదురదృష్టము అనుకొంటాను ఇంకొక 10సం॥ల కాలము వేచివుంటే science ఇంకా అభివృద్ధి పొందవచ్చును మేఘాలు పట్టి వర్షాలు కురుస్తుంటే ఆకాశములోనికి పోయి ఆ మేఘాలను చెదరగొట్టి వర్షము ఎక్కువగా కురవకుండా చేయు రోజులు వస్తవని ఆశిస్తాను అంతవరకు మనం ఓపిక పట్టవలయునను కొంటాను మా ప్రాంతములో నాగావళి నది రెండు వేల చదరపు మైళ్ళ స్థలానికి drainage గా వుంది అక్టోబరు నెలలో ఒక్కసారిగా 30 అంగుళాల వర్షము కురవడమువల్ల నీరు అంతా ఒక్క నదీ మార్గాన్నే పోవడం తటస్థించింది అందుచే యింత భీభత్సం జరిగింది- నా యింటిలో 6 అడుగుల నీరు వుంది అప్పుడు నేను ఆక్రందించానో, విచారించానో చెప్పలేను నాకు ఒక వెయ్యిరూపాయలు ఖరీదు గల Compound wall పోయింది నేను అడిగినా నాకు ఏమి ఇవ్వరు అనుకోండి కాని దాని కంత విచారము లేదు నా యింటి ప్రక్కన కొద్ది దూరములో 2, 3 వందల హరిజనుల కొంపలు వున్నవి శ్రీకాకుళం పట్టణములో మొత్తము 2 వేలవరకు కొంపలు పోయినవి పంటలు పోయినవి భూములు యిసుకమేటలు వేసినవి ఒక ఎకరము భూమి, గుడిసె వున్నవారు నిరాశ్రయులైనారు వీటిని ఎట్లా నిరోధించడ మన్నది పెద్ద సమస్యగా తయారైనది బ్రిటిష్ గవర్నమెంటు నాడు చేసిన G O ల ప్రకారము 30 రూపాయిలు ఇళ్ళుపోయినవారికి ఇచ్చారు ఊళ్ళో వున్నవారిని అడిగి 4, 5 శేర్లు బియ్యము ప్రోగుచేసి ఇచ్చేవారు ఆ దృశ్యం చూచుటకు చాల అసహ్యామనిపించేది. రెండవ పంచవర్ష ప్రణాళిక అమలు చేయు కాలములో కూడా 4 శేర్లు 5 శేర్లు

బియ్యము ఇంకా ప్రోగుచేసి పంచవలసి వచ్చింది కదా అని బాధ కలిగినది ఆ దృశ్యాలు చూడడం చాల కష్టమనిపించింది మాకు కలిగిన ఈ నష్టానికి పరిహారము ఏమిటో అని కనుక్కోదలిచాను

మాకు యిటీవల పదులక్షల రూపాయలతో కట్టిన బ్రిడ్జి ఒకటి పోయింది దానినిగురించి వివరంగా లచ్చన్నగారు చెప్పారు ఇటువంటివి దైవికంగా వరదలలో పోతుంటాయి ఉద్యోగుల లోపము ఉన్నదని అనుకోను పోయిన బ్రిడ్జిని ఒక విధంగా ఉపయోగించుకొని కొత్తబ్రిడ్జి కట్టుటకు ఆలోచించమని మనవిచేస్తున్నాను కడపలోమాదిరి ఆ బ్రిడ్జిని సింక్ చేస్తే కాజ్ వే గా ఉంటుంది నేను జిల్లాబోర్డులో ఉన్న రోజుల్లో దానికి బ్రిడ్జి ఆనకట్ట కలిపి మల్టిపర్పస్ ఉద్దేశంతో కట్టుటకు ఒక డిజైన్ తయారుచేశారు కాని బ్రిడ్జిముందు కట్టవలెనని ఆ మల్టి పర్పస్ స్కీము విషయం తరువాత చూసుకొనవచ్చునని అన్నారు **"A bird in the hand is worth two in the bush"** అని అనుకొన్నాము ఇప్పుడున్న బ్రిడ్జికి నా[illegible]దు మైళ్ళు ఎగువన నందివాడలో బ్రిడ్జి కమ్ రెగ్యులేటర్ కట్టినట్లయితే ప్రయాణ సౌకర్యముతోబాటు, కొన్ని వేల ఎకరాలకు నీరు సరఫరాఅవుతుంది దానినుంచి అక్కడి ప్రజల ఆర్థికస్తోమతుకూడ పెరుగుతుంది మన కృష్ణా బారేజ్ వలె అక్కడి ప్రజలకు ఎక్కువ ప్రయోజనకారిగా ఉంటుంది కాబట్టి నందివాడ దగ్గర బ్రిడ్జ్ కమ్ రెగ్యులేటర్ కట్టించుటకు సత్వరం పూనుకుంటే ప్రజలు చాల సంతోషిస్తారు ప్రభుత్వాన్ని అభినందిస్తారు

చాల భూములు ఇసుకమేటలు వేసినవి అవి తీయించుటకు అనేక సూత్రాలు చెబుతున్నారు ప్రభుత్వమే బుల్ డోజర్సుద్వారా చేయించాలని, సెంట్రల్ గవర్నమెంటు సహాయము వినియోగించుకొని చేయాలని అంటున్నారు లేక తక్కావీ లోన్సు యిచ్చి అది మళ్ళీ రెండుమూడు వాయిదాలలో వసూలు చేస్తామంటే కష్టమైపోతుంది అది కుదరదు వారికి దీర్ఘకాల వాయిదాలు - 20, 30 వాయిదాలు యిచ్చి తీర్చుకొనే అవకాశం కల్పించండి అందుకు నిబంధనలు సవరించుట అవసరమైనచో చేసి ప్రజలకు ఆ సౌకర్యం కలుగజేసి ఇసుకమేటలు తీసుకొనే అవకాశం కల్పించమని కోరుతున్నాను

పంటలు పోయినవి రెవిన్యూమంత్రిగారు, ముఖ్యమంత్రిగారు వచ్చి చూశారు అంతకు ముందే రెవిన్యూబోర్డు మెంబరు రాజుగారువచ్చి ప్రజలకు ఎంతో సహాయం చేకూర్చారు వారు ఆపత్కాలములో బంధువులా ఆదుకొన్నారు ఆయన రావడంవలన ఆ కాస్త రిలీఫ్ అయినా సత్వరం దొరికింది ఆయన ఒక తేదీవేసి ఫలానారోజున, ఫలానా గంటకు, ఫలానా ప్రజలకు సహాయం అందాలని గట్టి ఆర్డర్సు వేసి పంపగానే, ఆ ఆర్డర్సును శిరసావహించి ఉద్యోగస్థులు సత్వరం పనిచేశారు సంతోషం

ఇప్పు, గుడిసెలు పోయినవి పూర్తిగా ఇండ్లు పాగొట్టుకొన్నవారు హరిజనులు సాధారణంగా ఏ గ్రామములోనైనసరే మెరకస్థలాలు కానిచోట్ల, ధనిక రైతులకు అనుకూలంగా లేనిచోట్ల, పల్లపు ప్రదేశాలలో హరిజనులగుడిసెలు ఉంటాయి శ్రీకాకుళంలోకూడ అదేమాదిరి పల్లపుప్రదేశాలలో నదీలోయలో ఉన్న హరిజన గుడిసెలు అన్నీ పోయినవి వీరి గృహవసతికి దీర్ఘ కాలిక ప్రణాళిక ఒకటి ఎందుకు వేయకూడదని ప్లానింగు కమిటీలో అడిగాను గృహవసతికి ఏమి ఆలోచనలు చేస్తున్నారని కలెక్టరుగారిని అడిగాను భయపడ్డారు ఇది ఒక్కనాటిది కాదుకదా, డిల్లీలో నరావాసవసతులు కల్పించినట్లు అక్కడ ఇండ్లు కట్టించినట్లు, దీర్ఘకాలిక ప్రణాళిక వేసి నదీలోయలో ఉన్న జనానికి ఇండ్లు ఎందుకు కట్టించకూడదు అంటే, ఆ మాట ఆ సమావేశములో అర్థమయినట్లే లేదు ఈ సందర్భములో ఆ విషయము యిక్కడ చెప్పుటకు సమయము దొరికినందుకు సంతోషిస్తున్నాను శ్రీకాకుళంలో రెండువెల ఇండ్ల వరకు పోయినవి వారంతా సోషల్ సర్వీసు చేసేటటువంటివారు పాకివారు, డొమెస్టిక్ సర్వెంట్సు, బజారులో పనిచేసేవారు వారు లేకపోతే పట్టణంలో ఆర్థిక వ్యవస్థ నడవదు వారి సర్వీసెస్ ఎంతో అవసరం పదేళ్ళకొకవారి యీ విధంగా గుడిసెలు పోతున్నప్పుడు ఏ రు 30 లు చొప్పునో యిచ్చి కట్టుకొనమంటే ఎన్నిసార్లని కట్టుకొనగలరు? ఇది న్యాయంకాదు బాగా ఆలోచించి వాళ్ళను గురించి ఒక స్కీము వేయండి మెరక ప్రదేశాలు ఉన్నవి ఇదివరకే టౌను ప్లానింగువారు సెట్ ఎపార్టు చేసిఉంచారు ఇండ్లకు ఇంజనీర్సుచేత చీప్ డిజైన్ వేయించండి ఆ ప్రకారం రెండువేలో, నాలుగువేలో యిండ్లు కట్టిస్తే ఆ ప్రాబ్లెమ్ శాశ్వతంగా పరిష్కారం చేసినవారవుతారు బొంబాయి మొదలైన పట్టణాలలో హైర్ పర్చేజింగ్ సిస్టము ఉన్నది ఆ ప్రకారం అద్దె మాదిరిగా వసూలు చేసుకొనవచ్చును 20, 30 ఏండ్లలో తీరిపోతుంది శ్రీకాకుళం మ్యునిసిపాలిటీ చాల బీదది ఆర్థికస్తోమతు లేదు అందువల్ల ప్రభుత్వమే దీనికి పూనుకోవాలని మనవిచేస్తున్నాను

నా నియోజకవర్గములో వరదబాధకంటె అనావృష్టి బాధ ఎక్కువ ఇది సందర్భము కాకపోయినా చెబుతున్నాను అక్కడ వర్షములు లేవు పంటలు పండవు లేబరు మినిస్టరుగారు వచ్చినప్పుడు వారి దృష్టికి తెచ్చాను కొన్ని గ్రామాలలో అతివృష్టివల్ల పంటలు పోతే, కొన్ని గ్రామాలలో అనావృష్టివల్ల పంటలు పోయి ప్రజలు బాధపడుతున్నారు పంటలు లేకపోతే ఫస్టు **casualty** హరిజనులది వారికి పనులు కల్పించాలి ఇక్కడ హైదరాబాదులో పనులుఉన్నవి, నాగార్జునసాగర్ లో పనులుఉన్నవి, రమ్మంటే వారు రాలేరు అక్కడ స్టేటస్టిక్సుతీసుకొని ఎంతమందికి పని కల్పించగలమో,

ఎన్ని లక్షలు ఖర్చుపెట్టవలెనో ఆలోచించి వారికి జీవనవసతి కల్పించి వారి శ్రమను మనం సద్వినియోగం చేసుకొనుటకు సత్వర చర్యలు తీసుకొనవలెనని కోరుతున్నాను

చెరువులు పూర్తిగా పోయినవి మాకు ఇది పెద్ద ప్రాబ్లెమ్ సంవత్సరారంభంలో వర్షములు లేకపోవడం, మధ్యకాలంలో పెద్ద వర్షములు పడటం, చెరువులు పోవడం సంభవిస్తోంది ఇర్రిగేషన్‌కు సంబంధించి మైనర్ ఇర్రిగేషన్ అని, మేజర్ ఇర్రిగేషన్ అని అనేకవిభజనలు ఉన్నవి రెవిన్యూ డిపార్టుమెంటు వారు తమ చేతుల్లో అధికారం ఉంటుందని కాబోలు మైనర్ ఇర్రిగేషన్ వారి చేతుల్లో పెట్టుకున్నారు వారికి తగినసిబ్బంది ఉండదు ఎవరో సన్నకారు ఇంజనీరింగ్ ఉద్యోగులు, ఓవర్‌సీర్సు ఉంటారు వారిపైన పెద్ద ఉద్యోగి ఉండడు ఎస్టిమేటు చేయుటకు తగిన అవకాశంఉండదు శాంక్షన్‌చేసే అధికారి ఉండడు శాంక్షన్ అయిన తరువాత డబ్బు వచ్చినా, పని జరగదు, చెక్‌మెజర్‌మెంట్సు లేకపోవడం మొదలైన ఎన్నో చిక్కులు ఉన్నాయి

మైనర్ ఇరిగేషన్ స్కీములనైనా గట్టిగా చేయుటకు ప్రయత్నం చేయాలి మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించుటకు అదనంగా సిబ్బందిని వేస్తున్నామని గౌ రెవిన్యూమంత్రిగారు సెలవిచ్చారు మొత్తం తెగిపోయిన చెరువులను రిపేర్ చేయుటకు కొంత టైము నిర్ణయించి, ఆ టైములోపల ఎంతెంతపని జరుగుతున్నదో మంత్రిగారు రిపోర్టు తెప్పించుకొంటే, అక్కడ పని శీఘ్రంగా జరగటానికి అవకాశం ఉంటుంది ఆ విధంగా మంత్రిగారు చేస్తారని ఆశిస్తూ, నాకు యీ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులకు అభివందనములర్పిస్తూ ముగిస్తున్నాను

శ్రీ మహమ్మద్ రహంతుల్లా షైక్ (కడప) అధ్యక్షా, ఈ మధ్య కురిసిన అధికవర్షాలవల్ల, నదులకువచ్చిన వరదలవల్ల మన రాష్ట్రంలో ఏర్పడిన కష్టనష్టములనుగురించి రెవిన్యూమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ అంకెలతోసహా యీ సభఎదుట ఉన్నది మంత్రిగారు ఇచ్చిన అంకెలుచూస్తే, మా కడపజిల్లాలో జరిగిన నష్టము చాలా తక్కువగా చూపించారని నేను అనుకొంటున్నాను. విశాఖపట్నం జిల్లాలో 114 లక్షల రూపాయల నష్టము, శ్రీకాకుళం జిల్లాలో 80 లక్షల రూపాయల నష్టము వచ్చినట్లు వారిచ్చిన అంకెలబట్టి తెలుస్తున్నది వారిచ్చిన అంకెలుబట్టిచూస్తే, మా కడపజిల్లాలో 28 లక్షల రూపాయల నష్టము వచ్చినట్లు ఉన్నది అందులో, కడప పురపాలకసంఘం ఇచ్చిన 50 వేల రూపాయల నష్టం కలపలేదనుకొంటాను ఆనష్టముకూడ కలిపితే సుమారు 29 లక్షల రూపాయల నష్టము మా కడపజిల్లాలో జరిగింది దీని ప్రకారం 50 వేల రూపాయలు కడప ప్రజలకు పంచవలసియున్నది కాని మంత్రిగారు

ఇచ్చిన రిపోర్టు ప్రకారం, కడపజిల్లాకు 16 వేల రూపాయలు మాత్రమే ఇచ్చినట్లు తెలుస్తున్నది ఇది చాలా తక్కువని తమకు మనవిచేయుచున్నాను

అక్టోబరు 7 వ తేదిన రాత్రి 6 గంటలనుండి ఎనిమిదిన్నర గంటలవరకు ఎకధాటిగా కురిసిన వర్షంవల్ల కడప టౌనులో పెద్ద పెద్ద వరదలు వచ్చినవి చూచినవారికి ఆ వరదలలో ప్రజలు పడిన కష్టాలు తెలుస్తాయి ఇక్కడ నేను చెప్పినంతమాత్రాన వినేవారికి అంతబాగా తెలియవు ఇప్పుడు నేను ఆ దృశ్యమును తలచుకుంటే దుఃఖమువస్తున్నది వరదలు తగ్గిపోయేవరకూ నేను ఆ వరదలలో తిరుగుతూ సాధ్యమైనంతవరకు ప్రజలకు సహాయం చేశాను ఇండ్లు చాలవరకు కొట్టుకొనిపోయినాయి పేద కుటుంబాలవారు అన్ని వస్తువులను ఇండ్లలో వదిలిపెట్టి వరద ప్రవాహంనుండి తప్పించుకోడానికి ఈ వైపు వరద వస్తుంటే ఆవైపుకు, ఆ వైపున వరదలు వస్తుంటె ఈ వైపుకు పరిగెత్తినారు ఆ సమయంలో పెద్దలు, పిల్లలు, ఆడవాళ్ళు—అందరూకూడ యీ కష్టాన్నుండి తప్పించుకోడానికి ఎవరికితోచిన మార్గాన వారు ఇల్లు విడిచి భయంతో పోయారు ఇళ్ళు కొట్టుకొనిపోయినవారికి 30 రూపాయలు యివ్వాలని, గోడలు పడినవారికి 10 లేక 5 రూపాయలు ఇవ్వాలని చెబితే సరిపోదు, 30 రూపాయలు మాత్రమే ఇవ్వాలని చట్టంలో వుంది ఆ చట్టం ఎప్పుడో పాతకాలంనాడు చేయబడినది కనీసం 100 రూపాయలయినా లేకపోతే ఇల్లు ఎట్లా కట్టుకోగలరు ? మనం శాసనసభలో అనేక చట్టములను సవరిస్తున్నాము కాబట్టి యీ 30 రూపాయలు మాత్రమే ఇవ్వాలనే చట్టాన్ని వెంటనే మార్చవలెనని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను శ్రీకాకుళం జిల్లాలో కొందరికి 30 రూపాయలు, మరికొందరికి 15 రూపాయలు ఇచ్చామని మంత్రిగారు చెప్పినారు అక్కడివారికి ఇవ్వద్దని నేను చెప్పడంలేదు కాని వారికి ఇచ్చిన ప్రకారంగానే కడపజిల్లాలోని ప్రజలకుకూడ ఇవ్వండి అని మనవిచేస్తున్నాను ఇదివరకు 1903 వ సంవత్సరంలో ఇటువంటి వరద వచ్చింది అప్పుడు ప్రజలు చాల బాధపడినారు అప్పుడు ఒక ఆనకట్ట వుండేది ఇప్పుడు ఆ ఆనకట్టలను తీసేశారు ఆ తరువాత 1955 లో వర్షం వచ్చి మళ్ళా వరదలు వచ్చినవి మళ్ళా యీ సంవత్సరం (1958) లో మహా ప్రమాదమైన వరద సంభవించింది ఈ వరదల సమయంలో టౌనులోని సగం భాగం 6 అడుగులలోతు నీటితో నిండిపోయింది రైట్ ఫ్లడ్ బాంక్ పోవడమే దీనికి కారణం ఇప్పుడైనా ఆ ఫ్లడ్ బాంక్‌ను ఎత్తుచేయించి strengthen చేసినట్లయితే ఇక వరదలు రాకుండ చేయవచ్చునని మనవిచేస్తున్నాను కడప నుంచి రాయచూరుకుపోయే రోడ్డులోవున్న కాజ్‌వే అక్టోబరు 7 వ తేదీన పాడైపోయినది ఇంతవరకు దానికి ఏమాత్రంకూడ మరమ్మత్తులు చేయించ

లేదు ఏదో మన్ను మాత్రం అడ్డంవేశారు అది రోజుకు కనీసం 100 బస్సులు, లారీలు, కారులు పోయేరోడ్డు ఎక్కడకు పోవాలన్నా అదే మార్గం ఇంకొకమార్గం వున్నదికాని, దానిమీద పోవాలంటే 200 మైళ్ళు చుట్టు తిరగాలి అందువల్ల ప్రతి ఒక్కరు ఈ రూట్ మీదనే ప్రయాణం చేస్తారు ఇసుక, సున్నం, పెంకు మొదలైనవన్నీ ఆ రోడ్డు గుండానే బండ్లమీద తోలుకోవలసి వుంటుంది లారీలవారు ఆ గేటు మార్చుకొని ఇంకొక గేటు ద్వారా పోతూవుంటారు కాని ఎద్దులబండ్లు పోవాలంటే అదేదారి కావడం వల్ల ఎద్దులను చావగొట్టడం, బాధ పడడం జరుగుతున్నది. ఎద్దులు యీ బాధ పడలేక బండి లాగడం మాని పడుకుంటున్నాయి ఇటువంటి పరిస్థితులలో ఆ రోడ్డు పడిపోయి రెండు నెలలకు పైగా అయినా బాగుచేయించలేదు కడపనుంచి చెయ్యేరుపోయే రోడ్డు ఒకటి వున్నది అక్కడవున్న కాజ్ వే కూడ పడిపోయింది మంత్రిగారు అక్కడకు వచ్చినప్పుడు తక్షణమే పని మొదలుపెట్టి మరమ్మతు చేయించాలన్నారు కాని ఇప్పటివరకు ఏలాంటి పని కూడ జరుగలేదు పది పల్లెలవారికి అది ఒక్కటే రోడ్డు కూరగాయలు, గడ్డి- ఏ వస్తువులు తెచ్చుకోవాలన్నా ఆ రోడ్డు మీదనే వెళ్ళవలసివుంటుంది అక్కడ వరకు బండిమీద వచ్చి, అ కాజ్ వే దగ్గర బండి నిలిపి వస్తువులను నెత్తిన మోసుకొని తెచ్చుకోవలసివుంటున్నది ప్రజలు చాలా బాధపడుతున్నారు ఇది పాడైపోయి చాలా కాలం అయినప్పటికినీ ఇంతవరనూ మరమ్మతు చేయించడం జరుగలేదని తెలుపుతున్నాను దీనివిషయమై ఒక డీటైల్డు రిపోర్టు కావాలంటే, మంత్రిగారికి ఇచ్చాను కడప మునిసిపాలిటీ బీద మునిసిపాలిటీ నేను ఇచ్చిన రిపోర్టు ప్రకారం ప్రభుత్వం డబ్బు యిప్పించాలని మనవిచేస్తూ యీ అవకాశం ఇచ్చినందులకు అధ్యక్షులవారికి ధన్యవాదాలర్పిస్తూ నేను విరమిస్తున్నాను

శ్రీ బి రత్నసభాపతి (బద్వేలు) అధ్యక్షా, మొట్టమొదట నేను మీ ద్వారా ప్రభుత్వమున ఒక విషయమును చెప్పవలసియున్నది అహారసమస్యలు వరదలకు సంబంధించిన సమస్యలు రాజకీయములకు అతీతమైనవి అందువల్ల ఏ పక్షమునకు సంబంధించినవారు సలహాలు ఇచ్చినప్పటికి కూడా వాటిని సమగ్రంగా ఆలోచించి, వీలైనంతవరకు పాలించడానికి ప్రభుత్వం పూను కొంటుందని ఆశిస్తున్నాను

ఈ రిపోర్టునుబట్టి ఆంధ్రదేశం మొత్తం పైన వరదలవల్ల 2,65 లక్షల రూపాయల నష్టం సంభవించినట్లు తెలుస్తున్నది ఇందులో ఒక్క ఇండ్లు మాత్రామే కొట్టుకొని పోవడంవల్ల వచ్చిన నష్టం 80 లక్షల రూపాయలని తెలియజేశారు ఇండ్లు పాడైనవారికి ప్రభుత్వం ఇచ్చిన సహాయం 5 లక్షల

రూపాయలు మాత్రమే ఇప్పుడు శ్రీ దొరగారు యీ విషయమై సుదీర్ఘంగా మాట్లాడినారు మంచి సలహాలు కూడా ఇచ్చారు ప్రతివారుకూడ యీ సమస్యలను గురించి ఆలోచిస్తున్నారు

సాధారణంగా ఇండ్లు కాలిపోవడంవల్ల, వరదలవల్ల నష్టపడడము తటస్థిస్తే పూర్తిగా నష్టమే కలుగుతుంది ఒక్క వస్తువుకూడ మిగులదు ఏ దోపిడీ అయినా జరిగితే దొంగపట్టుకుపోగా కొద్దో, గొప్పో మిగులుతుంది భుక్తికి సరిపడునంతవరకైనా మిగులుతుంది పోయినది సంపాదించుకొనేటంతవరకు భుక్తికి సరిపడు పదార్థాలు ఉంటాయి కాని, వరదలవల్ల, ఇండ్లు కాలడంవల్ల ఏమీ మిగలదు సర్వనాశనం అయిపోతుంది మళ్ళా ఒకటి, రెండు సంవత్సరములు కష్టపడి సంపాదించుకొనే వరకు భుక్తికి కూడ ఏమీ ఉండదు అటువంటి పరిస్థితులలో వారు భుక్తికి సంపాదించుకొనే అవకాశం ఏర్పడే లోపున వారి భుక్తికి ఏర్పాటు చేయవలసిన బాధ్యత, నివాసమునకు ఇండ్లు కట్టించి ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది ప్రభుత్వంవారు మొట్టమొదట ఈ విషయాన్ని గమనించాలని కోరుతున్నాను ఇప్పుడు ఇండ్లు పోవడం వల్ల దాదాపు 30 లక్షల రూపాయలు నష్టం వస్తే, దాదాపు 30 వేల ఇండ్లు పాడైపోతే వారికి 5 లక్షల రూపాయలు మాత్రమే ఇవ్వడం జరిగింది ఇంతకు ముందు రహమతుల్లాగారు చెప్పినట్లు, కడపజిల్లాలో ఇంచు మించు 1500 ఇండ్లవరకు కొట్టుకొని పోయినాయి ఒక్కొక్కరికి 2,3 రూపాయలు మొదలు 10, 15 రూపాయలు వరకు సహాయం ఇచ్చారు 15 రూపాయలు ఇండ్లు కట్టుకోడానికి సరిపోతాయా? కనీసం ఒకటి, రెండు రోజుల భుక్తికిఅయినాసరిపోతుందేమో ఆలోచించాలని మనవిచేస్తున్నాను అడవి నుంచి కలప తెచ్చుకోడానికి అనుమతి ఇస్తున్నామని మంత్రిగారు చెప్పినారు నా నియోజకవర్గంలోను, రాజంపేటలోను కూడా చాల ఇండ్లు కొట్టుకొని పోయినాయి ఇంతవరకు వారికి కలప తెచ్చుకొనే అవకాశం కూడ కల్పించని పరిస్థితులున్నాయి ఫారెస్టు డిపార్టు మెంటుకు వ్రాశామన్నారు ఆ శాఖ మంత్రిగారు అక్కడకు వచ్చినప్పుడు ఉపన్యాసం ఇచ్చారు కాని, ఇంతవరకు కలప తెచ్చుకోడానికి అవకాశందొరకలేదు, కలప తెచ్చుకోడానికి ప్రజలకు డబ్బు ఉన్నదా, వారి భుక్తికి ఉన్నదా అనే విషయం అటుంచి పర్మిషన్ కూడ ఇంతవరకు ఇవ్వలేదు అన్నం తినకపోయినా, ఏదో విధంగా శ్రమపడి కలప తెచ్చుకొని ఇండ్లు కట్టుకొనే శక్తి వున్నదో, లేదో, అది వేరు సంగతి కనీసం పర్మిషన్ అయినా ఇవ్వ లేదని మనవి చేస్తున్నాను

వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ పి తిమ్మారెడ్డి) గౌరవసభ్యులు పెద్ద నాయకులు అల్లా చెబితేసరికాదు స్థానికంగా అక్కడవున్న రహమతుల్లాగారు

దీనికి సంబంధించి ఒక కమిటీని కూడ వేసుకున్నారు నేను వారిని రెండు మూడు దఫాలు అడిగితే, పేదవారు అడవికిపోయి కలప తెచ్చుకోడానికి ఇబ్బంది వుంటుంది కాబట్టి ఇచ్చే డబ్బు ఇవ్వండి అని డబ్బు తీసుకున్నారు అంతేకాని, ఫారెస్టు డిపార్టుమెంటు నుంచి అభ్యంతరం ఏమీ లేదని మనవి చేస్తున్నాను

శ్రీ బి రత్నసభాపతి నేను వేసిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానం ఇవ్వలేదు ఫారెస్టు డిపార్టుమెంటువారు ఇంతవరకు పర్మిషన్ ఇచ్చారా?

శ్రీ పి తిమ్మారెడ్డి ఎవరైనా అడిగారా ?

శ్రీ బి రత్నసభాపతి నేనే అడిగాను అంధ్రదేశం మొత్తంమీద ఇండ్లు పాడైపోవడంవల్ల 30 లక్షల రూపాయల నష్టం వస్తే 5 లక్షల రూపాయలు మాత్రమే సహాయంగా ఇచ్చారు ఎక్కువ సహాయం ఇవ్వడానికి చట్టంలోని రూల్సు అడ్డం వస్తే వెంటనే మార్చవలసి వుంటుంది ఇది రాజకీయ సమస్యకాదు మంత్రిగారితో నేను ఇప్పుడు వాగ్వివాదమునకు దిగదలచుకోలేదు ఇది రాజకీయ సమస్యకాదని గుర్తించ వలసినదిగా ముఖ్యమంత్రిగారినీ, మంత్రిగారినీ కోరుతున్నాను ఇండ్లు కాలిపోవడం వల్లగాని, వరదలవల్లగాని నష్టం సంభవించితే ఎంత నష్టమయినదో, అంత నష్టాన్ని ప్రభుత్వమే భరించి మళ్ళా ఇళ్లు కట్టుకోడానికి అవకాశం కలుగజేయాలని కోరుతున్నాను మంత్రిగారు వచ్చి కడపజిల్లాలోని పరిస్థితులను స్వయంగా కొంతవరకు చూచినారు కాని, వారికి ఏమి ఇబ్బంది వున్నందువల్లనో వరదలవల్ల నష్టపడిన ప్రాంతాలన్నీ తిరగలేకపోయారు అక్కడ శాసన సభ్యులనందరినీ సమావేశపరచినారు అక్కడ మేమంతా అనేక విషయాలను చెప్పినాము రాజంపేట తాలూకా నుంచి చెయ్యేరు ప్రక్కన వుండే గ్రామాలన్నీ కూడా చాలవరకు నష్టపడినాయి

ప్రత్యేకంగా నందులూరు ఫిర్కాలోని టంగుటూరుమొదలైన 10, 15 గ్రామాలు చెయ్యేటి గట్టుపై వుండడం వలన అవన్నీ పూర్తిగా దెబ్బతిన్నవి సుమారు 40 సంవత్సరాలనుండి యిటువంటి వరద రాలేదు అకస్మాత్తుగా వరదరావడం వలన గట్లు తెగిపోయి గ్రామాలక్రింద ఏరుపారే పరిస్థితి ఏర్పడింది అక్కడ ఒక **Flood-bank** కట్టాలని యిదివరకునుండి చెబుతూవచ్చారు మంత్రిగారు ఒకరోజున ప్రశ్నావళిలో—దానిని అక్కడ కట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నాం, ఇంజనీర్లనుండి రిపోర్టు రావలసివుంది **Sanction** చేస్తాం అన్నారు దానివిషయం ప్రభుత్వం ఎంతవరకు యోచించిందో తెలియదు దానిని అక్కడ కట్టకపోతే—వర్షంవచ్చి ఏమాత్రం ప్రమాదం జరిగినా 4 వేలమంది ప్రజలు

సర్వనాశనం కావడానికిఅవకాశంవుంది నేనారోజు సమావేశంలో యీవిషయం చెప్పాను మళ్ళీ యిప్పుడు చెబుతున్నాను నేనిచ్చిన adjournment motionలో కూడా వుంది ప్రజలందరూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్నారు 1500 ఎకరం సారవంతమైన భూమి దెబ్బ తింటుంది ఈ పరిస్థితిని దృష్టిలోకి తీసుకొని సాను భూతితో ఆలోచిస్తారని ఆశిస్తున్నాను

అదేవిధంగా కడపజిల్లాలో రెండు పెద్ద నష్టాలు జరిగాయి సిద్దవటం దగ్గరి కాజ్వే, రాయచోటి, తాలూకా ఝాలాజుపల్లి కాజ్వే ఈరెండు పూర్తిగా దెబ్బతిన్నవి సిద్దవటం దగ్గరి కాజ్వే 1953 వ సంవత్సరంలో ఏర్పాటుచేశారు 7 లక్షల 20 వేల రూపాయలు దానిపై ఖర్చు చేశారు ఝాలాజుపల్లి దగ్గరి కాజ్వేకు దాని bills యింకా pay చేశారో లేదో నాకు తెలియదుగాని, రెండు లక్షల రూపాయలు దానిపై ఖర్చుచేశారు ఈరెండు ప్రాంతాలలోను రవాణా సౌకర్యాలు జరిగే అవకాశంలేదు ఇంతడబ్బు ఖర్చుపెట్టి కట్టినవి యింత సులభంగా వరద రావడంతో కొట్టుకపోవడానికి కారణం ఏమిటి ? ఇంజనీర్ల లోపమా ? కంట్రాక్టర్ల లోపమా ? డబ్బు సక్రమంగా ఖర్చు పెట్టారా ? ఎప్పుడో పాతకాలంనాడు కట్టినబ్రిడ్జీలు మొదలైనవి అలానే వుండగా మొన్న మొన్ననే కట్టినవి ఈ విధంగా కావడానికి కారణం ఏమిటి ? దీనిపైన ఎంకరీయ్వి జరిపించవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను

ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమైన ప్రాజెక్టులలో కడం ప్రాజెక్టు ఒకటి 4 కోట్ల రూపాయలతో 10 సంవత్సరాలు కృషిచేసి దీనిని కట్టారు. ఎందువల్ల తెగిపోయింది ? షట్టర్సు సమయానికి తెరిచారా ? లేదా ? ఎందువల్ల తెరవ లేదు ? లేక ఎంతనీరువుంది ? ఈ మొదలైన విషయాలపై విచారణ జరుగు తున్నదనుకోండి దానిపైన వెంకట కృష్ణయ్యర్‌గారు మొదటి రిపోర్టు నిచ్చారు ఆరిపోర్టుఏమైంది? మేము Estimates Committee వాళ్ళం ఆరిపోర్టు అడిగాము ఆ తరువాత వెంకట కృష్ణయ్యరుగారితో ఒక కమిటీని వేశారు ఆ కమిటీని వేయవలసిన అవసరమేమిటి ? ఆ కమిటీలో మొదట ఖోస్లాను వేస్తాం అన్నారు ఖోస్లాను ఎందుకు వేయలేదు ? ఇటువంటి నిష్కర్షమైన విషయాలు చేయడానికి ప్రభుత్వం ఎందుకు సంకోచిస్తున్నది ? ఒకవేళ ఇంజ నీర్లలోగాని ప్రభుత్వంలోగాని పొరబాట్లు వుండవచ్చును

శ్రీ ఎన్ సంజీవరెడ్డి ఖోస్లాను వేస్తామని ప్రభుత్వం ఎప్పుడు చెప్పింది, ఎక్కడ చెప్పింది, ఎవరికి చెప్పింది ? **If you can prove there will be value for what you are saying**

శ్రీ బి రత్నసభాపతి ఒకప్పుడు 'డెక్కన్ క్రానికల్' లో యీ **news** వచ్చింది నేను యిప్పుడది తీసుకురాలేదు

Sri N. Sanjeeva Ready That is exactly the misfortune. పత్రికలలో వాళ్ళే వ్రాసుకుంటారు, వాళ్ళే చదువుకుంటారు, ఇక్కడకు వచ్చి మంత్రి statement యిచ్చినట్లు చెబుతారు ఖోస్లాను వేస్తామనికాదు తిరుమలయ్యంగారు వచ్చారు వారొక రిపోర్టు యిచ్చారు అది చాలాచిన్నది, అరపేజీ వుంటుంది ఆ రిపోర్టు సభ్యులకు యిస్తే 'యిదేనా రిపోర్టు' అని నవ్వుతారు They would have laughed at us How can I place that before the public ? అందుకని మరల అక్కడకువెళ్ళి detailed గా study చేసి రిపోర్టు యిస్తే మంచిదని చెప్పినాము It was not satisfactory even to the Government ప్రజలకు ఏదైనా తెలియజేసే ముందు a fuller and comprehensive report కావాలని ప్రభుత్వోద్దేశం అంతేగాని- యిందులో ఏదో గూడుపురాణి వుందని, ప్రభుత్వంయొక్క తప్పువుందని, ఖోస్లాను వేస్తామని చెప్పిందని, యిన్ని 'if' లు పెట్టుకొని ఒక responsible member ఉపన్యసించడం మంచిదికాదు It will not be fair This will go to the press ప్రభుత్వంలో ఏదో గూడుపురాణి జరుగుతుందనే feeling ప్రజలలో కలుగుతుంది అవకాశం కలిగిందని గౌరవసభ్యులు యీ విధంగా మాట్లాడం మంచిది కాదు If you have got some authoritative information, kindly give it But, don't try to damn the Government because you have got an opportunity

శ్రీ బి రత్నసభాపతి అధ్యక్షా, నేను మొదటనే మనవిచేశాను ఒక వేళ నేను చదివిన information correct కాకపోతే నేను దానిని withdraw చేసుకుంటున్నాను ముఖ్యమంత్రిగారు చేసిన corrections నేను ఒప్పుకొంటున్నాను

కదంప్రాజెక్టు తెగిపోయిన తరువాత జరిగిన తతంగం చాలావుంది 15 వేల ఎకరం దానిక్రింద దెబ్బతింటుంది, దానికి వెంటనే మేము గుడివాడనుంచి నీళ్లు supply చేస్తాం అని statements చాల యిచ్చారు మంత్రిగారు దానికి సంబంధించి చెప్పారు దాని విషయమై నేను మొదటనే మనవిజేశాను ప్రాజెక్టులకు సంబంధించి రాజకీయాలేమీలేవు వ్యక్తిగతంగా వ్యవహారాలేమీ లేవు నీళ్ళ distribution కు సంబంధించి కదం ప్రాజెక్టుతెగిపోయిన తరువాత ప్రజలు 55 వేల రూపాయలు ఖర్చుపెట్టి చేసిన వ్యవహారంలో నాకు తెలిసినంతవరకు చాలా పక్షపాతం జరిగిందని చెబుతున్నాను ఈవిషయాన్ని విచారించడానికి ముఖ్యమంత్రిగారు పూనుకోవాలని కోరుతున్నాను ఆరోజున దానికి సమాధానం చెబుతూ మంత్రిగారు చాలా wild allegation చేశారు అని చెప్పారు దానిని మేము మాపార్టీ పత్రికలో

ప్రకటించాము దీనికి సంబంధించింది ఎంక్వయిరీచేయండి ఈరోజుకు కూడా సవాలు చేస్తున్నాం •

శ్రీ ఎన్ సంజీవరెడ్డి వారి సవాలుకు వెలలేదని తేలిపోయింది ఒకసారి కాదు, రెండుసార్లుకాదు నాలుగుసార్లు చెప్పాము వారు వెయ్యిసార్లు సవాలు చేసినా వాటికి వెలలేదు

శ్రీ బి రత్నసభాపతి శాసనసభలో ఎవరు ఏమిచెప్పినా వెలలేదు అండి ఆవిషయం మాకు ఎప్పుడో తెలుసు

మిస్టర్ స్పీకర్ ఏమి చెప్పినా అంటే?

శ్రీ బి రత్నసభాపతి వారు చెప్పినదానినిబట్టి శాసనసభలో ఏపక్షం వారు ఏదిచెప్పినా వెలలేదని తేలిపోయింది మాబాధ్యత మేము నెరవేర్చ వలసివుంది

శ్రీ కె వెంకటరావు అదికాదు వారు అన్నది గౌరవసభ్యులు సరిగా అర్ధంచేసుకోవాలి 'సవాలు' అనేముక్క ఎందుకు యిప్పుడు! ఎవరితో ఈతగవు? వారికి తెలిసిన విషయమేమిటో చెప్పమనండి

"ఫలానా ఇంజనీరు కళావెంకట్రావు దీనిలో 25 వేల రూపాయలు తినేశాడు" అనే విధంగా చెప్పండి ఊరికే సవాల్, సవాల్, సవాల్ అనడం వలన లాభంలేదు అది అలవాటు అయిపోతుంది 'సవాల్', 'మురిగిపోవడం' ఈ మొదలైనమాటలు vocabulary లో దూరాయి వాటిని control చేసుకోమని చెబుతున్నాం యిక్కడ ఎవరుచెప్పినా విలువలేదంటే—యిక్కడ మనమంతా కూర్చోడం దేనికి, పైగా సాయంత్రంకూడా సమావేశమవుదామంటున్నారు

శ్రీ బి రత్నసభాపతి మంత్రిగారు దీనిని బాధ్యతతో తీసుకుంటారని చెబుతున్నాను

కదం ప్రాజెక్టుకు సంబంధించి యింకా కొన్ని వ్యవహారాలు జరిగాయి వాటన్నింటిని విచారించడానికి All-party Committee వేసిగాని, లేక మరొకవిధంగాగాని దీనికి పూనుకొనవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను

శ్రీ రాజాసాగి సూర్యనారాయణరాజు (నరసీపట్నం-జనరల్) అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్ మీది ఏ జిల్లా?

శ్రీ రాజాసాగి సూర్యనారాయణరాజు విశాఖపట్నం జిల్లా

మిస్టర్ స్పీకర్ ఎందుకంటే- యిందాకటినుండి ఒకాయన సవాలు చేస్తున్నాడు (నవ్వులు)

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు ఈసంవత్సరం మా విశాఖపట్నం జిల్లాలో సుమారు రెండు సార్లు వరదవచ్చింది మొదటిసారి అక్టోబరు నెల 8, 9 తారీఖుల్లోను, రెండవసారి 19, 20, 21 తారీఖుల్లోను వచ్చింది దీని వలన అనకాపల్లి, ఎలమంచిలి, చోడవరం మొదలైన తాలూకాలు పెద్దనష్టానికి గురిఅయినవి అక్కడి ప్రజలు భరింపరాని బాధలు పడ్డారు ఇటువంటి సమయంలో 22 వ తారీఖున ముఖ్యమంత్రిగారికి తెలిపితే, "Orders నేను యిదివరకే పంపించాను. మీరేమీ భయపడవలసిన అవసరంలేదు" అని వారు హామీ నిచ్చారు వెంటనే ఆ ఆర్డర్సును ఉద్యోగులు అందరూ సహకారంతో అమలుజరిపి, వారికి కొంత relief ను కల్పించినందుకు నా హృదయపూర్వక అభినందనలు వారికి అర్పిస్తున్నాను

జిల్లా కలెక్టరు శ్రీ ఐ. జె నాయుడుగారు ఆ సమయములో కమాండర్ లాగావ్యవహరించి,అన్నిడిపార్టుమెంటుల ఉద్యోగులతోను relief పనిని చక్కగా నిర్వహించి, ప్రజలకు ఆనందమును కలిగించినందుకు వారిని కూడ నేను అభినందిస్తున్నాను

మా జిల్లాలోని 'District Relief Committee' వారు 'ప్రేమ సమాజం' ద్వారాజరిపించినపనులకుకూడావారిని ఈసందర్భంలోఅభినందించవలసిఉంటుంది ఆ సమయములో రెవిన్యూ, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి, రాకపోకల శాఖా మాత్యులు, ముఖ్యమంత్రి వరుసగా వచ్చి వరద దెబ్బ తిన్న అన్ని ప్రదేశాలను చూశారు వారి కష్ట సుఖములన్నీ విన్నారు ఆవిధంగా ప్రజలకు కొంత ఓదార్పును కలిగించినందుకు వారికి నా హృదయపూర్వక అభినందనలు తెలుపు తున్నాను మా జిల్లా మొత్తమ్మీద మూడు తాలూకాలలో మాత్రం ఉపద్రవ మైన నష్టం కలిగింది మొత్తం జిల్లాలో ఆ యా ప్రాంతాలలో ఒక్కొక్క మోస్తరుగా చిన్నచిన్న నష్టాలు జరిగాయి ఈ వరద వలన భీమునిపట్నం తాలూకాలోని డెంకాడ ఆనకట్ట పోయినది 5, 6 లక్షల రూపాయిలు దాని మరమ్మతుకే వినియోగించవలసియున్నది ఈ ఆనకట్ట దెబ్బతినడం వలన పంట తడికి కూడా నీరు రాని పరిస్థితి ఏర్పడి, ప్రజలు చాలా బాధలుపడినారు తాత్కాలికంగా అక్కడ కట్లుగట్టి నీరు supply చేయడానికి కొన్ని ప్రయత్నాలు జరిగాయి. కాని వర్షంరావడంతో ఆ కట్లు తెగిపోయాయి అయితే, తిరిగి వర్షం రావడం వలననే పంట తడవడానికి అవకాశమేర్పడినది ఇందుకు నేను ఆనందిస్తున్నాను ఈ మూడు తాలూకాలలో ఎంత నష్టం ఏవిధంగా జరిగిందో మొన్న మంత్రిగారు చదివిన రిపోర్టు వలన తమకు విశదమయ్యేఉంటుంది.

తెగిపోయిన చెరువుల సంఖ్య విషయంలో వారి లెక్క సరిగానే వున్నదని నాభావం అయితే కొంతమంది చాలా చెరువులు తెగిపోయినవి లెక్కలోకి రాకుండావున్నవని చెప్పడం సరికాదు ఏ గ్రామంలోను తెగిన చెరువులను వుద్యోగులు లెక్కలోకి తీసుకోకుండా వుండలేదు **B D O** లు, **Revenue Department** వుద్యోగులు మొదలైనవారు అంతటా తిరిగి ఎన్ని చెరువులు, గండీలు మరమ్మతుకావలసివున్నవో పరిశీలించారు ఆఖరికి **Police Department, Forest Department** వారు కూడా ఎంతో కష్టపడి పనిచేశారు నేను యిదివరకు 4, 5 సార్లు వరదలురావడం చూచాను కాని ఈ సమయంలో వుద్యోగులు చేసిన సేవను చూసి 'వుద్యోగులు ఈవిధంగా మారుతారా' అని నేను ఆశ్చర్యపడ్డాను

ఈ సందర్భంలో నేనొక ముఖ్యమైన విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకరాదలచుకున్నాను ఈ పరిస్థితిలో అనకాపల్లి మ్యునిసిపాలిటీకి చాలా నష్టము సంభవించినది ఎలమంచిలి మునిసిపాలిటీకి కూడ చాల నష్టము కలిగినది ఈ flood relief కు సంబంధించి సహాయముచేయువాటిలో ఈ రెండు మునిసిపాలిటీల విషయము లేదు అందుచేత వారికి తగు ఆర్థికసహాయము చేయుటకు పూనుకొనవలసినదిగా మంత్రిగారిని అభ్యర్థిస్తున్నాను ఎలమంచిలి తాలూకాలో వరదకు గురియైన కొన్ని గ్రామాలను మేము చూడడం తటస్థించినది ఆ గ్రామాల్లో పునాదులు కూడ కనిపించకుండ పోయిన యిళ్లు కొన్ని వున్నవి ఈ పరిస్థితిలో మరల వారేవిధంగా యిళ్ళు కట్టుకొనగలరో తెలియదు శ్రీ లక్ష్మీనరసింహం దొరగారి యింటివద్ద కూడ 6, 7 అడుగుల వరకు నీరు వచ్చినదని చెప్పారు వారి యింటిచుట్టూ ప్రహరీ అంతా పడిపోయినది దాదాపు వెయ్యి, పదిహేనువందలరూపాయిలు నష్టం కాని వారికి యీ విధంగా సహాయం చేయమని నేను కోరలేదు ఇటుకలతో కట్టిన పునాదులుకూడ లేకుండ పోయిన యిళ్లు అనేకగ్రామాల్లో వున్నాయి ఆ గ్రామాల పేర్లను యిప్పుడు నేను చెప్పలేను చాలా వున్నాయి

ఎలమంచిలి, అనకాపల్లి, చోడవరం తాలూకాలలోని పరిస్థితులను చూసి కళ్ళంట నీళ్ళు గిర్రున తిరిగాయి వాటినిచూసి మేముపొందిన బాధ యిప్పుడు చెప్పలేను శ్రీ లక్ష్మీనరసింహం దొరగారు సూచించినట్లు—ప్రభుత్వానికి ఎక్కువ నష్టం కానివిధంగా ఒక చిన్న స్కీమును వేసి వరదలవలన నష్టపడిన పేదవారికి సహాయపడవలసినదిగా కోరుతున్నాను

వరద నిరోధక ప్రాజెక్టులు మా జిల్లా మొత్తమ్మీద అసలు లేవు మామూలు ప్రాజెక్టులు వున్నవని గనుకనా ఈ ప్రాజెక్టులు లేవని విచారించడానికి! ఈ విషయమై కేంద్రంతో రెవిన్యూ మంత్రిగారు సంప్రదించినట్లు

తెలిసినది వచ్చిన నష్టాన్ని ఆదుకోనడంలో రెండుకోట్లపైన అయ్యేది వారు భరిస్తామని తెలిపినట్లు తెలుస్తున్నది అందువలన వరదనిరోధకానికి కావలసిన ఏర్పాట్లు ఈ ఖర్చులోనే కలిపి చేస్తే బాగుంటుంది ఈ సంవత్సరం డెంకాడ ఆనకట్టను మరమ్మతు చేయవలసియున్నది

ఇక మేజరు, మైనరు ఇర్రిగేషను ప్రాజెక్టుల తాలూకు గండీలు పూడ్చడము మొదలైనవాటి విషయంలో ఒక సలహా సూచించదలచుకున్నాను లేనిదగ్గర ఎక్కువ ఎస్టిమెట్ వేసి, వున్నదగ్గర వుద్యోగులు సక్రమంగా పని చేయకపోవడం జరుగుతున్నది అందువలన పై వుద్యోగులు సక్రమంగా పరిశీలిస్తూ, సరియైన విధంగా డబ్బును ఖర్చుపెడుతూ, ఉద్యోగులతో పనిచేయిస్తూ సొమ్మును వినియోగిస్తారని ఆశిస్తున్నాను

ఇంకా చెప్పవలసిన విషయాలు చాలా ఉన్నవి ఆ విషయాలన్నీ మా జిల్లాకు సంబంధించిన మిత్రులు చెబుతారు నా కీ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి కృతజ్ఞత తెలుపుతూ యింతటితో విరమిస్తున్నాను

శ్రీ పి నరసింహప్పారావు (పాలకొండ) అధ్యక్షా, వరదలకు సంబంధించి యీనాడు చర్చ జరుగుతున్నది మా జిల్లాలో జరిగినవి కొన్ని మిత్రులు చెప్పారు వరదలు వచ్చాయి కళ్లారా చూశాము ఎన్నడూలేనంత ఉధృతంగా యీసారి వరదలొచ్చాయి 1939 వ సంవత్సరం బ్రిటిషు ప్రభుత్వ కాలంలో ఒకసారి వచ్చింది తరువాత 1949 లో మరొకసారి వచ్చింది ఈవిధంగా నాగావళి రావడం యిది మూడవసారి అయితే ఈసారి వచ్చిన వరదలకు కలిగిన నష్టాన్ని చూసి, వెంటనే releif నిచ్చి, ప్రజలకు తగిన సదుపాయాలు సంజీవరెడ్డిగారి ప్రభుత్వంలో కలిగించినట్లు యిదివరకెన్నడు జరగలేదు కొన్ని కారణాల చేత ఆ సమయంలో కలెక్టరుగారు అక్కడ లేకపోయినారు మేము వైర్ చేసిన వెంటనే ముఖ్యమంత్రిగారు రెవిన్యూబోర్డు మెంబరును పంపారు. ఈ విషయం తెలిసి కలెక్టరుగారు వెంటనే శ్రీకాకుళం వచ్చారు ప్రతిచోట అసిస్టెంటు కలెక్టరు, సబ్-కలెక్టరు, ఎస్టేటు మేనేజర్సు, రెవిన్యూ ఉద్యోగులు వీరందరిని అక్కడక్కడ పెట్టి ప్రతివారికి relief fund యిప్పిస్తూ ప్రజలకు తగు సదుపాయంచేశారు ఎందుకంటే—చేసింది లేదనిచెప్పడం యిదివర కెన్నడూ జరగలేదు పదో, పదిహేనో ఒక్కొక్కరికి యివ్వవచ్చు, అసలు యిక్కడ డబ్బు గురించికాదు జరిగే ప్రతి నష్టానికీ ప్రభుత్వం మాత్రం ఎంతకని యివ్వగలదు ? మా తాలూకాలో అధికంగా పంట నష్టం కలిగింది ప్రభుత్వం యివ్వగలదా, remission మాత్రం ఎంత యివ్వగలదు ? అదికాదు, ప్రభుత్వం వెంటనే చూసిందా, లేదా అన్న point మాత్రమే యిక్కడ వుంది ప్రభుత్వం

వారు పూర్తిగా పనిచేశారు. అవకాశం వున్నంతవరకు చేస్తామని వాగ్దానం చేశారు ఇరిగేషన్, రెవిన్యూ శాఖా మంత్రులు, ముఖ్యమంత్రి ముగ్గురూ వచ్చి నష్టపడిన ప్రదేశాలన్నీ చూశారు అందరి వద్ద తగిన సలహాలు పుచ్చుకున్నారు తప్పకుండా చేస్తామని వాగ్దానంచేశారు ఆవిధంగా వారు సహాయంచేస్తారని ఆశిస్తున్నాను

నాగావళికి సంబంధించిన బ్రిడ్జి గురించి మిత్రులు చెప్పారు అది న్యాయమే ఈ సందర్భంలో ఇంజనీరింగు డిపార్టుమెంటు వారి దృష్టికి ఒక విషయం తీసుకవస్తాను మామూలు సంసారులు కట్టుకునే యిల్లుకు సామాన్యంగా 10 అడుగులు పునాదివేస్తారు యిప్పుడు హైదరాబాదులో ఏ ఒక్కరు 10 అడుగులు లేందే కట్టడంలేదు అటువంటిది నాగావళి వంటి పెద్దప్రాజెక్టుకు 8 అడుగులు పునాదివేసి కట్టారు దీనిని బట్టి ఆలోచించండి వారెంత తెలివిగల వారో ! మంత్రిగారు వీటన్నింటినీ ముందు పరిశీలించాలని మనవిజేస్తున్నాను

నాగావళికి అవతలవైపున ఎరకారాయపురం మొదలు కళ్ళేపల్లి వరకు రెండు వైపుల flood banks కట్టించవలసినదిగా మేము యిదివరకు రెవిన్యూ మంత్రిగారి దృష్టికి తీసుకవచ్చాము ఈవిధంగా కట్టకపోతే ఆ ప్రాంతం నాగావళి వలన దెబ్బతింటుందని మరొకసారి గుర్తుచేస్తున్నాను.

నందివాడ ప్రాజెక్టు గురించి యింతకుముందు మాజీ స్పీకరుగారు చెప్పారు ఈ ప్రాజెక్టువలన 50 వేల ఏకరాలు సాగులోకి వస్తాయి దిగువకు వరదరావడం కూడ తగ్గుతుంది. దీనిని వెంటనే కడితే **Betterment Tax** యిచ్చుకోడానికి రైతులు కూడ సిద్ధంగావున్నారు

అడవులలో కర్ర యివ్వడానికి ఆర్డర్సు వేశారని మంత్రిగారు చెప్పారు అందుకు వారికి ధన్యవాదాలు మా కలెక్టరుగారు అడవులనుంచి ఎంతకర్ర కావలసివచ్చినా యివ్వమని చెప్పారు మా తహశీల్దారుతో కలసి మేమంతా పనిచేశాము ప్రజలకు కావలసినవి సప్లయిచేయడంలో ఏమాత్రం తక్కువ చేయలేదు రెవిన్యూ మంత్రిగారుకూడ యికముందు తప్పక సహకరిస్తారని ఆశిస్తున్నాను మా జిల్లాలో ప్రభుత్వం చాల పనిచేసింది చేసిన దానిని లేదని మాత్రం చెప్పలేము కాని యింకా చేయవలసినది చాలా ఉన్నది ముఖ్య మంత్రిగారు వచ్చినప్పుడు వారికి ఈ విషయాలన్నీ చెప్పాము వారు శ్రద్ధతో ఆలకించారు తప్పక వారి సహకారం యింకా మాకు లభిస్తుంది అనడంలో సందేహంలేదు కొన్ని కొన్ని గ్రామాలలో మూడురోజుల వరకు తెప్పలమీద వెళ్లిన సందర్భాలు ఉన్నాయి రెవిన్యూబోర్డు మెంబరుగారు వచ్చినప్పుడు నాలుగు అడుగుల నీటిలో జట్కామీద తీసుకొని వెళ్లవలసి వచ్చింది అటువంటి

గ్రామాలను అక్కడనుంచి మార్చడం అవసరం మారుస్తామని మంత్రిగారు అన్నారు ఎక్కడైనా స్థలంచూచి గోపాలపురం, బొజ్జవలస, సంకెలి గ్రామాలను వెంటనే అక్కడనుంచి మార్చాలని కోరుతున్నాను ఈ వరద ప్రమాదంలో మా జిల్లా ఉన్నప్పుడు సకాలంలో ప్రభుత్వం చర్యలు తీసుకొన్నందుకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ కె సుదర్శనరావు (పాల్వంచ) అధ్యక్షా, మొన్నటి అతివృష్టివల్ల పాల్వంచ తాలూకాలోను, బూర్గుంపాడు తాలూకాలోను కొన్ని గ్రామాలు విపరీతమైన నష్టానికి గురి అయినవి మంత్రిగారు యిచ్చిన రిపోర్టులోనే 40 గ్రామాలు దెబ్బతిన్నట్టు సెలవిచ్చారు ఈ 40 గ్రామాలలోను దాదాపు 4 వేల పూరిగుడిసెలు ఈ వరదలలో కొట్టుకొనిపోయాయి 1953 లో వరదలు వచ్చినపుడు ఎంతనష్టం వచ్చిందో మరల యిపుడుకూడ అంతేనష్టం వాటిల్లింది ఎంతోమంది గుడిసెలు కొట్టుకుపోతోంటే, చెట్లమీద, ఎత్తయిన గుట్టలమీద ఉండవలసివచ్చింది ఈ నష్టానికి గురి అయినవారిలో కోయలు, ఎకరం రెండెకరాలు గల పేద ప్రజానీక మెక్కువగా ఉన్నారు తెలంగాణాలో పాల్వంచ తాలూకాలోని ఎకరం, రెండెకరాలు, అయిదు ఎకరాల భూమి అంటే ఎంత వస్తుందో తమందరికి తెలిసిన విషయమే ఈపరిస్థితిలో శిస్తు రెమిషన్ సంగతి ఎలాగైనా ఉండనే ఉన్నది ఈ సందర్భంలో ఒక్క విషయం మనవిచేస్తున్నాను రిమిషన్‌కోసమని దరఖాస్తులు పెట్టుకొన్నవారికి మాత్రమే యిస్తున్నట్లు ఇనస్పెక్టర్లు చెపుతున్నట్లుగా తెలుస్తున్నది అలాకాకుండా నష్టపడినవారందరికి, దరఖాస్తులు పెట్టుకొన్న పెట్టుకోకపోయిన నష్టపడిన ప్రాంతాలలోని వారందరికి రిమిషన్ యిప్పించాలని కోరుతున్నాను ఎవరయినా తెలియక దరఖాస్తులు పెట్టుకోనివారుంటే వారికి కూడ యిప్పించాలని మనవిచేస్తున్నాను, ప్రభుత్వం ఈ విషయంలో sub-collectors కు తగిన instructions యివ్వవలసినదిగా కోరుతున్నాను

ఈ గుడిసెలు అన్నీ కొట్టుకొనిపోయి జీవనాధారంలేక ఎన్నో వేల మంది ప్రజానీకం ఉన్నారు కాబట్టి అట్టివారి జీవనాధారంకోసము, Tribal Welfare Fund నుంచి అయినా, లేక ఏ యితర relief measure క్రిందనైనా మా తాలూకాలో రోడ్లు లేవుకాబట్టి అట్టి ఏర్పాట్లకు పూనుకొన్నట్లయితే బాగుంటుందని ప్రభుత్వానికి సూచిస్తున్నాను ఇటువంటివి చేయడం వల్ల వారికి జీవనాధారం కల్పించడమేగాక ఆయా ప్రాంతాలలో రాకపోకలకు సౌకర్యాలుకూడ ఏర్పడగలవు.

శ్రీ కె వెంకట్రావు అధ్యక్షా, వరదనివారణ కోసమని ఏదైనా capital works కు పూనుకున్నట్టయితే, అట్టివాటికి విరాళములు యివ్వమని

ఈ సందర్భంలో భారత ప్రభుత్వంవారు స్పష్టంగా తెలియజేశారు The state should not gain out of any contribution for any type of capital work" అని ఉన్నది వరదలు పేరుచెప్పి రొడ్లు వేసుకోడానికి వీలు ఉండదు ఇంకేమైన లోపాలు ఉన్నట్లయితే చెప్పండి తగ్గించడానికి ప్రయత్నం చేస్తాను

శ్రీ కె సుదర్శనరావు అలాచేయడానికి వీలులేకుంటే ఏదోవిధముగా relief works ఏర్పాటుచేసి, జీవనాధారము కల్పించాలని మనవి జేస్తున్నాను రోడ్లే అవసరంలేదు ఏదో పనికల్పిస్తే చాలు పంటలు అన్ని పాడై, గుడిసెలు కొట్టుకొనిపోయి ప్రజలు బాధపడుతున్నారు మిగతా ప్రాంతాలలో పదియేండ్ల కోసారివస్తే మా తాలూకాలో మూడేసి సంవత్సరాల కొకమారు ఈ వరదలు వస్తున్నాయి ప్రత్యేకంగా మా ప్రాంతంలో శ్రద్ధచూపవలసినదని కోరుతున్నాను అడవులలో కర్ర తెచ్చుకొనుటలో ఏ విధమైన అభ్యంతరంలేకుండా చూచి, తిరిగి గుడిసెలు కట్టుకొనుటలో తగిన సహాయంచేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ టి పాపారావు (నగరికటకం) అధ్యక్షా ! ఇదివరలో ఎన్నడు కని విని ఎరుగనంతటి, వరదల భీభత్సము ఈ సంవత్సరం మా జిల్లాలో వచ్చింది మా పూర్వులు ఇదివరలో వరదలగురించి చెబుతూ ఉండేవారు కాని ఈ దఫా మేము కళ్లారా చూచాము అత్యవసర పరిస్థితులలో ముఖ్యమంత్రిగారు, రెవిన్యూమంత్రిగారు, P W D మంత్రిగారు మా జిల్లాకు స్వయంగా వచ్చి తక్షణసహాయం అందజేసి కొంత ఉపశమనం కల్గించినందులకు వారికి ధన్యవాదములు అర్పిస్తున్నాను దూసి, కొత్తవలస నకిలి, గోవాలపురం, పాలకొండ ప్రాంతాలు చాలా దెబ్బతిన్నవి ఈ ప్రాంతాలలో భూములపై 4, 5 అడుగుల ఎత్తున ఇసుకగుట్టలు వేసినవి వ్యక్తిగతంగా మా కుటుంబంలో 60 ఎకరాల భూమిలో ఇలాగే పరిస్థితి ఉన్నది క్రొత్తపట్టణం దగ్గర నాగావళి నదికి ఇరుప్రక్కల flood banks కట్టినట్లయితే ఈవరదను, నిరోధించడం సాధ్యమవుతుంది అంతేగాక నాగావళి నదిపై rightside channel త్రవ్వి నారాయణపురంవద్ద వేదావతి, స్వర్ణముఖి ఆనకట్టలు ఇదివరకే కట్టివున్నట్లయితే ఇంతనష్టం వచ్చిఉండేదికాదనే అభిప్రాయం ప్రజలలో ప్రబలంగా ఉన్నది మొన్న మంత్రులందరు వచ్చినప్పుడు "ఎందుకు ఆనకట్టలు ఆలస్యమవుతున్నాయి" అని ఇంజనీర్లను అడగడం జరిగింది డబ్బు allot అయినప్పటికికూడ ఎందుకు ఆలస్యమవుతున్నదో అర్థంకావడంలేదు ఆరోజున నాపరియాలో, నాయింటిముందు 4 అడుగులనీరు ప్రవహించింది ఇది ఒక ఉదాహరణగా మనవి చేశాను దీనిని బట్టి మిగతాప్రాంతం అంతా ఎలాఉన్నదో, ఎంతనష్టం వాటిల్లినదో ఆలోచించ

మని కోరుతున్నాను 40, 50 గరిసెలధాన్యం వచ్చేచోట్ల, 80 బస్తాలుకూడ వచ్చేపరిస్థితి లేకుండా ఉన్నది విత్తనాలకు కూలీలకు, కోతలకు సరిపోని పరిస్థితులు చాలాచోట్ల ఏర్పడ్డాయి ఇంతనష్టాన్ని ప్రభుత్వమే భరించమని మేము అనడంలేదు ప్రభుత్వంయొక్క ఆర్థికస్థితి మాకుతెలుసు అయినప్పటికి ఈపరిస్థితులలో ప్రత్యేకమైన నిబంధనలు, జి ఓ లు చేసి, ఆ ఇసుకమెట్టలను తీయించి సబ్సిడీలుయిచ్చి, దీర్ఘవాయిదాలలో తీర్చుకొనే పద్ధతిలో రైతులకు అప్పులు యిచ్చినట్లయితే కొంతసహాయం జరిగినట్లు ఉంటుంది

ఇచ్చిన అప్పులను వాయిదాలలో తీర్చడానికి అవకాశం ఇస్తే బాగుంటుంది నష్టపోయిన ప్రాంతాలలో రెండవ పంటకు నీరు సరఫరా చేయవలసి ఉంటుంది ప్రజలు వరద భీభత్సంలో ఉంటుంటే ఏటిలోనుంచి నీరు సప్లయి చేయడానికి contribution అడుగుతున్నారు ఈ ఖర్చును ఇపుడు ప్రజలు భరించుకునే స్థితిలో లేరు కాబట్టి ప్రభుత్వమే ఈ ఖర్చును భరించి సౌకర్యం కలిగించాలని కోరుతున్నాను నష్టపోయిన ప్రాంతాలలో రైతులకు నీరు, విత్తనాలు, ఎరువులు సప్లయిచేస్తేనే తప్ప వచ్చేసంవత్సరానికైనా భూమిపై నిలబడడానికి మరల వ్యవసాయానికి పెట్టుబడి పెట్టడానికి అవకాశం ఉండదు శిస్తు రిమిషనులు మాత్రమే కాక శిస్తు మాఫీకి తక్కావీ అప్పులు ఇవ్వడానికి కూడా ఏర్పాట్లు చేయించాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను

శ్రీ ఎస్ జగన్నాథం (నరసన్నపేట) అధ్యక్షా, వరదలవల్ల కలిగిన నష్టంలో వంశధార వల్లనే ఎక్కువ నష్టం కలిగినప్పటికీ మంత్రిగారి స్టేటుమెంటులో ఆ విషయమే చెప్పబడకపోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది జిల్లా నాయకులు లక్ష్మీనరసింహం దొరగారు, లచ్చన్నగారు జిల్లాలో కలిగిన నష్టం గురించి విశదపరచినారు తిరిగి చెప్పడం పునరుక్తి అవుతుందేమో అయినా మా నరసన్నపేట తాలూకాకు సంబంధించిన విషయాలు కొన్ని చెప్పదలచుకున్నాను శ్రీకాకుళం జిల్లాలో అనేక ప్రాంతాలలో నష్టం జరిగింది— చీపురుపల్లి, సాలూరు పాలకొండ, పార్వతీపురం తాలూకాల్లో నరసన్నపేట తాలూకాలో కూడా నష్టం ఉన్నప్పటికి మిగతా తాలూకాలలో శిస్తు వసూళ్లు అప్పుల వసూళ్ళు వాయిదా వేసినప్పటికి నరసన్నపేటతాలూకాలో ఆ విధంగా వాయిదా ఎందుకువేయలేదో తెలియదు ఈ విషయమై మంత్రిగారికి నాలుగు రోజుల క్రితం ఒక మెమో ఇచ్చిఉన్నాను దానిని కలెక్టరుగారికి enquiry నిమిత్తం పంపారు కలెక్టరుగారు ఈ విషయమై ఏమీ వ్రాయనందున ఏమీ చేయలేకపోయినానని మంత్రిగారు తెలియపరచినారు ఆ ప్రాంతంలో 75% పంట నష్టం జరిగింది ఇంతవరకు రెవిన్యూ అధికారులు రిపోర్టు ఇవ్వకపోవడానికి కారణం ఏమో తెలియదు వరదలు తగ్గగానే

ముఖ్యమంత్రిగారు రివెన్యూ మంత్రిగారు ఇరిగేషన్ మంత్రిగారు ఆ ప్రాంతానికి వచ్చారు కోమర్తి వంతెనదగ్గర జరిగిన నష్టం స్వయంగా ముగ్గురు మంత్రులూ చూచారు వెంకటరావుగారు మరల నష్టం జరుగకుండా ఏర్పాట్లు చేస్తామని అన్నారు వెంకట కృష్ణయ్యగారు కూడా దగ్గరే ఉన్నారు రెండు లక్షల పైచిలుకు ఖర్చుతో estimate తయారై ఉన్నదని అన్నారు కేంద్ర ప్రభుత్వంవారు ఇస్తారో ఇవ్వరోకాని రాష్ట్ర ప్రభుత్వమైనా ఖర్చుచేసి ఆపని చేయిస్తే బాగుంటుందని చెప్పి ఉన్నారు 1952 వ సంవత్సరంనుంచి ప్రతి సంవత్సరం కోమర్తి దగ్గర నష్టం జరుగుతూనే ఉన్నది ఈ ఆరు సంవత్సరాలలో లక్ష పైచిలుకు ఖర్చుచేసి ఉంటారను కుంటాను ఈ వంతెనను తక్షణమే బాగుచేయాలని కోరుతున్నాను మంత్రి గారు తక్కావీ ఋణాలు మొదలైనవి ఇచ్చే ఏర్పాట్లు చేయాలని చెప్పి ఉన్నారు **Development blocks** తక్కావీ ఋణాలు రైతులకు ఇచ్చేపద్ధతి బాగాలేదు దరఖాస్తులు పెట్టిన ఆరుమాసాలవరకుకూడ ఏమైనదీ డిపార్టు మెంటునుంచి జవాబు రావటంలేదు **Deserving cases** లో ఈ సహాయం అందడంలేదు పెద్దవాళ్ళు, ఉద్యోగులును పట్టుకున్నవాళ్ళే లాభాలను పొందు తున్నారు ఎవరైనా ఒక దరఖాస్తు పెట్టినప్పుడు 15 రోజులలోపల ఇచ్చేదీ ఇవ్వనిదీ, ఇవ్వకపోతే ఏ కారణాలవల్ల ఇవ్వనిదీ జవాబు ఇస్తే బాగుంటుంది ఎక్కువకాలం pending గా ఉంచడం సబబుకాదని మనవిచేస్తున్నాను ఇండ్లు కూలిపోయినవారికి రు 30 ల వరకు సహాయం చేస్తామనీ చెప్పిఉన్నారు శ్రీకాకుళం జిల్లాలో రు 5 లు వరకే ఇవ్వడం జరిగింది ఉద్యోగులు తమ స్వంతడబ్బు ఇస్తున్నట్లు భావిస్తున్నట్లున్నది నరసన్నపేట తాలూకాలో సుమారు 1000 గృహాలవరకు పోయాయి స్వంతంగా మాకు తెలియచేయలేదు, సహాయం ఎట్లా చేస్తామని కొంతమంది ఉద్యోగులు చెబుతున్నారు ఇండ్లు పడి పోయి ఏదోవిధంగా బాగుచేసుకోవాలనే ప్రయత్నంలో వారుండగా స్వయంగా మాకు తెలియచేయలేదని ఉద్యోగులు చెప్పడం సబబుగాలేదు ఉద్యోగులకు ఒక లిస్టు ఇచ్చాము దానిని consider చేసి ఇండ్లు పోయినవారికి సహాయం అందచేయాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను వరదలు రాకముందు ముఖ్య మంత్రిగా ఉండగా గోపాలరెడ్డిగారు, వెంకటరావుగారు, సంజీవరెడ్డిగారు, కె వి నరసింగరావుగారు వచ్చినారు, వారు వచ్చినపుడు కళింగపట్నం ప్రాంతం కోమర్తి ప్రాంతంకూడా చూడడం జరిగింది, తక్షణమే ఏదో చర్య తీసుకుంటామని, నష్టంలేకుండా తగిన కట్టుదిట్టం చేస్తామని చెప్పారు కళింగపట్నం గ్రామం అంతా కొట్టుకుపోయినట్లు కనిపిస్తున్నది బాగుచేయ కుండా తక్షణమే తగిన ఏర్పాట్లుచేసి వరదలవల్ల నష్టపడకుండా ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తారని మనవిచేస్తున్నాను

శ్రీ ఎన్ సంజీవరెడ్డి ఒక information ఇస్తున్నాను నేనుకూడా చూచాను అక్కడ tidal action కూడా ఉంది చాలా నష్టమైంది, తక్షణమే work ప్రారంభం చేయాలని చెప్పివచ్చాము అందుచేత work ప్రారంభమై కాని ప్రారంభం కాబోతుకాని ఉంటుంది

శ్రీ ఎస్ జగన్నాధం చాలా సంతోషం, ఈవిధంగా శీఘ్రమైనచర్య తీసుకున్నందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను కోమ_ త్రిదగ్గర గడ్డకొట్టుకు పోకుండా ఒకమార్గం ఉన్నది కోమ_ త్రి బ్రిడ్జినుంచి మూడు నాలుగు మైళ్ళ దూరంలో పర్లాంమాకివలస అనే గ్రామం ఉన్నది ఏటిగట్టు సరిగా లేకపోవడం వల్ల అక్కడనుంచి వరదలు వచ్చినపుడు నీరురావడానికి వీలున్నది అక్కడకు రెండు మూడు ఫర్లాంగుల పొడవుతో flood bank కడితే కోమ_ త్రిబ్రిడ్జికి నష్టం జరుగకుండా ఉంటుంది, ఆరకమైన flood bank కట్టడానికి వీలున్నదేమో చూడాలని కోరుతూ విరమిస్తున్నాను

Discussion on the Report of the Andhra Pradesh Public Service Commission

మిస్టర్ స్పీకర్ గవర్నరుగారి దగ్గరనుంచి ఒక messege వచ్చింది దీని మీద ఏమిచర్చ చేయాలో నాకు అంతగా అనుభవంలేదు

"The Governor on receipt of such report causes a copy thereof together with a memorandum explaining as respects the cases if any where the advice of the Commission was not accepted the reasons for such non-acceptance"

ఒక రిపోర్టుకాపీ రావడం అందులో ఏదైనా అంగీకరించక పోయి నట్లయితే గవర్నరుగారు ఎందుకు అంగీకరించలేదో హేతువులు చెప్పడం సాధారణంగా జరుగుతుంది ఇప్పుడు అంగీకరించకపోవడం జరుగలేదు కనుక ఇక్కడ హేతువులులేవు

In pursuance of clause (2) of Article 323 of the Constitution of India, I, Bhimsen Sacher, Governor of Andhra Pradesh hereby cause a copy of the report of the Andhra Pradesh Public Service Commission, to be laid on the Table of the Andhra Pradesh Legislative Assembly and as there has been no case of rejection or deviation from the advice tendered by the Andhra Pradesh Public Service Commission. no explanatory Memorandum is required

ఇప్పుడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ రిపోర్టు యిక్కడవున్నది దీనిని యేమి చర్చించాలో ఎవరైనా చెప్పండి నేను ఇరుపక్షాలవారి అభిప్రాయాలను తెలుసుకోదలచాను

శ్రీ పి వి నరసింహారావు అధ్యక్షా, Public Service Commission report table మీద వుంచి చాలా రోజులయింది అయితే ఇందులో కొన్ని remarks, కొన్ని principles విషయాలను గురించి ruls frame చేయడము గురించి, కొన్ని appointments గురించి point out చేసి వున్నది వీటిలో point out చేసిన వాటిని గురించి చర్చించడానికి అవకాశం వుంటుంది

శ్రీ యస్ సంజీవరెడ్డి ఆ రెండు points నేను ముందు చెపితే వారికి సులభముగా వుంటుంది సర్వీసు కమీషను చెప్పిన సలహాలను ఇంతవరకు మేము పాటించక పోవడముగాని, వ్యతిరేకించడము గాని జరుగలేదు. ఇంచు మించు వారు చెప్పినవన్నీ అంగీకరిస్తూనే వచ్చాము కాని వారు చేసిన 1, 2 remarks మన Socialisty party leader గారు పేర్కొన్నారు unqualified persons కి అంటే educational qualification గాని age గాని సరిగా లేనపుడు exemptions ఇచ్చి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని ఒకచోట remark చేసి వుంది ఒక ఉదాహరణ చెపుతాను Superintending Engineer Office లోనో ఇంకొక ఆఫీసులోనో unqualified candidate ను appoint చేసుకొన్నారు అనుకోండి 5 సంవత్సరముల తరువాత ప్రభుత్వానికి వస్తుంది అతడు 5 సం॥ల service put up చేసి వుంటాడు ఏదో Matriculation లో తక్కువ మార్కులు వచ్చివుండవచ్చు He is not competent to sit for Service Commission Examination సని నేర్చుకొని వుంటాడు 8 సం॥ల క్రితము point out చేశారు ఇప్పుడు అతనిని తీసివేసి ఇంకొకరిని appoint చేసుకొనడమంటే కొంచెం కష్టమనిపిస్తుంది అటువంటి సందర్భములలో exemptions ఇవ్వవలసివుంటుంది అప్పటికే సంసారము పెరిగిపోయి, నలుగురు పిల్లల తండ్రి అయివుంటాడు Backward Communities వారు వుంటారు Harijans కు, Backward Communities వారికి exemptions కొంచెము liberal గా ఇస్తూవుంటాము ఇలాంటి కేసులు ప్రభుత్వదృష్టికి 7, 8 సం॥ల సర్వీసు put up చేసిన తరువాత వస్తవి, అటువంటి పరిస్థితులలో oblige చేయవలసివుంటుంది Temporary appointmentsకు కూడ qualified people ని select చేసుకోవాలని ప్రభుత్వము ఒక ఆర్డరు జారీచేసినది ఈ విషయాన్ని Heads of the Department దృష్టికి తెచ్చినాము ఇలాంటి కేసులు చాల వస్తున్నవి ఇటువంటి కేసులలో మమ్ములను embarassing position లో

పెట్టవద్దు వారిని ఇప్పుడు తీసివేయడము కష్టము సర్వీసు కమీషనువారు తమ notes లోనే వ్రాశారు Temporary appointments కు కూడ qualified people నే appoint చేసుకోవాలని వ్రాశారు I hope in future we shall try to avoid appointing outsiders even in those contingencies ఇంకొకవిషయముచెప్పారు. ఒక officer corrupt అనుకోండి Andhra State లో ఉన్న rules ప్రకారము corrupt officer ను enquiryచేయుటకు ఒక Tribunalను ఏర్పరచుకొనే వారము. మొదట enquiry Police Officers చేస్తారు తరువాత Departmental Head చేస్తారు తరువాత కేసు Tribunal కు పంపబడుతుంది ఇది అంతా జరిగితేకాని అతను corruption చేసినది లేనిది తేలదు అప్పుడు అతనికి punishment ఇవ్వడము జరుగుతుంది ఇది అంతా అయ్యేటప్పటికి 2 సంవత్సరములు పట్టుతుంది ఇది prove చేసేటపుడు మొదట corrupt అని చెప్పిన పెద్దమనిషికి దయగలిగి ఇంకో రకముగా చెప్పడము. ఏదో పదిమంది పిల్లలు కలిగినవాడని దయ చూపడము జరుగుతూ వుంటుంది Corrupt అని prove అయినవి చాల తక్కువ కేసులు మాత్రమే Tribunal తీర్పు యిచ్చిన తరువాత ప్రభుత్వము చర్యలు తీసుకొంటున్నది వారు ఏ punishment ఇస్తే దానిని ప్రభుత్వము అమలుచేస్తుంది ఈ punishment ఇచ్చిన తరువాత అతనిని service లోనికి తీసుకొనుట ఆంధ్ర rules లో లేదు కాని తెలంగాణా rules లో వుంది Enquiries అన్నీ జరిగి అతను corrupt అని prove అయిన తరువాత మరల అతనిని service లోనికి పంపడము ఇంకొక obstack create చేసుకొనడమన్నమాట I don't think it is proper for the Government to accept, I don't think it will be necessary to create any hindrance తరువాత temporary posts కు adhoc rules ను బట్టి appoint చేస్తున్నారు Delay అవుతోంది అంటున్నారు Rules frame చేయడములో Departmental examination కావాలి Industries వుంది అనుకోండి కొంతమంది Supervisors ను appoint చేసుకొనవలెననుకోండి. దానికి qualifications ఏమికావాలి Service ఎంత వుండాలి అని ఇవన్నీ చేసిపంపడములో ఆలస్యమవుతుంది మనందరకు Secretariat work తెలిసినదే మధ్యలో ఏదయినా ప్రశ్న వేస్తే క్రిందకు పోతుంది ఆ file 'రెడ్డి వచ్చాడు మొదలాడరా' అన్న పామెతగా మొదటినుంచి చూసేటప్పటికి ఆ విషయములో కొంతఆలస్యము కాకతప్పదు ఈఆలస్యాన్నితగ్గించడానికి ప్రయత్నిస్తున్నాము ఇంతకంటే చెప్పగలిగినవి నాకు ఏమీ కనపడడములేదు ముఖ్యమైనవి చెప్పితే నేను జవాబు ఇవ్వగలను తప్పులు ఏమైన వుంటే సవరించుకోగలను Leader of the House గా కాని individual capacity లో గాని సర్వీసు కమిషను

మెంబర్లను కాని "ఈ విధముగా చేయండి" అని ఎప్పుడూ ఇంతవరకు చెప్పలేదు ఎప్పుడూ suggestions ఇవ్వలేదు

శ్రీ జి ఎల్లమందారెడ్డి (కనిగిరి) అధ్యక్షా, I have given notice of of the motion

Mr. Speaker You can move it now

Sri G Yellamanda Reddi Sir, I beg to move

"That the Report of the Andhra Pradesh Public Service Commission laid on the Table of the House on 25th June 1958 be taken into consideration "

Mr. Speaker Motion moved

శ్రీ జి ఎల్లమందారెడ్డి అధ్యక్షా, సర్వీసుకమిషను report మీద మొట్ట మొదటిసారిగా మనకు చర్చకు అవకాశములభించింది సర్వీసు కమిషనువారి మీద విమర్శన లేకపోయినా చర్చ జరగడము చాల అవసరం ప్రాముఖ్యత చాలవున్నది Union Public Service Commission వారు చేసిన ఒక విషయము తమ దృష్టికి తీసుకొనివస్తాను సర్వీసు కమిషనువారి report పార్లమెంటులో గాని, State Legislature లో గాని చర్చించే ప్రాముఖ్యము వున్నదని బోధ పడుతుంది ఆ రిపోర్టును మన house కు submit చేసినతరువాత దానిమీద ఒక నిర్ణయము తీసుకోవడం, చర్చజరిగిన, ప్రభుత్వములో అమలుజరిగే వ్యవహార ములు సక్రమముగా నడిపించుటకు అవకాశము వుంటుంది ఆ విషయము తమ దృష్టికి తీసుకొనివస్తున్నాను

The Commission feel that it is highly desirable that their annual reports should receive such consideration at the hands of the Parliament and the attention of the legislature should be focussed on important issues In their previous reports, the Commission have urged the desirability of some statutory safeguards.

అందువల్ల పబ్లిక్ సర్వీస్ కమీషన్ రిపోర్టు చాల అవసరం P S C అనేది independent body కాబట్టి దానికి ప్రభుత్వమునకు ఉన్న relations, ఆకమిషన్ యొక్క సిఫార్సులను ప్రభుత్వం ఏరకంగా అమలుజరుపుతున్నదో మనం పరిశీ లించాలి వారి రిపోర్టులో మొట్టమొదట స్టాట్యుటరీ రూల్సుకు సంబంధించినంత వరకు కొన్ని రిమార్కృ్స పాస్‌చేశారు మద్రాసు రాష్ట్రంలో ఉండగా follow అవుతున్న స్టాట్యుటరీ రూల్సును ఈనాడూ అమలుజరుపుతున్నారు మొదట

ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది తరువాత తెలంగాణాప్రాంతం కలిసింది ఇప్పుడు మనకు సరైనపద్ధతిలో స్టాట్యుటరీరూల్సును frame చేసుకోనలేకపోయినామని కమిషన్‌వారు రిమార్కు్స పాస్‌చేశారు

The Statutory Rules issued by the Composite Madras State were followed as the Government have still to issue the revised rules In this connection it is pointed out that considerable difficulty is being felt for want of copies of up-to-date rules Several amendments have been issued with the result that the existing rules have become more complicated. There are still a number of anomalies which need to be removed and it is possible that mistakes are likely to occur either in the publication of notifications or in any other matter The complication has further been increased with the inclusion of Telangana consequent on the formation of the Andhra Pradesh State The Commission therefore feels that to ensure speed and accuracy in the administration, it is desirable to form a committee to take up the task of reissuing the entire rules along with the integration of Services and to finish the work within a period of six months

అందువల్ల ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత మన సర్వీసెస్‌కు సంబంధించి, cadres ను allot చేయుటలో ఉన్న difficulties ను overcome చేయుటకు కావలసిన regulations వెంటనే ఒక కమిటీనివేసి చేయవలసిన ఆవశ్యకతఉన్నది ఇప్పుడు ప్రభుత్వరంగంలో నూతనంగా అనేక రకాల services, ఉద్యోగములు అవసరమవుతున్నప్పుడు వీటన్నింటికి సంబంధించి కొత్తపద్ధతిలో రూల్సు frame చేసుకోవాలి లేకపోతే difficulties వస్తాయి కాబట్టి వెంటనే ఒక కమిటీనివేసి చేసుకోవాలి

ప్రభుత్వం కొన్ని సందర్భాలలో Rules ను relax చేస్తున్నది అత్యవసరమైనప్పుడు చేయకూడదని కాదు ముఖ్యమంత్రిగారుకూడ ఆవిధంగా ఎప్పుడూ interfere కాలేదని చెప్పారు సంతోషం కాని కమిషన్‌వారి రిమార్కు్సచూస్తే చాలా పెద్ద సంఖ్యలో టెంపరరీగా ఖాళీలు (Vacancies) fill up చేస్తున్నారు 1957 సం లో 1197 మందిని తీసుకొన్నారు

శ్రీ యన్ సంజీవరెడ్డి :— సభ్యుల information కొరకు ఒకవిషయం చెబుతాను అసిస్టెంటు సర్జెన్సు, జూనియర్ ఇంజనీర్సు మొదలయినవారిని సర్వీసు కమిషన్ కోసం wait చేయకుండా ముందు వేసుకొనవలసివస్తుంది

ఒక్కొక్కప్పుడు వందలకొలది తీసుకొని ముందు temporary గా appoint చేస్తారు సర్వీసు కమిషన్ వారు recommend చేసేదాక wait చేయాలంటే చాలా కాలం పట్టుతుంది ఆరు నెలలవరకు ఆలస్యం అవవచ్చును అంతవరకు wait చేయుటకు అవకాశం ఉండదు కొన్ని courses లో కాలేజిలో పాస్ అవగానే ఆ లిస్టు పుచ్చుకొని ఉద్యోగాలు యిచ్చేస్తారు అప్లికేషన్సుకు కూడ wait చేయరు ముందు temporary గా appoint చేసుకుంటూ, తరువాత పబ్లిక్ సర్వీసు కమిషన్‌కు పోతారు

They are all temporarily appointed Ultimately they go to the Government service In the Industries Department we created a new section. It nearly takes six months or even more but ultimately they go to the Government service.

శ్రీ జి యల్లమందారెడ్డి అనవసరమైన సందర్భాలలో చేయవచ్చును కాని ఆవిధంగా temporary గా appoint చేసిన తరువాత సర్వీసు కమిషను approval కు పంపడంలేదు మూడు నెలలు అయినప్పటికి పంపడంలేదు సర్వీసు కమిషను రిమార్క్సు పాస్ చేసిన తరువాత, రిమైండర్సు యిచ్చిన తరువాత కూడ డిపార్టుమెంట్సునుంచి చాల సందర్భాలలో రాలేదని ఉన్నది ఇందులో 6 వ పేజీలో చూస్తే తెలుస్తుంది

In most of the cases the appointing authorities failed to obtain the concurrence of the Commission before the expiry of the period of three months as required in para 2 of G. O Press No. 778 Home (Service-A) dated 4th June 1954

కొన్ని సందర్భాలలో temporary గా appoint చేయవచ్చును. తరువాత P S C వారికి సకాలములో approval కొరకు పంపటంలేదని వ్రాసిన రిమార్క్సు ప్రభుత్వం గమనించాలని మనవిచేస్తున్నాను

ముఖ్యమంత్రిగారు సెలవిచ్చినట్లు కొన్ని సందర్భాలలో ఇంజనీర్లు మొదలయినవారిని వేసుకొనవచ్చును కాని అనేక సందర్భాలలో యితర ఉద్యోగులకు కూడ appointments జరుగుచున్నవి కొన్ని సందర్భాలలో సర్వీసు కమిషన్‌వారు examination జరిపి, candidates lists తయారుచేసి, పంపినప్పటికి వారికి ప్రభుత్వం provide చేయలేకపోతున్నది ఏమైనా emergancy cases వచ్చినప్పుడు సర్వీసుకమిషను వారి లిస్టునుంచి తీసుకొనవచ్చును ఇంకొక యిబ్బంది సర్వీసు కమిషనువారు చెప్పారు ఏ ఏ డిపార్టుమెంటులో, ఎన్నెన్ని vacancies ఉన్నవి, ఎంతమందిని recruit చేయాలి

ఏ ఏ cadre లో ఎంతమందికి examination జరపాలి, అని అడిగితే, ప్రభుత్వ డిపార్టుమెంట్సునుంచి సమాధానం లభించుటలేదని సర్వీసు కమిషనువారు చెప్పారు

The Government and some other Departments did not furnish estimates in time for the recuitment of the candidates to several posts coming under Group II Services and also the posts coming under Group I Services Thus there are several practical difficulties for the Commission to proceed with the direct recruitment The Commission has however, taken all the necessary preliminary steps and issued Notifications inviting application for Group I to IV services and to other posts

సకాలములో సర్వీసు కమీషన్‌కు requirements తెలియజేయనందున కమీషన్‌వారు applications call for చేయుటలో యిబ్బందులు కలుగుతున్నవి డిప్యూట్ చేసిన తరువాత ఎంతమందిని సెలక్టు చేసుకుంటారో తెలియదు ఎక్కువ vacancies ఉండి కమీషన్‌వారు తక్కువమందిని select చేస్తే ప్రభుత్వమునకు అవసరమైనవారందరు దొరకకపోవచ్చును అందువల్ల ప్రభుత్వ డిపార్టుమెంటులో ఏఏ cadre లో ఎంతమంది కావలెనో స్పష్టంగా తెలియజేయాలి కేవలం డిపార్టుమెంట్సువారేగాక ప్రభుత్వమువారుకూడ సకాలములో cadres విషయం తెలుపలేదని ఇక్కడ ఉన్నది ఈ విషయంకూడ గమనములోకి తీసుకొనవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను

కొన్ని సందర్భాలలో సర్వీస్‌కమిషన్ రికమెండ్‌చేసిన కేండిడేట్స్‌ను ప్రభుత్వం సకాలంలో ఎప్పాయింట్ చేయడములేదు 14 వ పేజీలో సర్వీసు కమీషన్‌వారు యీ రిమార్కుచేశారు—

The Commission hopes that the appointing authorities will see that unnecessary delays are avoided either in accepting the Commission's recommendations or in the matter of regularising the services of the approved candidates (included in the panels prepared by the Commission).

టెంపరరీ ఎప్పాయింట్‌మెంట్స్ చేసేవిషయంలో, ఎన్ని వేకెన్సీస్ వున్నవో కమీషన్‌కు తెలియజేసే విషయంలో, కమీషన్‌చేసిన లిస్టుప్రకారం ఎప్పాయింట్‌చేసే విషయంలో చాలా ఇరెగ్యులారిటీస్ జరుగుతున్నవి అది మంచివిషయంకాదు దానివల్ల నష్టాలు జరుగుతున్నవి ప్రభుత్వ డిపార్ట్

ట్రిమెంట్‌వారు టెంపరరీ ఎప్పాయింట్‌మెంట్స్ విషయాలు ముందుగా సర్వీసు కమీషన్‌వారికి తెలియజేస్తే, వారు ఆవిధంగా లిస్టు తయారుచేయటానికి అవకాశము ఉంటుంది సర్వీసు కమీషన్‌వారు సిఫార్సు చేసినవారిని సకాలములో ఎప్పాయింట్ చేయకుండా, ఎమర్జెన్సీ పేరుతో డిపార్టుమెంటువారు తమ ఇష్టం వచ్చినవారిని సర్వీసుకమీషన్‌ని సంప్రతించకుండా ఎప్పాయింట్ చేయటం ఏమాత్రం సరైనదికాదని మనవిచేస్తున్నాను సర్వీసెసెస్‌నుబట్టి చాలామందికి ప్రమోషన్స్ అందటంలేదని వింటున్నాము ప్రమోషన్స్ విషయంలో, నాన్ గెజిటెడ్‌నుండి గెజిటెడ్‌కు ప్రమోషన్‌చేసే విషయంలో మాత్రమే సర్వీసు కమీషన్‌వారిని కన్సల్‌టు చేస్తున్నారు అట్లాకాకుండా .. ..

శ్రీ యన్ సంజీవరెడ్డి మనం రిపోర్టును చర్చించాలి ఎవరో చెప్పుకొంటున్నారనేది ఇక్కడచెప్పటం బాగుండదు రిపోర్టులోఉన్న విషయాలమీద చెబితే బాగుంటుంది కాబట్టి సర్వీసుకమీషన్ రిపోర్టుకు సంబంధించి, ఏవైనా ఇరెగ్యులారిటీస్ ఉంటేచెప్పండి

శ్రీ జి యల్లమందారెడ్డి నాన్‌గెజెటెడ్‌నుండి గెజెటెడ్‌కు ప్రమోషన్ చేసినపుడు మాత్రమే సర్వీసు కమీషన్‌ను కన్‌సల్టు చేస్తున్నారు గెజిటెడ్ నుండి గెజిటెడ్‌కు ప్రమోషన్ చేసినపుడు ప్రభుత్వం సర్వీసు కమీషన్‌వారిని కన్‌సల్టు చేయటంలేదు ఆవిధంగా కన్‌సల్టుచేయకపోవటంవల్ల ఉద్యోగస్థులలో ఎఫిషియన్సీ తగ్గుతుంది, కాబట్టి యీ ప్రమోషన్స్ విషయంలోకూడ సర్వీసు కమీషన్‌ను కన్‌సల్‌చేయాలి అని రిపోర్టులో చెప్పబడింది

తరువాత, ప్లానింగ్ వ్యవహారముగురించి యీ కమీషన్‌వారు కొన్ని విషయాలు చెప్పారు వాటినిగురించి యీ హవుస్‌వారు సీరియస్‌గా ఆలోచించాలి ప్లానింగ్‌కు మనప్రభుత్వం చాలా పెద్దమొత్తాలు డబ్బు ఖర్చుపెట్టి వివిధరాంక్‌లలో అనేకమంది ఉద్యోగస్థులను రిక్రూట్ చేసుకొంటున్న పరిస్థితి ఉన్నది ఈరోజున బ్లాకులలో, ఒక బి డి ఒ, 8 మంది ఎక్‌స్టెన్‌షన్ ఆఫీసర్స్ 10 మంది విలేజ్‌లెవెల్‌వర్కర్స్, ఇద్దరు యుడిసీలు, ఇద్దరు యల్‌డిసీలు ఉంటున్నారు మొత్తం 26 మందిని వివిధ కేడర్స్‌లో ప్రభుత్వం రిక్రూట్ చేసుకొంటున్నది ఈప్లానింగ్ డిపార్టుమెంటునుకూడ పబ్లిక్‌సర్వీసు కమీషన్ క్రిందకు తీసుకురావాలనేది నాఖచ్చితమైన అభిప్రాయము ఈనాడు కేవలం ఒక పక్షానికి, ప్రభుత్వపక్షానికి సంబంధించిన కాంగ్రెసు యం ఎల్ ఏలతో ప్రభుత్వం అనధికార కమిటీలను ఏర్పాటుచేయటము, ఆ కమిటీలలో రిక్రూట్‌మెంట్ సక్రమంగా జరగకపోవటం జరుగుతున్నది అదేవిధంగా యీ ప్లానింగ్ డిపార్టుమెంట్‌లోకూడ జరుగుతున్నది సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్

విషయంలో కమీషన్‌వారు "మేముకూడా మెంబర్ళుగా ఉంటాము అందులో అధ్యక్ష పదవిని సర్వీసు కమీషన్ మెంబరుకు ఇవ్వాలి" అని చెప్పినపుడు, ప్రభుత్వం "అసలు మీరు ఉండనే అవసరంలేదు" అనిచెప్పి ఆ సర్వీసు కమీషన్ వారి అభిప్రాయాన్ని కొట్టివేశారు ప్లానింగ్ వ్యవహారం గురించి సర్వీసు కమీషన్‌వారు 19 వ పేజీలో యీ విధంగా చెప్పారు

"The Commission has separately addressed the Government suggesting that the posts of Social Education Organisers and other posts sanctioned in connection with the Development of Community Projects and National Extension Schemes should be brought within its purview"

అందువల్ల ప్లానింగ్ డిపార్టుమెంటునుకూడ పబ్లిక్ సర్వీస్ కమీషన్ క్రిందకు తీసుకురావలసిన అవసరము ఉన్నది అన్ని కమిటీలు ప్రభుత్వపక్షం వారితో ఏర్పాటు చేయటంవల్ల చాలా అన్యాయాలు జరుగుతున్నవి ఎవరికైనా ఉద్యోగం కావాలంటే, ఎవరినైనా ఆశ్రయించవలసిన పరిస్థితి లేకుండా చేయాలని నేను మనవిచేస్తున్నాను పబ్లిక్ సర్వీస్ కమీషన్‌వారు 20, 30 ఖాళీలకు అప్లికేషన్స్ పిలిస్తే, దాదాపు కొన్నివందల అప్లికేషన్స్ రావటం జరుగుతున్నది ఆ ఖాళీలను నింపగా, ఇంకా చాలామంది సర్వీసు కమీషన్ వారు పెట్టిన పరీక్ష పాస్ అయినవారు ఉంటున్నారు కాబట్టి డిపార్టుమెంట్సు టెంపరరీ వేకెన్‌సీస్ వచ్చినపుడు, సర్వీస్ కమీషన్ తయారుచేసిన లిస్టులో వారిని తీసుకోవాలితప్ప, ఎమర్జెన్సీ పేరుతో తమ ఇష్టంవచ్చిన వారిని తీసుకో కూడదు ఆ విధంగా ప్రభుత్వం కొత్త రెగ్యులేషన్స్ చేయాలని కోరుతున్నాను ఏవైనా స్పెషల్ కేసెస్‌లో, టెక్నికల్ పర్సన్స్ కావలసి వచ్చినప్పుడు, వాటి విషయంలో డైరెక్టుగా ఎప్పాయింట్‌చేయవచ్చును కాని తక్కినవాటి విషయంలో డైరెక్టుగా ఎప్పాయింట్‌చేసే పద్ధతికాకుండా సర్వీస్ కమీషన్ చేసిన లిస్టులోవారిని ఎప్పాయింట్ చేయవలసి ఉంటుంది

సర్వీస్ కమీషన్‌వారి పరిక్షా పద్ధతిలోకూడ కొన్ని మార్పులు తీసుకు రావాలని మనవి చేస్తున్నాను ఈ పరీక్షలో, ఇంగ్లీషు కాంపొజిషన్‌కు 100 మార్కులు, జనరల్ నాలెడ్జికి 100 మార్కులు ఆప్షనల్ సబ్జక్ట్సుకు 500 మార్కులు, ఇంటర్వ్యూ రికార్డుకు 225 మార్కులు ఉంటున్నవి ఈ ఇంటర్వ్యూ మార్కులు గురించి పార్లమెంటులో కూడ అనేకమంది పార్లమెంట్ సభ్యులు కొన్ని విషయాలు చెప్పారు వారుకూడ కొన్ని డౌట్స్ వెల్లడించారు రిటెన్ పరీక్షలకు 700

మార్కులు ఉండగా, ఇంటర్వ్యూకు 225 మార్కులు పెట్టారు అంటే ఇంటర్వ్యూకు 33 పర్సంటు మార్కులు పెట్టారన్నమాట ఇది ఎమాత్రం సమంజసమైనది కాదని మనవిచేస్తున్నాను ప్రభుత్వం కొత్తగా తయారుచేసే రెగ్యులేషన్స్‌లో యీ ఇంటర్వ్యూ మార్కులను తగ్గించేందుకు ప్రయత్నం చేయాల్సిందిగా కోరుతున్నాను రెండునిమిషాలు, ఐదు నిమిషాలు ఓరల్‌గా జరిగే ఇంటర్వ్యూకు 225 మార్కులుపెట్టి, కొన్ని సంవత్సరాలు బి ఎ, బి యస్సీ, బి ఎ ఆనర్స్ చదివి, వ్రాసిన రిటెన్ పరీక్షలకు 700 మార్కులు పెట్టటం సమంజసమైనది కాదు దీంట్లో డిస్క్రిమినేషన్ రావటానికి యీ ఇంటర్వ్యూ మార్కులు తోడ్పడతాయి కాబట్టి దీనిని మార్చాలని కోరుతున్నాను అన్ని సర్వీసెస్ రెగ్యులరైజ్ చేయటానికి ఒక పద్ధతి ప్రకారం రిక్రూట్‌మెంట్ జరుగుటకు, అన్ని సర్వీసెస్‌ను అన్ని డిపార్టుమెంట్స్‌ను యీ కమీషన్ క్రిందకు తీసుకురావాలి ఆ విధంగా తీసుకువచ్చి అక్కడివారికి అన్యాయం జరగకుండా కట్టుదిట్టాలు చేయాలి

సర్వీసుకమీషన్ సెలక్టు చేసిన కేండిడేట్స్ యొక్క ప్రీవియస్ రికార్డు ఏమిటో తెలుసుకొనటానికి పోలీసుడిపార్టుమెంట్ ద్వారా ప్రయత్నం చేస్తున్నారు పోలీసుడిపార్టుమెంట్ స్పెషల్ బ్రాంచివారు "ఆయన కమ్యూనిస్టు" అని వ్రాస్తే, అటువంటివారిని (సర్వీసుకమీషన్ ఒకసారి సెలక్టు చేసినప్పటికీ) ఎప్పాయింట్ చేయకుండా ఉండటం జరుగుతోంది అనేక సందర్భాలలో, మెరిట్ ద్వారా, పరీక్షలు పాసై వచ్చినప్పటికీ, అ విధంగా ఉద్యోగం ఇవ్వకుండా పోవటం జరుగుతున్నది గవర్నమెంట్ సర్వీసులో, పొలిటికల్ అభిప్రాయాలు గలవారు, పొలిటిక్స్ నడిపేవారు ఉండాలని నా అభిప్రాయంకాదు అనేకమందిని రిక్రూట్ చేసేటప్పుడు, అనేక మందికి అనేక అభిప్రాయాలు ఉండవచ్చును కాని వారు ప్రభుత్వ సర్వీసులో చేరిన తర్వాత ప్రభుత్వముయొక్క ఆజ్ఞలను వారు తు చ తప్పకుండా పాటిస్తున్నారా, లేదా, అన్నదే మనం చూడాలి అంతేగాని ఒక పార్టీకి సంబంధించిన వారిని సర్వీసెస్‌లోకి రాకుండా ఎలిమినేట్ చేసే పద్ధతి మంచిది కాదు హైస్కూల్స్‌లో, కాలేజెస్‌లో చదువుకొనేవిద్యార్థులలో కొంతమంది కాంగ్రెసుపార్టీకి జై అంటారు కొందరు కమ్యూనిస్టు పార్టీకి జై అంటారు వారు చదువుకొనే రోజులలో ఆ విధమైన అభిప్రాయాలు వారికి ఉంటే ఉండవచ్చును అప్పుడు ఎవరు ఏ రకంగా మాట్లాడారో చెప్పలేము! కాని తరువాత, వారు బి ఏ పాసై, ఎం ఎ చదివి మంచితెలివితేటలు గలవారై, యూనివర్సిటీ ఫస్ట్ వచ్చినప్పటికీ, వారు ఉద్యోగం కొరకు వెళ్ళినప్పుడు, వారి ప్రీవియస్ రికార్డు తెలుసుకొనుటకు ప్రయత్నించినపుడు,

పోలీసుడిపార్టుమెంటులోని క్రింది ఉద్యోగి, కాన్‌స్టేబుల్ "ఆయన కమ్యూనిస్టు" అంటే, ఆయనను ఎప్పాయింట్ చేయకుండా ఉండటం న్యాయం కాదు కాబట్టి సర్వీసు కమీషన్‌వారు పాస్ చేసిన రిమార్కులను బట్టి మనం నూతన దృక్పథంతో రెగ్యులేషన్స్ పాస్ చేయవలసిన అవసరము ఉన్నది ఆ విధంగా సర్వీసు కమీషన్‌వారు చేసిన సూచనలను మనమంతా బలపర్చవలసిన అవసరం ఉన్నది ఆ విధంగా సర్వీసు కమీషన్‌వారికి కావలసిన నూతన రెగ్యులేషన్స్ నూతన దృక్పథంతో మనం తయారు చేయవలసిన అవసరము ఉన్నది

ఆ విధంగా చేయకపోతే సరైన పద్ధతిలో మనం రిక్రూట్ చేసుకోడానికి ఏ మాత్రమూ సాధ్యంకాదు కేవలం చదువు అనే విషయం మాత్రమే కాకుండా మెరిట్‌ను దృష్టిలో పెట్టుకొని అప్పాయింట్‌మెంట్స్ గాని, ప్రమోషనులుగాని ఇవ్వవలసి వుంటుందని శ్రీ నెహ్రూగారు చెప్పారు ఆ విధానం ఆచరణలోకి రావాలంటే ప్రభుత్వంవారు నూతన దృక్పథంలో సర్వీస్ కమీషన్ రెగ్యులేషన్స్ అన్నీ ఏర్పాటు చేసేందుకు ఒక సబ్‌కమిటీని ఏర్పాటు చేయవలసి వుంటుంది ఇప్పుడు పేకమిటీలో ప్రతిపక్షమునకు స్థానం ఇచ్చినట్లుగానే ఆ కమిటీలోకూడ ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వాలి ఆ కమిటీవారు రెగ్యులేషన్స్ అన్నీ పరిశీలించి రూల్సు తయారుచేసి, ఎవరినీకూడ సర్వీసులోంచి ఎలిమినేట్‌చేసే అవకాశం లేకుండా చేయాలని మనవిచేస్తూ నేను విరమించుకుంటున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) అధ్యక్షా, ఇప్పుడు మనం పబ్లిక్‌సర్వీస్ కమిషన్ రిపోర్టును డిస్కస్ చేస్తున్నాము 8, 10 సంవత్సరముల నుంచి ఉద్యోగం చేస్తున్నవారిని ఉద్యోగంనుంచి తీయకుండా ఉంచడానికి ఆలోచిస్తున్నామని ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పినారు అందులో కాస్త హ్యూమన్ టచ్ వున్నట్లుగానే కనబడుతున్నది మేము కాదనలేము కాని, ఇంకొకటి దీనికి ప్రత్యామ్నాయంగా వున్నది ఎవరో ఆఫీసరు వుండి సర్వీసు కమిషనునుంచి చేర్చుకోమని వస్తే అక్కడ అదివరకు పనిచేసిన వారిని తీసేయడానికి వీలులేక అతనిని సెలవు పెట్టమని, ఆ సెలవు పూర్తిఅయిన తరువాత ఇంకొకరిని సెలవు పెట్టమని అసలు మనిషి ఉద్యోగంలోకి రాకుండా కొంత మంది ఆఫీసులలో అబ్‌స్ట్రక్టివ్ టాక్‌టిక్స్ ఉపయోగిస్తున్నారు ముఖ్యమంత్రిగారు కూడ యీ విషయాన్ని గమనంలోకి తీసుకొని యీ విధంగా జరుగకుండా చేస్తారని ఆశిస్తున్నాను నేను వారు చెప్పిన విషయంతో ప్రధానంగా ఏకీభవిస్తున్నాను 8, 9 సంవత్సరముల సర్వీసు వున్నవారిని ఉద్యోగంనుంచి తీసేయడం న్యాయంకాదు రూల్సు అతీతంగా వున్నప్పటికీ కూడ ముఖ్య

మంత్రిగారు హ్యూమన్ టచ్ ఉపయోగించి ఆలోచిస్తానని చెప్పినారు కాని, నేను చెప్పిన లోపమును లేకుండ చేయకపోతే సర్వీస్ కమిషన్‌వారు మా హక్కును హ్రస్వీకరిస్తున్నారని చెప్పడం జరుగుతోంది

ఇక, సోషల్ ఎడ్యుకేషనల్ ఆర్గనైజర్స్ విషయం వచ్చేసరికి వారిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పినారు మమ్ములను మెంబరుగా వేయండి అని సర్వీస్ కమిషన్ అడిగితె సరే అన్నారు మెంబరుగా వేస్తే ఆర్డర్ ఆఫ్ ది ప్రిసిడెంట్, సీనియారిటీ లిస్ట్ ప్రకారం వారు అధ్యక్షులుగా వుండితీరాలట వారు అల్లా అని వాదించడంతోటే ఆ మీటింగు అయిపోయింది ఇంకొక జి ఒ లో లిస్టు తయారుచేశారు అందులో సర్వీస్ కమిషన్ మెంబరులను యిందులో మెంబరులు గాకుండా చేశారు అసలు మెంబరే కాకుండా వుంటే ప్రసిడెంట్ అయ్యే అవకాశం లేకుండాపోతుంది కనుక సర్కు౦వెంట్ చేశారు యీ విషయంలో ప్రభుత్వం అతీతంగా పోయినట్లు తెలుస్తున్నది 'మా సంగతి ఏమిటి' అని సర్వీస్ కమిషనువారు అడిగితే మీరు మెంబరే కాదు కనుక సెక్రటరీగా గాని, అధ్యక్షులుగా గాని వేసేందుకు ఆలోచించవలసిన అవసరం లేదన్నారు. గవర్నరుగారు వ్రాసినదాంట్లో వారు ఇచ్చిన సలహాకు జవాబు వ్రాయలేదు. వ్రాసినామని పబ్లిక్ సర్వీస్ కమిషన్ చెబుతున్నది మాకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని వారు అడిగారు మమ్ములను ప్రసిడెంటుగా ఎందుకు వేయలేదు, మమ్ములను వద్దు అన్నతరువాత ఎందుకు వేశారు అన్న మాటి ప్రశ్నకు సమాధానం రాలేదు ముఖ్యమంత్రిగారు చెప్పినదాంట్లోకూడ సమాధానం రాలేదు ఇప్పుడు దానిని మార్చి డిపార్టుమెంటుకు ఇచ్చారేమో నాకు తెలియదు ఇప్పుడు మనముందున్న స్టాట్యుటరిరూల్సు వ్యవహారంలో ఒక ప్రధానమైన చిక్కువున్నట్లు కనబడుతున్నది

ఆరూల్సు సమగ్రంగాలేవు పరీక్షలకు వెళ్ళే అభ్యర్థులకు కేడర్‌లవారీగా పరీక్షలు జరుగుతాయి ఫలానా టెక్స్ట్‌బుక్స్ చదవవలసినదిగా కమిషన్ చెబుతుంది కాని, ఆ పుస్తకాలు ఎవరిదగ్గరకూడలేవు బోర్డు స్టాండింగ్ ఆర్డర్స్, ఇతర డిపార్టుమెంటల్ రూల్స్, పబ్లిక్ కోడ్' అలవెన్సులకు సంబంధించిన రూల్స్ మున్నగు పుస్తకాలు ఏవీకూడ అభ్యర్థులకు అందుబాటులో లేవు ఇదివరకు ఆంధ్రరాష్ట్రంలో వున్నప్పుడు మద్రాసు రాష్ట్రంలో వున్నప్పుడువుండే పుస్తకాలే చదువుకొని పరీక్షలకు వెడుతూండేవారు మనం మద్రాసురాష్ట్రంనుంచి విడిపోయి వచ్చిన తరువాత వారు చాల మార్పులు చేసుకున్నారు ఇప్పుడు అభ్యర్థులు ఆ పుస్తకాలు కొనుక్కొని చదువుకుంటే పరీక్షలలో ఉపయోగపడవు మనంకూడ మద్రాసునుంచి వచ్చిన తరువాత, ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లోకి

వచ్చినతరువాత అనేక మార్పులు చేసుకుంటున్నాము మార్పులు చేసుకోవడం చాల అవసరమే, ఎవరూ కాదనరు కాని, పరీక్షలకుపోయే అభ్యర్థులకు మార్పులకు అనుగుణమైన పుస్తకాలు తయారు చేయకపోవడంవల్ల, వారు చదవడానికి అవకాశం లేకపోయి, చదవకపోవడంవల్ల పరీక్షలలో చాలమంది ఫెయిల్ కావడం జరుగుతున్నది టెక్స్ట్ బుక్స్ ఇవ్వకుండా పరీక్షలు జరపడమనేది సబబైన విషయంకాదు ప్రభుత్వం బుక్స్ ఇచ్చి సహాయం చేయవలసిన అవసరం ఎంతైనావున్నది పుస్తకాలు ఊరికనే ఇవ్వనక్కరలేదు బుక్స్ ఎవైలబుల్‌గా లేవు కాబట్టి, వాటిని ప్రజలకు చేకూర్చవలసిన అవసరం మాత్రంవున్నది పుస్తకాలు బజారులో పెట్టే ఏర్పాటు చేసినట్లయితే ఎవరికి కావలసిన పుస్తకాలు వారు కొనుక్కొని చదువుకుంటారు పరీక్షలకువెళ్ళి కృతార్థులు కావడానికి అవకాశం ఉంటుంది మనం యీ సౌకర్యం కలిగించకపోతే వారికి చాలకష్టం కలుగుతున్నది ఇప్పుడు కన్సల్టేషన్ గురించి శ్రీ ఎల్లమందారెడ్డిగారు చెప్పినారు

"At present, promotions from a non-gazetted service to a gazetted service are within the Commission's purview Promotions from a non-gazetted service to another non-gazetted service and promotions from one category to another category within the same service (whether gazetted or non-gazetted) are outside the Commission's purview "

ఇది ఎవరో బయటచెప్పిన సంగతికాదు రిపోర్టులోనేవున్నది నాన్‌గెజెటెడ్ ఆఫీసరును గెజిటెడ్ ఆఫీసరుగా ప్రమోట్‌చేయాలంటే ఆ విషయం సర్వీస్ కమిషన్‌కు రిఫర్ చేయబడుతుంది కాని, నాన్‌గెజిటెడ్ కేడర్‌నుంచి మార్చాలంటే గవర్నమెంటు ఆర్డరులలో ఒక సెక్షనునుంచి మరొక సెక్షనుకు మారుతున్నప్పుడు కమిషనుకు అధికారం లేకుండావున్నది ఏమైనా ఎడ్జస్ట్ చేయడానికి ఎగ్జిక్యూటివ్ చేతిలో అధికారంవున్నది ఉద్యోగాలను నిర్వహించే విషయంలోగాని, ఉద్యోగులను అప్పాయింట్‌చేసే విషయంలోకాని ఎగ్జిక్యూటివ్‌కు బాధ్యత, అధికారం తక్కువగా వుండాలని నాఉద్దేశం లేకపోతే, ఇది కమిషన్ పర్యూవ్యలో వున్నాకూడ, కేవలం నామ్‌కేవాస్తేగానే తయారవుతుంది ఎన్ జి ఒ ను గెజిటెడ్ ఆఫీసర్‌గా ప్రమోట్ చేయాలంటే అది పబ్లిక్‌సర్వీసు కమిషన్ చేతిలోవుంటుంది ఆతరువాత ఆ ఉద్యోగిని ఏ కేడర్‌లోకి పంపించాలనేది కమిషన్‌చేతిలో లేకుండావున్నది దీనివలన చాల నష్టం వస్తున్నది ఒక్కొకక్కరు డిప్యూటీసెక్రటరీ అవుతారు లేక డెప్యూటీ కలెక్టరు అవుతారు కాని, ఇక్కడనుంచి పంపించాలా, లేదా అనే విషయంలో అనుమానం వస్తున్నది

ప్రతిడిపార్టుమెంటులో కూడ గెజిటెడ్ నాన్ గెజిటెడ్ ఆఫీసరులకు సంబంధించినవ్యవహారం సర్వీస్కమీషనుకు ఇవ్వాలి ఎగ్జిక్యూటివ్ సర్వీస్కమీషన్కు అతీతంగా పోవడానికి అధికారం చేతిలో పెట్టుకుంటే బహుశః కమీషన్ద్వారా జరుగవలసినపని జరగడంలేదేమోనని అనుకోవలసిన అవసరంకలుగుతున్నది ఈవిషయం కూడ కమీషన్ పర్వ్యూలోకి వచ్చేట్లుగా మనం రూల్సు చేయవలసిన అవసరం వున్నది దీనివల్ల ఎఫిషియన్సీ దెబ్బతింటుంది అంటున్నారు నాన్ గెజిటెడ్ పోస్టులో వున్నవారిని డిప్యూటీ కలక్టరుగా చేసేవరకూ పబ్లిక్ సర్వీస్ కమీషన్వారే రేటిఫై చేయవలసి వుంటుంది ఇట్టి పరిస్థితులలో ఎఫిషియన్సీ బాగా దెబ్బతినటానికి అవకాశం కలుగుతున్నది ఒక్కొక్కసారి ఎగ్జిక్యూటివ్ ఇష్టంఅయితే ఒక్కొక్క ఉద్యోగి తొందరగా ప్రమోషన్సుతో పై పొజిషన్ లోనికి వస్తాడు అప్పుడు ఎఫిషియన్సీ, సర్వీసు గుర్తుకు రావడంలేదు దీనివలన ఎక్కువ సర్వీసు చేసినవారు ఇగ్నోర్ అయిపోతున్నారు ఎఫిషియన్సీ పేరుతో ప్రభుత్వం చేతిలోవున్న అధికారంతో ఉద్యోగులను, ఉద్యోగాలనుకూడ పెంచేస్తున్నారు దీనివల్ల ఎక్కువగా నష్టం వస్తున్నది

ఇంజనీరింగ్ సైడ్నవున్న టెంపరరీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పినారు ప్లానింగులోవున్న సమయంలో ఎమర్జంట్గా అనేకమంది కావలసివస్తారు కావలసిన ఉద్యోగులనందరిని నియమించుకోవడం అవసరమే ఇందులో ఎవరికికూడ అభిప్రాయభేదాలు లేవు ఈ విషయంలో నేను ముఖ్యమంత్రిగారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను కొంతమందిని సర్వీసుకమిషనుకు పంపిస్తే వారు అందులో కొంతమందిని తీసేస్తారు లేకపోతే సర్వీసుకమిషను కొంతమందిని నియమిస్తుంది (ఈసమస్య ఆంధ్రరాష్ట్రంలో వుండగాకూడ ఒకసారి వచ్చింది) ఒకతను 5, 6 సంవత్సరములు ఒక ఉద్యోగంలోవుండి పనిచేస్తాడు అతనిపేరు సర్వీసు కమిషనుకు పంపిస్తే వారు సెలక్టుచేస్తారు అప్పుడు అతని 5, 6 సంవత్సరముల సర్వీసు కూడ కలుపుతారా, లేక ఫ్రెష్ అప్పాయింట్మెంట్గా ఎంచి అప్పటినుంచే సర్వీసు కౌంట్చేస్తారా అని అప్పుడు అడిగితే అది డెలికేట్గావుంది, కాబట్టి నేను జవాబు చెప్పనుఅని అప్పటి ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు అన్నారు కాని, ఇది చాల ప్రధానమైన సమస్య ఇదివరకునుంచీ వున్న సర్వీసును కలపకపోతే సర్వీసు కలిసిరావడంలేదు ఫ్రెష్ అప్పాయింట్మెంట్ అంటే అతనికి ఏజ్ అయిపోతుంది అప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా ఎమర్జంట్గా మనకు కావలసివచ్చి ఫ్రెష్గా పాస్అయిన స్టూడెంట్సును ఉద్యోగంలోకి మనం తీసుకుంటున్నాము. అతనికి ఇచ్చేఅవకాశం ఏమంటే ఏజ్ రెస్ట్రిక్షన్నుంచి ఎగ్జంప్షన్

మాత్రం ఇస్తున్నారు కాని, అతనుచేసిన సర్వీసును రి-కౌంట్ చేస్తారని చెప్పక పోవడంవల్ల వారికి సీనియారిటీలో నష్టంవచ్చి దెబ్బతింటున్నాడు ఈవిషయమై సర్వీసు కమిషనువారికి వ్రాసి కనుక్కోవలసినదిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను

ఒకతన్ని appoint చేసిన తరువాత, 6, 7 సంవత్సరాలు అయాక సర్వీసు కమిషన్‌వారు అతన్ని select చేయకపోతే అతని పరిస్థితి ఏమిటి ? అతనికి 6, 7 సంవత్సరాల సర్వీసువుంది ఇటువంటి వుదాహరణలు చాలవున్నాయి వీటిని పరిష్కరించడానికి ఒకవిధానాన్ని అనుసరించాలి Regulations కు సంబంధించి ఒక కమిటీని వేయడం చాల అవసరం లేకపోతే చాల చిక్కులు వస్తాయి ఈ విషయాలను నేనిప్పుడు మనవిచేసిన దృక్పథం ప్రకారం ఆలోచించవలసి ఉంటుంది సీనియారిటీని గుర్తించకపోతే కాడర్‌లో నిరుత్సాహం ప్రబలు తుంది సీనియారిటీతోబాటు efficiency కూడ చూడవలసి వుంటుంది కొత్తగా ఉద్యోగంలోకి వచ్చిన కుర్రవాడు ప్రభుత్వాన్ని తానే నడుపుతున్నంత ఉత్సా హంతో పనిచేస్తాడు అతనిని గమనించకపోయినా కష్టమే అవుతుంది ఈ రెంటిలో ఏదిచూడకపోయినా నష్టమే కలుగుతుంది అయితే సీనియారిటీ పేరుతో ఎప్పుడూ తాను కదలకుండా కాగితాలను కదపకుండావుండేవారిని పైకి తీసుకరావడం జరగవచ్చు లేక efficiency పేరుతో యిష్టమైన కుఱ్ఱ వాడిని పైకి తీసుకరావడం జరుగవచ్చు ఈ రెంటిని సమన్వయించడానికి regulations ఏ విధంగా చేస్తే బాగుంటుందో నిర్ణయించడానికి ఒక కమిటీని వేయడం మంచిది దీనిని నేను కోరడమేకాదు, సర్వీసుకమిషనువారే కోరారు

మాకు యిచ్చిన లిస్టుప్రకారం recruitment కు కోరబడిన వారికంటే తక్కువమంది వస్తున్నారు ఇది చాలా విషాదకరమైన పరిస్థితి అని మనవి జేస్తు న్నాను List లోని 15 వ పేజీలో 23 మంది ఓవర్సీసీర్సుకు ప్రకటిస్తే ఆరుగురు మాత్రమే వచ్చారు ఎందువలన ? ఓవర్సీర్సు చేరనుకోడానికి వీలులేదు ఇందుకు కారణం జీతం తక్కువ అయినా అయివుండాలి, లేక అక్కడి work, encouraging గా లేకపోయి వుండవచ్చు, లేక subordination ఎక్కువ అయినా వుండాలి

ఇక Assistant Veterinary Surgeons విషయంలో candidates ఎక్కువ మంది వుండకపోయి వుండవచ్చు ఈ విషయంపై నేనొక సూచన చేస్తాను తాలూకా హెడ్ క్వార్టర్సులోని Animal Husbandry కి సంబంధించిన hospitals లోని ఒక సంవత్సరం కోర్సు తో తయారయిన వారిని నియ మించి, తక్కిన qualified డాక్టర్సును యింకా higher grades కు పంపితే

బాగుంటుంది దానివలన ప్రతితాలూకా హెడ్ క్వార్టర్సులోను డాక్టర్సు లభ్యమవుతారు అక్కడ కాడర్‌నుకూడ చూపించగలము దీనిని వెంటనే చేయవలసి వుంటుందని సూచిస్తున్నాను

Andhra Educational Subordinate Service క్రింద Assistant Instructor and Laboratry Assistant ఉద్యోగంలోకి 4 గురికి advertise చేస్తే ముగ్గురు మాత్రమే దొరికారు దీనికి కారణం ఏమిటి? ఇది మనుషులు లేనందువల్ల వచ్చిన చిక్కు కాదు దీనిని గురించి సమగ్రంగా ఆలోచించడానికి పూనుకోవాలి

అన్నింటికంటే విచిత్రమైనది— Government Arts College లో అసిస్టెంటు ఇంగ్లీషు లెక్చరర్సు 8 మందికి advertise చేస్తే ఆరుగురు మాత్రమే వచ్చారు అసిస్టెంటు ఇంగ్లీషు లెక్చరరుకు కావలసిన qualifications గలవారు లేనేలేరా? ఇంగ్లీషు చదువుకున్న M A s, Ph D s అనేకమంది ఉన్నారు, వీరిలో ఉద్యోగాలు లేనివారు చాలామంది ఉన్నారు అయితే ఈ ఉద్యోగానికి ఎవరూరాకపోవడానికి కారణం ఏమిటి? కాడర్‌ను ఉత్సాహపరచి ఎందుకు ఉద్యోగాలలోకి తీసుకోలేకపోతున్నామో ఆలోచించాలి ఇంతకుముందు animal husbandry కి సంబంధించి అందులో technical గా వున్న చిక్కులను నేను అర్థం చేసుకున్నాను కాని యీ అసిస్టెంటు ఇంగ్లీషు లెక్చరర్సు విషయంలోమాత్రం వున్న చిక్కులేమిటో నేను అర్థం చేసుకోలేకపోతున్నాను ఈ విషయాలన్నీ సమగ్రంగా ఆలోచించి సరియైన విధానాన్ని నిర్ణయించుకోవాలి

Jail Department కు సంబంధించిన appointments సరిగా జరగలేదని చెప్పారు

"The Commission hopes that the candidates selected would be appointed as soon as possible by the appointing authorities and that no further hardship would be allowed to be caused to the candidates."

ఇది ప్రభుత్వ విధానంలో వచ్చిన లోపమే అనుకుంటాను పబ్లిక్ సర్వీసు కమీషనువారు పరీక్షలో ప్యాసు అయినవారందరితో ఒక లిస్టు తయారు చేస్తారు పోయినవారికి 'you have failed' అని తెలియబరుస్తారు అదివాళ్ళ దురదృష్టమని ఊరుకుంటారు కాని ప్యాసు అయినవారికి 'you have passed but you cann't expect the appointment' అని తెలియబరుస్తున్నారు ఇది ఏ రూల్సును అనుసరించి యీ విధంగా చేస్తున్నారో తెలియదు ఇదిచాలా విషాదకరమైన విషయం దీనిని సరిచేయవలసియున్నది

Public Service Commission Examination లో select అయిన ఒకతనికి ఫలానా department కు మిమ్మల్ని పంపిస్తున్నాం అని తెలుపుతారు ఆ డిపార్టుమెంటులో vacancy లేకనో, మరేకారణంచేతనో అతనికి వెంటనే ఉద్యోగం రాదు అటువంటివారిని మళ్ళీ examination పెట్టి list తయారు చేస్తున్నప్పుడు అందులో ప్రదమంగా తీసుకోవాలి ఆ విధంగా కాకుండా మళ్ళీ పరీక్షకు హాజరుకమ్మనడం మంచిదికాదు ప్రతి సంవత్సరం examination కు హాజరు కావడం ఉద్యోగం రాకపోవడం మళ్ళీ appear అవుతూండడం జీవితమంతా యిలాగే అయిపోతుంది అటువంటివారి భవిష్యత్తు ఏమి కావాలి? యువకులను యీ విధంగా నిరుత్సాహపరచడం వలన లాభంలేదు ఉత్సాహపరచమని అందరినీ తీసుకోవాలని నేను అనడంలేదు నిరుద్యోగం వేరే సమస్య select చేసి, ఉద్యోగం యిచ్చామని చెప్పినప్పుడు ఒక చోట లేకపోతే వేరొక చోటనైనా వెంటనే వారికి ఉద్యోగం చూపించాలి

ముఖ్యమంత్రిగారు యీ విషయం ఆలోచిస్తున్నామని చెప్పారు ఇటువంటి ఉదాహరణలు నాకు కొన్ని తెలుసు ఒకతన్ని ఒక department కు వేశారు అతను వచ్చి ఆ department లో అడిగాడు ఇవాళ కాదు రేపు రమ్మన్నారు ఆ ఆఫీసరుకు అతన్ని వేసుకోనడం యిష్టంలేదు ఇంతకుముందు temporary గా పని చేసినవాడు అతనికి యిష్టం ఇంక అతనికి protection ఎక్కడ దొరుకుతుంది? ఇక్కడ చూస్తే యీ విధంగా వుంది. సర్వీసు కమిషన్‌కు వ్రాస్తే 'ఫలానాచోట మీకు ఉద్యోగం అని వ్రాశాము మిమ్ము చేర్చుకోవలసిన బాధ్యత వారిదే' అంటారు ఇంక వినేవాడు ఎవడూలేడు ఇటువంటి పరిస్థితిలో యువకులను బాధపెడితే— సర్వీసు కమిషన్ పరీక్షకు విలువలేకుండా పోతుందని భావిస్తున్నాను ఒకవేళ ఒకచోట ఖాళీ లేకపోతే తరువాతి list లోనైనా వారికి priority యిచ్చే విధంగా యువకులను ఉత్సాహపరిచే విధంగా రూల్సును తయారుచేయవలసి యున్నదని సూచిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి గున్నయ్య (పాతపట్నం-రిజర్వుడ్) అధ్యక్షా, తమద్వారా ఆంధ్ర ప్రదేశ్‌లోని హరిజనులందరి తరఫున ఒక విషయాన్ని ముఖ్యమంత్రి గారికి వినయపూర్వకంగా మనవి చేయదలచుకున్నాను

Public Service Commission Board లో ఒక్కరుకూడా హరిజనులు లేనట్లు తెలుస్తున్నది క్షమదయవలన నేను మద్రాసు రాష్ట్రములోనుండి మా నియోజకవర్గపు ప్రతినిధిగా వస్తున్నాను హరిజనుల విద్యాభివృద్ధి కొరకు మన ప్రభుత్వం అనేక లక్షలరూపాయలు ఖర్చుపెడుతున్నది ఈనాడు శ్రీ కూర్మయ్యగారివంటి పెద్ద చదువులు చదువుకున్నవారు అనేకమంది

ఉన్నారు మద్రాసు రాష్ట్రంలో వుండగా భారతప్రభుత్వం మాజీ స్పీకరు శ్రీ శివషణ్ముగంపిళ్ళెగారిని, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియమించినారు అందుకు యావద్భారతంలోని హరిజనులంతా పూజ్యులు భారత ప్రధానికి అనేకవందనాలు చేశారు ఈ విషయంలో మన రాష్ట్రం యితర రాష్ట్రాల కంటె కొద్దిగా ముందుకు వెళ్ళి హరిజనులకు ఎక్కువగా సేవచేస్తున్నది. అనేకమైన పెద్ద కార్యాలను రెండేళ్ళలో మన ప్రభుత్వం సాధించింది సర్వీసు కమిషను బోర్డులో కూడ హరిజనులను నియమించడం ఉచితమని, ఆ విధంగా చేస్తామని పూజ్యులు శ్రీ సంజీవరెడ్డిగారు హామీ యివ్వగలరని ఆశిస్తూ యింతటితో విరమిస్తున్నాను

శ్రీ పి నర్సింగరావు (హుజూరాబాద్ - జనరల్) అధ్యక్షా, Public Service Commission Report లో point out చేసిన అన్ని విషయాలలోకి నేను పోకుండా కేవలం రెండు మూడు విషయాలను మాత్రమే చెప్పదలచాను ఈ కమీషన్ యొక్క functions లో తామేమీ జోక్యంచేసుకోలేదని, చేసుకోదలచుకోలేదని, ఆ విధంగా ఒక ఉత్తమమైన principle ను పాటిస్తున్నట్లు ముఖ్యమంత్రిగారు తెలియజేశారు పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను ఒక స్టాట్యూటరీ ఇండిపెండెంట్ బాడీగా మనం respect చేయాలి అందుకొరకు ప్రభుత్వం, దాని శాఖలు rules ప్రకారంగా Public Service Commission ను assist చేయవలసిఉంటుంది ఈ report లో అవే విషయాలు కనిపిస్తున్నాయి డిపార్టుమెంట్సు సరిగా సహకరించడంలేదని, కంకరెన్సు సరిగా time లోపల తీసుకోవడంలేదని, rules సరిగా frame చేయలేదని, ఉన్నరూల్సు "సర్కుంవెన్ట్" చేయడానికి Special Officers అనీ, ఇంకోరకంగాను Departments Heads లేక ప్రభుత్వం క్రొత్త recruitments చేయడం కూడ జరుగుతోందని, ఈలాంటి remarks ఏవో Public Service Commission pass చేసింది మన దేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకొన్నాము కాబట్టి Public Service Commission చేసే recruitment, Departmental Heads కాని, మంత్రివర్గం కాని direct గా చేయకూడదనే principle ఆధారంగా ఒక tatutory Body ని ఏర్పాటు చేసుకొన్నాము. కాని అమెరికా దేశంలో "spoils" పద్ధతి అని ఒకటి ఉంది దీని ప్రకారం ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వమే మొత్తం Executive Heads, Executive Officers ను direct గా నియమిస్తుంది ఆ ప్రభుత్వం పడిపోవడంతోటే వీరందరూ పోవడమనేది జరుగుతుంది అలాంటి పద్ధతిని మనం ఏర్పాటు చేసుకొనలేదు మనం ఒక సిద్ధాంతాన్ని ఒప్పుకొన్నప్పుడు scrupulous గా ఆ rules & regulations

ఆ ఉద్దేశాలను మనం గౌరవించవలసి ఉంటుంది ఈ reprot లో ప్రభుత్వం ఏవిధంగా report చేయలేదో, Department Heads ఏవిధంగా సహకరించలేదో సూచించడం జరిగింది ముఖ్యమంత్రిగారు ఈ సిద్ధాంతాన్ని గట్టిగా నమ్ముతున్నారుకాబట్టి, వారి departments కూడా ఈ విషయాలను పాటించవలసి ఉంటుంది కాని ఒక్క విషయం మాత్రం విచిత్రంగా ఉంది Selection Committee లో Public Service Commission Member ఒకరు ఉండాలని కేంద్రప్రభుత్వంకూడ అంగీకరించింది ఆ విషయం page 19 లో ఈ విధంగా ఉంది

"It was also pointed out that the Government of India had agreed that the Member of the Public Service Commission should preside at the meetings of the Departmental Promotion Committees and this was also the procedure followed by the former Hyderabad Gevernment In reply, the Government observed that so long as the Secretary to Government was the Chairman of the Committee, there could be no objection to the Member of the Public Service Commission joining as a Member though the position would be different if the Chairman of the Public Service Commission himself joined such a Committee"

మొదట ఈ విధంగా అంగీకరించడం జరిగింది ఆ తరువాత Public Service Commission insist చేయడం వల్ల, వారి member లేకుండానే recruitment or appointment Committees ను ప్రభుత్వం ఏర్పాటు చేసుకొన్నట్లు ఈ report వల్ల తెలుస్తోంది Appointments లో కాని, recruitments లో కాని ప్రభుత్వం లేక డిపార్టుమెంట్సు జోక్యం చేసుకోకూడదనే సిద్ధాంతాన్ని అంగీకరించి, ఈ Committees లో Public Service Commission Member లేకుండా చేయడం, మొదట అంగీకరించిన సిద్ధాంతాన్ని ధిక్కరించడమే అవుతుంది ఇది ఎంతమాత్రం సమంజసమైన విషయం కాదు కాబట్టి దీనిని సరిదిద్దుకోవాలి ముఖ్యమంత్రిగారు కేవలం సిద్ధాంతాలను అంగీకరించడమే కాకుండా, వాటిని అమలులో పెట్టవలసిన బాధ్యత కూడా వారిపైనే ఉంది ఇతర సభ్యులందరు ఈ విషయాన్ని గురించి చెప్పారు కాబట్టి నేను దానిలోకి పోవడంలేదు మనం ఒక సిద్ధాంతాన్ని అంగీకరించినప్పుడు, దానిని మనం scrupulous గా పాటించాలి, ఆచరణలోకూడా దానిని ప్రవేశ పెట్టాలని మనవి చేస్తూ నేను ఇంతటితో శెలవు తీసుకొంటున్నాను

శ్రీ పి సుందరయ్య Public Service Commission Report లో ప్రభుత్వశాఖలు సరిగా సహకరించడంలేదని, ఇంకా అనేకరకాలుగా remarks చేయడం జరిగింది వీటినిగురించి ఇంతవరకు సభ్యులు చాలామంది చెప్పారు ఆఖరున summing up గా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను ఆడ్ హాక్ రూల్సు చేయడంలో చాల ఆలస్యం చేస్తున్నారని 5 వ పేజీలో ఈవిధంగా చెప్పబడింది

"It has also to be mentioned that in most cases where new appointments were created, the Special Rules or the Ad Hoc Rules, as the case might be, were not generally issued expeditiously and the appointments were continued indefinitely for months together on a temporary basis on the ground that Rules were not framed and issued."

అని చెప్పి దానికి చాలా ఉదాహరణలు ఇచ్చారు Special appointments చేసుకొన్నప్పుడు, ప్రభుత్వం దృష్టికి తీసుకొనివచ్చి, ad hoc rules త్వరగాచేసి, వాటిని regularise చేయవలసి వుంటుంది అది చేయకుండా temporary appointments చేసి, rules issue చేసే అధికారం వాళ్ళదికాదు ఈ rules త్వరగా చేయకుండా, rules లేవు కాబట్టి మేము temporary posts continue చేస్తున్నామని చెప్పడం సరికాదు అది మంత్రిగారిదృష్టికి తీసుకొని వస్తున్నాను Integration అయిపోయినతరువాత

"The Commission therefore feels that to ensure speed and accuracy in the administration, it is desirable to form a committee to take up the task of re-issuing the entire rules along with the integration of Services and to finish the work within a period of six months" అని ఉన్నది

ఈ rules అన్నీ సమగ్రంగాచేసి ఆరునెలల్లోపల సిద్ధంచేయాలని ఉంది ఆవిధంగా చేశారో, లేదో తెలియదు ఇది మార్చి 1957 కు ఇచ్చిన report మన అసెంబ్లీలో పెట్టడానికి ఆరుమాసాలు పట్టింది ఈ report వచ్చి సంవత్సరం పైగా అయింది ఈ rules ను finalise చేశారా ? లేదా ? చేయకుండా ఉంటే ఆ కమిటీని ఎప్పుడు వేస్తారో చెప్పాలి. ఆ కమిటీ ఒక departmental committee గా ఉండేదానికన్నా, అందులో ఆంధ్రా, తెలంగాణా శాసనసభ్యులను కొంతమందినికూడా వేస్తే కొన్నిగొడవలు లేకుండా ఉంటాయి కాబట్టి, ఈ విషయాన్ని ఆలోచించాలని మంత్రిగారికి సూచిస్తున్నాను తాత్కాలికంగా

వేసిన వారి విషయంలో కొంత delay జరిగిందని చెప్పారు 12 వందలమంది తాత్కాలికంగా భర్తీచేయబడ్డారు ఆవిధంగా భర్తీ చేసిన మూడు నెలలలో Public Service Commission యొక్క ఆమోదం పొందాలని ఉంది ఆరవ పేజీ, రెండవ పేరాలో

"In most of the cases, the appointing authorities failed to obtain the concurrence of the Commission before the expiry of the period of three months as required in para 2 of G O Press No 778 Home (Services-A) dated 4th June 1954 "

అని చెప్పారు మూడునెలలలో కాకపోతే, ఎనిమిదవపేజీ, రెండవ పేరాలో ఇదికూడా చెప్పారు

"In spite of it, there are still several instances, where temporary appointments are being continued for years. In many instances, the appointing authorities failed to take steps in accordance with the rules for the recruitment of candidates for regular appointments to replace those appointed temporarily "

మూడునెలల లోపల "కంకరెన్సు" తీసుకొనవలసి ఉండగా, సంవత్సరాల కొలదీ ఆ రకంగా చేయకుండా, ఎలా ఉండటం జరిగిందో తెలియదు తాత్కాలికంగా భర్తీ చేశారు, "కంకరెన్సు" తీసుకోలేదు, సంవత్సరాలు గడిచిపోయాయి 7-8 సంవత్సరాలు పనిచేసినవారిని ఉద్యోగాల నుంచి వెళ్ళగొట్టడం న్యాయంకాదు, కాబట్టి వారిని continue చేయనివ్వండని చెప్పడము జరుగుతోంది అసలు మొదట irregularity ఎందుకు జరగాలి? Qualifications తక్కువగా ఉన్నవారిని కూడ తీసుకోవడం జరిగింది దానికి ప్రభుత్వంవారు orders pass చేశామని చెప్పారు Qualifications తక్కువగా ఉన్నవారిని తీసుకోవడం, తాత్కాలికమనే పేరుతో సంవత్సరాలకొలదీ జరపడం, ఇన్ని సంవత్సరాలనుంచీ ఉన్నారు కాబట్టి వారిని తొలగించడం సాధ్యంకాదని ఈ రోజున regularise చేయడమనేది un-qualified people కు qualified కంటే preference ఇవ్వడమే అవుతుంది ఇకముందయినా అటువంటివి జరుగకుండా తగిన శ్రద్ధ తీసుకొంటామని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది

Temporary appointments సమస్యేకాదు Regular appointmentsలో కూడ ఇదే పరిస్థితులు ఉన్నట్లు 8 వ పేజీలో చెప్పడం జరిగింది

"In many instances, the appointing authorities failed to take steps in accordance with the rules for the

recruitment of candidates for regular appointments to replace those appointed temporarily."

16 (B) మదరాసు రెగ్యులేషన్సు క్రింద ఒక special procedure ఉంది దీనిప్రకారం ప్రభుత్వం అప్పాయింటు చేయవచ్చు తరువాత కంకరెన్సు తీసుకోవచ్చు అటువంటి కేసులలో పదిహేడింటిలో రెండింటిని మాత్రమే నిరాకరించి మిగిలిన 15 ఆమోదించడం జరిగిందని చెప్పడం జరిగింది అసలు ఈ రికమండేషన్సు రెగ్యులేషన్సుకు వర్తించవు దాని ప్రకారం అప్పాయింట్‌మెంటు చేయకూడదని ప్రభుత్వ ఆర్డర్సు ఉన్నప్పటికి కూడ డిపార్టుమెంట్సు claim చేస్తున్నారని 8 వ పేజీ లో చివరి పేరాలో చెప్పడం జరిగింది

"Although instructions were being issued by the Government from time to time, the Commission continued to receive a number of cases in which its concurrence was sought under the said Regulation in spite of the posts being non-technical such as those of clerks, on the ground that the individuals had put in long service and were experienced and that it woud be a hardship to them if they were discharged after long service In order to prevent hardship of certain genuine cases, the Commission suggested to the Government to fix up a time limit up to 15-9-1957 for the regularisation of all such appointments which in their opinion were deserving, that cases received after that date would not be considered by the Commission and that this should not be however construed to mean that the Commission would agree to all cases referred to it within the time limit unless there were valid grounds"

ఇంతవరకు ఉన్నవాళ్ళ సంగతి అలా ఉంచండి, ఇక మీదట అయినా రెగ్యులేషన్ ప్రకారం అప్పాయింట్‌మెంటు చేసేటట్లు చూస్తారని ఆశిస్తున్నాను అన్నిటికన్న delays గురించి కొన్ని కొన్ని కారణాలు చెప్పడం జరిగింది దానిగురించి 9 వ పేజీలో ఈ విధంగా చెప్పారు

"Generally, all the relevant records necessary for the disposal of these cases are not sent in the first instance This results in delay in the disposal of the cases for long periods at times extending to some months The commission would appreciate, if, in future

such delays are avoided by sending complete records in the first instance itself "

ఏదైనా రిఫరెన్సు కోసము, దానికి సంబంధించిన రికార్డులు, పర్సనలు ఫైల్సు పంపమంటే పంపడం జరగడంలేదు అందుచేత ఆలస్యానికి కారణాలు అవుతున్నట్లుగా చెప్పారు ఇటువంటి ఆలస్యాలు ఒకటి రెండు కేసులలో జరిగి నట్లయితే పరవాలేదు కాని రెగ్యులర్ గా జరిగి, సర్వీస్ కమీషన్ ఈ విధంగా విమర్శించడానికి ఆస్కారం యివ్వకూడదని మనవి చేస్తున్నాను ఇటువంటి ఆలస్యాలు లేకుండా చూచేటట్లు, ఉద్యోగస్థులకు తగు సూచనలు చేయమని చెబుతున్నాను తెలంగాణాకు సంబంధించి 11వ పేజీ లో మూడవపేరాలో ఈ విధంగా ఉన్నది

"Several heads of departments did not furnish estimates for the Telangana area on the plea that the strength of each cadre had not yet been fixed and stated that it will take some more time to do so "

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత కొన్ని నెలల వరకు "ఎన్ని పోస్టులు ఎక్కడో మాకు తెలియదు కాబట్టి, ఎవరిని రెగ్యులరైజు చేయవద్దు" అని అన్నారు, "ఎవరిని రిక్రూట్ కూడ చేయవద్దు" అన్నారు అది సరియైన పద్ధతే! తరువాత రిక్రూటు చేయమని చెప్పినపుడు దేనికి ఎన్నెన్ని పోస్టులు అనే నిర్ణయం చేసుకోకుండా, ఆర్డరు పంపిస్తే దానియొక్క ఉపయోగం లేకుండా పోతున్నది Candidates యొక్క అర్హతలు మొదలైనవి, తెలంగాణా Heads of the Departments వారు తెలుపడంలేదని ఇందులో చెప్పడం జరిగినది అలా చేస్తే పబ్లిక్ సర్వీస్ కమీషన్ పనిచేయడానికే కష్టమౌతుంది అంతే కాకుండా సర్వీస్ కమీషన్ రికమెండు చేసినవారిని తీసుకోవడంలో చాల ఆలస్యాలు జరుగుతున్నట్లుగా 14 వ పేజీలో వివరించడం జరిగింది

"The Commission hopes that the appointing authorities will see that unnecessary delays are avoided either in accepting the Commission's recommendations or in the matter of regularising the services of all approved candidates (included in the panels prepared by the Commission) "

ఈ విషయంలో ఆలస్యంజరగడం అనవసరం ప్రతిదీ ముఖ్యమంత్రిగారు చూడడానికి కుదరదు Heads of the Departments కు ఈ విషయంలో తగిన instructions యివ్వాలని కోరుతున్నాను అంతేకాకుండా కొన్నికొన్ని irregularities ను repeated గా కమీషన్, ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తు

న్నప్పటికీ, అది సరికాలేదంటే, దానికిసంబంధించిన ఆఫీసరుపై కఠినంగా చర్య తీసుకోవాలి ఉదాహరణకు విశాఖపట్టణం సెంట్రల్ జైలు సంగతే చూడవచ్చు అది చిన్న పోస్టే అయినప్పటికీ ఒక incident అయినప్పటికీ దానిని ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తున్నాను

"On a representation made by the candidate that he was not given a posting, the Commission addressed the Inspector General of Prisons several times A. D O letter was also written but no reply had been received uptill now."

ఈ విధంగా వాళ్ళు రికమెండ్ చేస్తే దానిని అమలు జరుపకుండా repeated reminders వ్రాస్తే జవాబుయివ్వకుండా ఉండడం అనేది సరికాదు దీనిని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ఇంకా ఎంత టైము కావాలి మీకు ?

శ్రీ పి సుందరయ్య 5, 10 నిమిషాలలో ముగిస్తాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ 5 ని॥లలో పూర్తిచేయడానికి ప్రయత్నించండి

శ్రీ పి సుందరయ్య I will finish it within five minutes ఈ జనరల్ ఇరెగ్యులారిటీస్‌తోపాటు, కొన్ని జనరల్ పాయింట్సుకూడ ఉన్నాయి వాటిని కూడ పరిశీలించాలి ప్రస్తుతం సర్వీసు కమీషన్ క్రిందకు రానటువంటి కొన్ని డిపార్టుమెంటులు ఉన్నాయి ప్లానింగ్ డిపార్టుమెంటు సోషల్ ఎడ్యుకేషన్ పోస్టులు, ఎడ్యుకేషనల్ ఆర్గనైజరు మొదలైనవి పై కేటగరీలోకి వస్తాయి వాటినికూడ సర్వీస్‌కమీషన్ యొక్క purviewలోకి తీసుకురావాలని వారి యొక్క డిమాండు ఉన్నది అలాగే గెజిటెడ్ ఆఫీసర్ల, నాన్‌గెజిటెడ్ ఆఫీసర్ల ప్రమోషన్లు అన్నికూడ సర్వీస్ కమీషన్ అధీనముచేయమని వారు కోరి ఉన్నారు ట్రిబ్యునల్ యిచ్చే తీర్పులపై, తిరిగి ఫైనల్‌గా సర్వీస్ కమీషన్ అనుమతిలేనిదే ప్రభుత్వం ఆర్డర్లు యివ్వరాదనికూడ వారు అన్నారు ప్రతి పోస్టుకూడ సర్వీసు కమీషనుకే refer చేసి, వారు పంపెడివారినే అప్పాయింటు చేయాలనేది ఒక principle ఎందుచేతనంటే executive కే సర్వాధికారాలు యిచ్చినట్లయితే, రూలింగుపార్టీ తమయిష్టం వచ్చిన వారందర్ని అప్పాయింటు చేయుటకు అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో, ఆ ప్రకారంగా రాజ్యాంగంలో మనం వ్రాసుకొన్నాము మనం అన్నీ సర్వీస్ కమీషన్‌కే అప్పజెప్పినట్లయితే, రాజ్యాంగం యొక్క spirit ను అమలు జరిపినట్లవుతుంది ఈ మధ్య కేరళ ప్రభుత్వంవారు ప్యూన్సునుకూడ సర్వీసు కమీషనే నియమించాలని నిర్ణయించేశారు ఈ విష

యంలో మా పార్టీ చర్చించి యిదమిద్ధంగా ఒక నిర్ణయానికి యింకా రాలేదు కాని ఎన్నుకోబడిన మెజారిటీ పార్టీవారిచేత నామినేట్ చేయబడిన ముగ్గురో, అయిదుగురో సర్వీసు కమీషనులో ఉంటారు ఎన్నుకోబడిన మంత్రివర్గం చేతులలో అధికారంలేకుండా, ఏ ముగ్గురుకో అంత అధికారంయిస్తే న్యాయం జరుగుతుందా అనే అనుమానం మాత్రం మాలో కొందరికి లేకపోలేదు అందులో ఉండేవాళ్ళు ఎంతో నిష్పక్షపాతంగా వ్యవహరించవచ్చు మంత్రివర్గం అయితే యిక్కడ అసెంబ్లీకి, 5 సంవత్సరాలు అయిన తరువాత ప్రజానీకానికి చెప్పుకోవలసివస్తుంది కాని వారి విషయంలో అలా కాదు ఫ్యూన్సుదగ్గరనుంచి సర్వీసు కమీషనే అప్పాయింటు చేయాలంటే, అందులోవున్న ప్రిన్సిపల్ ఎలా ఉన్నా, అప్పుడుకూడ ఏవిధమైన గొడవలులేకుండా జరుగుతుంది అనేదానిలో మాత్రం కొంత అనుమానం లేకపోలేదు ఇది మా పార్టీ నిర్ణయంగా మాత్రం నేను చెప్పడంలేదు

పబ్లిక్ సర్వీసు కమిషన్ purview లో లేని ఉద్యోగాలను భర్తీ చేయడానికైనా ఒక అఖిలపక్ష సెలక్షన్ కమిటీ వేస్తే బాగుంటుందేమో అట్లా అయినట్లయితే ఒకే పార్టీవారిని వేసుకున్నారని కాని సరియైనవారిని వేసుకోలేదని కాని విమర్శనలేకుండా ఉంటుంది అన్ని పార్టీలవారు అంటే ప్రజల అభిమానాన్ని చూరగొని శాసనసభల్లో ప్రతినిధ్యంపొందిన పార్టీలనే నా అభిప్రాయం కాని ప్రతిచిన్నపార్టీ అని నా అభిప్రాయంకాదు కొన్ని posts fill up చేసేటపుడు మాత్రమేకాక ఒక పోస్టునుంచి మరొకపోస్టుకు promotion చేసేటప్పుడు సర్వీసుకమిషన్‌ను consult చేయాలనే డిమాండు ఒకటి చేయబడింది ఇదికూడ ఎంతవరకు సవ్యమైనదనే అనుమానం నాకు ఉన్నది ఇది అంతా చూస్తే దాదాపు parallel administration అవుతున్నది సర్వీస్ కమిషన్‌లోని ముగ్గురి సభ్యులకే అటువంటి అధికారంఇవ్వడం న్యాయమా? ఎన్నుకున్న ప్రభుత్వానికి లేని కొన్ని ప్రత్యేకహక్కులు సర్వీసుకమిషన్ సభ్యులనే వారికివ్వడం న్యాయం అవుతుందా అనేవిషయం ఆలోచించవలసివున్నది Judiciary seprate, Executive separate, Legislatur separate, Service Commission separte అనేది చెప్పడానికి బాగానేఉన్నా ఆచరణలో ఎట్లా జరుగుతున్నదనే విషయం ఆలోచించాలి. ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకే voice లేకుండా ఉండే పరిస్థితి కలుగకూడదు ఇప్పట్లో నా కుతోచేది ఏమిటంటే technical posts కు recruitment చేసేటప్పుడు technical people సహాయం తీసుకున్నా మిగతా posts విషయంలోనైనా అఖిలపక్ష సెలక్షన్ కమిటీలు ఉంటే

బాగుంటుందేమో ఆలోచించాలని కోరుతున్నాను అన్ని posts విషయంలోను అయితే రాజ్యాంగాన్ని సవరించవలసి రావచ్చును కాని రాజ్యాంగంలో చెప్పబడని ప్లానింగ్ మొదలైన శాఖలలో ఉద్యోగాలను భర్తీచేసే సందర్భంలో నైనా ఇటువంటి అఖిలపక్ష సెలక్షన్ కమిటీలను వేస్తే బాగుంటుందని ప్రజల దృష్టిలో, న్యాయం జరుగుతోందని అనుకోడానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను

శ్రీ ఎన్ సంజీవరెడ్డి అధ్యక్షా, రిపోర్టులో చెప్పబడిన విషయాలు సలహాలుగా మాత్రమే భావించవలసి ఉంటుంది ఆలస్యాలున్నాయని అన్నారు ఈవిషయమై సుందరయ్యగారు, నరసింగరావుగారు, వావిలాల గోపాల కృష్ణయ్యగారు, యల్లమందారెడ్డిగారు చెప్పి ఉన్నారు ఆలస్యాలవుతూన్న విషయం నాకూ తెలుసును అందుకు కారణాలుకూడా ఉన్నాయి Integration of laws, rules– ఎన్నో ఉన్నాయి ఆలస్యాలలో తగ్గించడానికి వీలేమైనా ఉంటే తప్పకుండా ప్రయత్నం చేస్తాము 5 వ పేజీలో చెప్పబడిన service rules reissue విషయమై కమిటీగురించి సుందరయ్యగారు చెప్పారు సెక్రటేరియట్‌లో ఇప్పటికే ఒక కమిటీ పనిచేస్తోంది కొంతవరకు పని జరిగింది అయితే ఇది చాలా laborious, process సెక్రటేరియట్‌లోని Department, Head of the department నుconsult చేయాలి తరువాత Chief Secretary పరిశీలించి reissue చేయాలి ఈపని జరుగుతూనే ఉన్నది They are proceeding to the reissue of rules Qualified persons ను నియమించాలని ఉత్తరువులు పంపించినా unqualified persons ను వేస్తున్నారని సుందరయ్యగారు చెప్పారు 1957 వరకు appointments ఏవీ regularise చేయలేదు ఇవి అన్నీ old cases ప్రభుత్వం ఉత్తర్వు వేసిన తరువాత కూడా అటువంటి appointments జరిగినట్లు మా దృష్టికేమీ రాలేదు ఈ ఉత్తరువులు వేసి ఆరు మాసాలో సంవత్సరమో అవుతుంది మా దగ్గరకు number of cases exemptions నిమిత్తమై వచ్చాయి చాలా embarrassing position లో మమ్మల్ని పెట్టారు ఎనిమిది సంవత్సరాలైనది, చాలా బాగా పనిచేస్తాడు ఎటొచ్చీ కొద్ది మార్కులు తక్కువ వచ్చాయి — ఇదీ పరిస్థితి, వాటిని regularise చేస్తూ అటువంటి embarrassing position తిరిగి కలుగకుండా ఉంచడానికై అటువంటి సందర్భాలలో appointments మమ్మల్ని అడుగకుండా చేయడానికి వీలులేదని ఉత్తరువులు ఇచ్చాము అయితే ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తునవారి విషయమై exemptions ఆలోచించవలసే ఉంటుంది ఈ ఉత్తరువులు వేసిన తరువాతకూడా ఎవరైనా అటువంటి

appointments వేస్తే serious notice తీసుకోవలసి ఉంటుంది Tribunal విష యంలో సుందరయ్యగారు ఏమీ చెప్పకపోయినా—

శ్రీ పి సుందరయ్య ట్రిబ్యునల్ విషయం చెప్పడానికి ఇప్పటికే ఆలస్యం అయినది ఆ విషయంలో ముఖ్యమంత్రిగారితో నేను ఏకీభవిస్తున్నాను

శ్రీ యన్ సంజీవరెడ్డి అయితే ఈ విషయం అందరూ అంగీకరించి నదే కాబట్టి ఇంకా speed up చేయడానికి ప్రయత్నం చేస్తాము వైద్యశాఖకు సంబంధించి ఒక case చెప్పారు దానిని విచారించినాను సర్వీసు కమీషన్ వారు సెలక్టు చేసిన వానిని appoint చేయలేదని అన్నారు ఈ విషయమై సర్వీసు కమీషన్‌వారికి ఇంతపట్టుదల ఎందుకు వచ్చిందో తెలియదు కాని ఆ candidate ని appoint చేయకపోవడానికి ఒక కారణం ఉంది అతనిని appoint చేయవలెనంటే probation లో నున్న మరొకనిని తగ్గించవలసి వచ్చింది అందుచేత అతనికి ousting రాకుండా చూచికొని క్రొత్తవానిని appoint చేయడానికి వీలులేకపోయింది సర్వీసు కమిషన్ వారికి ఈ విషయం వ్రాశాము వారుకూడా అంగీకరించారు ఈ రిపోర్టు వ్రాసిన తరువాత జరిగిఉంటుంది అనుకుంటాను ఇదంతా కాక సుందరయ్యగారు fundamental issue ఒకటి లేవదీశారు ఆలస్యాలనేవి ఉన్నాయనే విషయంలో నేను ఏకీభ విస్తాను వాటినితగ్గించడానికి తగిన చర్యలు తీసుకుంటాము డిపార్టుమెంటులు కూడా తగిన చర్యలు తీసుకుంటాయి పబ్లిక్ సర్వీస్ కమిషన్ బదులు అన్ని పక్షాలతో కూడిన సెలక్షన్ కమిటీని వేస్తే వారుమాత్రం న్యాయం చేయ లేరా, సర్వీసెస్ కమిషన్‌లో ఉన్న సభ్యులు మాత్రం అంతా న్యాయమేచేస్తా రనిచెప్పగలమా? అని సుందరయ్యగారు అన్నారు, నిజమే సర్వీసెస్ కమిషన్ సభ్యులకు కూడా అన్నలు, తమ్ముళ్లు, కొడుకులు ఉన్నారు వారుకూడా మను ష్యులే కాని రాజకీయవాదులకు ఉన్న బాధ ఒకటి వారికి లేదు ఏ నాలుగు సంవత్సరాల తరువాతనో వోట్లకోసమని తిరిగి ప్రజల దగ్గరకు పోనవసరంలేదు వెళ్ళిపోతే ఇంటికే వెళ్ళిపోవాలి తప్ప వోట్లకోసము వెళ్లవలసిన పనిలేదు అదే వారికిఉన్న advantage అందుచేత ఎక్కడో ఏ కొద్దిమందికో కావలసిన వారికి ఇచ్చుకున్నా మిగిలినవారందరు వారిపై pressure తీసుకురావడానికి అవకాశంలేదు మన విషయం అట్లాకాదు మన master-వోటరు అతనిదగ్గరకు తిరిగివెళ్ళాలి మనం మాలో కొంతమంది ఈ బాధలన్నీ తప్పించుకున్నా, నాకు తెలుసు ఎన్ని రకాలుగా pressure వస్తుందో, ఎన్ని ఇబ్బందులున్నాయో ఈ ఉద్యోగం ఇప్పించకపోతే, మరల వోట్లకోసం వస్తావుకదా చూస్తాం అన్నట్లు చెబుతారు మనం ఎంత strict గా చేస్తున్నాము అనుకున్నా ఈబాధ

వారికిలేదు Elected representatives depend on the voter సర్వీసెస్ కమిషన్ మెంబర్లు పొరపాట్లుచేయరని కాదు, super-human గా behave చేస్తారనికాదు, మనం నిత్యం ప్రజలతో మసలుతూ ఉండాలి శాసనసభ్యునిపై అన్ని విషయాలలోను వత్తిడి తీసుకురాకూడదు, ఎవరి limits లో వారు ఉండాలి అనేటంత high level కు మనం ఇంకా చేరుకోలేదు తనకు న్యాయంగా జరుగవలసిన పనులనే శాసనసభ్యునిచేత చేయించుకోవాలనే పరిజ్ఞానం మన వోటరుకు కలిగేవరకు ఇటువంటి అఖిలపక్ష కమిటీవల్ల లేనిపోని బాధలు చాలా ఉన్నాయి లేకపోతే రాజకీయపక్షాలవారు ప్రభుత్వోద్యోగాలుకూడ proportionate గా పంచుకోవలసి వస్తుంది—కాంగ్రెసు పార్టీకి ఇంతమంది ఉద్యోగులు, కమ్యూనిస్టుపార్టీకి ఇంతమంది ఉద్యోగులు, సోషలిస్టుపార్టీకి ఇంతమంది ఉద్యోగులు అని దానితో ఉద్యోగులు రాజకీయవేత్తలుగా తయారవుతారు. అందుచేత ప్రస్తుత పరిస్థితులలో ఎవరికి వారుగా ఉండడమే మంచిది భవిష్యత్తులో ఇంకా ఎక్షపాతబుద్ధిలేకుండా ప్రజాస్వామికముగా వృద్ధిపొంది నిరుద్యోగమంతా పోతే ఈ బాధలు ఏమీ వుండవు ఈ pressure ఇవ్వడము అంతారాదు అపుడు committee ను వేసి proper men ను appoint చేసుకొనడానికి వీలవుతుంది హైదరాబాద్ సర్వీసురూల్సుకు ఆంధ్ర సర్వీసురూల్సుకు కొంచెము తేడావుంది మద్రాసు రూల్సు అనుసరించడమువల్ల ఈ promotion విషయములో refer చేయడము లేదు ఎక్కువ అధికారాలు కావాలని వారు కోరడము అంత బాగాలేదు ఇప్పటికే వారికి పనిజాస్తిగా వుంది ఇప్పుడు ముగ్గురు సభ్యులు వున్నారు పరీక్షలు conduct చేయడముగాని, interview లు చేయడముగాని వున్నపుడు delay అవుతోంది వేలకొలది applications వస్తాయి ఒక cadre గుమస్తాలు కావాలనుకోండి వేలకొలది దరఖాస్తులు వస్తాయి వారందరికి పరీక్షలుపెట్టి, correct చేసి, interview లు చేయడము చాల పనివుంది ఇప్పటికావని ఎక్కువగావుంది ఇది చేయడమే కష్టమవుతోంది ఇంకా సభ్యులసంఖ్య ఎక్కించడమా లేక తగ్గించడమా అనుకొంటూవుంటే అధికారాలు అన్నీ మాకేకావాలి అని కోరడము అంత బాగాలేదు వారికి ఉన్న అధికారాలను ప్రభుత్వము తీసుకొని ఎవ్వరికో ఇవ్వాలని అనుకోవడములేదు ఏమైనా సర్వీసుకమీషనువారు చేసినసేవకు వారిని అభినందించాలి ఈ నాలుగు సంవత్సరాలలో ఏవైనా పొరపాట్లు వున్నవో లేవో నాకు తెలియదు Public ఏమనుకుంటుందో కాని మన రాష్ట్రములోని సర్వీసు కమీషనువారు creditable గా behave చేశారని చెప్పక తప్పదు వారు కూడా పొరపాట్లు చేసి వుండవచ్చును రాష్ట్ర ప్రభుత్వపు ప్రతిష్ఠ పోకుండా చక్కగా behave చేశారని నేను అనుకొంటున్నాను వారికి ఇంకా ఎక్కువ అధికారాలు ఇచ్చే

విషయములో నేను అంత సుముఖుణ్ణి కాను Planning Department లోని appointments, village level workers appointments ఇవన్నీ వీరిపై పెట్టడము నాకు సమ్మతము కాదు వారికి పబ్లిక్‌తో contact కొంచెము తక్కువ

ఈరకమైన Planning work ను వారికి ఇవ్వడం అంత మంచిదికాదు వారిని Dy S P లు వగైరాలను select చెయనివ్వండి ఈ Planning విషయములో వారికి అనుభవము తక్కువ ఇలాంటి పని వారినెత్తిన పెట్టడము మంచిదికాదు ఈపని యేరాష్ట్రప్రభుత్వము చేయలేదు ఇక్కడకూడ ఒకకమిటీని వేసుకొన్నాము సుందరయ్యగారు చెప్పినట్లు All Party Committee ని వేయలేదు ఇద్దరు, ముగ్గురు మన legislators వున్నారు M P లు వున్నారు Secretary Chairman గా వుంటారు ఆయనకు పోటీగా Service commission member ను తెచ్చిపెట్టడము న్యాయముకాదు

శ్రీ పి సుందరయ్య All Party కమిటీని వేస్తారా ?

శ్రీ యన్ సంజీవరెడ్డి చూస్తాము ప్లానింగు జరగనివ్వండి మీరు చెప్పిన పద్ధతి అయితే proportionate గా officers ను పంచుకోవలసివస్తుంది పార్టీ basis పైన పంచుకోవలసి వస్తుంది

శ్రీ పి సుందరయ్య ఒకేపార్టీలోనివారిని వేసుకొనేబదులు తక్కిన వారికికూడ representation ఇస్తే మంచిది

శ్రీ యన్ సంజీవరెడ్డి మీరు వచ్చి అధికారములో కూర్చొని మమ్ము లను నడపమంటే ఎట్లా ? గుఱ్ఱంమీద మేము కూర్చొని, కళ్లెము మీరు పట్టుకొని నడిపిస్తే చాల ప్రమాదమది

శ్రీ పి సుందరయ్య ఏమైనా ఉన్నసంగతి చెప్పినందుకు వారిని అభినందిస్తున్నాను క్రింద ఉద్యోగాలు అన్నీ మావారికితప్ప ఇంక ఎవ్వరికీ ఇవ్వము అని అన్నారు

శ్రీ ఎన్ సంజీవరెడ్డి మావారు అని కాదు గవర్నమెంటు ఉద్యోగాలలో రాజకీయాలు ప్రవేశించకుండా చూడాలి ప్రభుత్వం ఒకపని చేయాలని ఒక policy ని table మీద వుంచుతుందనుకోండి Sabotage చేస్తే ప్రభుత్వము ఎట్లా నడపుతుంది? Non-party మనిషిగావుండి, ప్రభుత్వపు policy లను implement చేసేటట్లుగా వుండాలి ఎల్లమందారెడ్డిగారు కొంచెము mention చేశారు He has got his own views He does not agree with the

Government క్రిందనుంచి sabotage మొదలుపెడితే ఎట్లా ప్రభుత్వము నడుస్తుంది రాజకీయాలు ఈ ఉద్యోగాలలో ప్రవేశిస్తే ఇంక ఆ ప్రభుత్వమునకు అది last stage అని చెప్పవలసి వస్తుంది అది మంచిదికాదని నా ఉద్దేశ్యము పొరపాట్లు ఏమీ జరుగలేదు Chief Minister హోదాలోగాని individual capacity లో గాని దేనికైనా వారిని చూడడం ఈ విధముగా చేయుమని చెప్పడము జరగలేదు దానివల్లన మా స్నేహితులు, బంధువులు, మా పార్టీనుంచి కొంత unpopularity సంపాదించుకొన్నాను ఇలాంటిఇబ్బందులకు గురిఅవుతూ ఒక stage కి తెచ్చుకొన్నాము నాకు జ్ఞాపకమున్నంత వరకు ఈ 4, 5 సం॥లలో ఆ విధముగా సంరక్షించుకుంటూ పోతున్నాము Let us keep up that level Delays వున్నవని చెప్పారు Secretariat వారు ఇక్కడ వున్నారు note చేసుకొంటారు Avoid చేయడానికి ప్రయత్నిస్తాము వీలైనంతవరకు temporary roles కు appoint చేయడం కూడా తగ్గిస్తాము Emergency కేసులలో మాత్రము తప్పదు ఒక ప్రాజెక్టు కట్టవలసి వచ్చింది 200 మందిని appoint చేసుకొనవలసి వస్తుంది వారు రెండు సంవత్సరములు వుండిపోతారు అటు వంటి సందర్భములలో appoint చేసుకొనవలసి వస్తుంది Engineering services విషయములో temporary service count చేస్తారాలని గోపాల కృష్ణయ్యగారు అడిగారు 6 మాసములు పని చేసిన వారు senior కావచ్చు 2 సంవత్సరములు పని చేసినవారు Junior కావచ్చు తెలివైనవాడు అను కొంటే list పైన పెట్టి senior గా చేయవచ్చు That is ranking ఈ ranking సర్వీసు కమీషనువారే నిర్ణయిస్తారు గవర్నమెంటు వచ్చిన వారందరికి ఉద్యోగము నిస్తుంది ఈ ranking fix చేయడము సర్వీసు కమీషను చేస్తుంది బాగా పని చేస్తాడు, చురుకైనవాడు అని తెలిస్తే 2 సంవత్సరముల సర్వీసు వున్నా 10 సంవత్సరముల సర్వీసు వానికంటె senior గా చేయవచ్చు కొందరికి అక్రమము జరిగిందని గోపాలకృష్ణయ్యగారు అనుకోవచ్చు ఈ ranking విషయము వారు చెప్పినది వేదవాక్యమే

శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య ఇతర శాఖలలో సర్వీసు వున్నవారి మాట ఏమి?

శ్రీ యన్ సంజీవరెడ్డి The same thing will apply to them also ఒకడు 3 మాసాలు సెలవుమీద వెడతాడు అనుకోండి అతని post లో ఇంకొకరిని post చేస్తారు ఇంకొక 3 మాసాలు అతనిసెలవును పొడిగిస్తాడనుకోండి ఇంకో 3 మాసాలు చేసినవారిని continue చేస్తారు ఆ stage లో ప్రభుత్వమునకు వ్రాస్తారు మొదట appoint చేసుకొన్నప్పుడు 2, 3 మాసాలు

అనుకొంటాడు తరువాత extend చేయడము మూలాన ప్రభుత్వమునకు తెలియచేయవలసి వస్తుంది గున్నయ్యగారు మాట్లాడుతూ హరిజనులకు ఎవరి నైనా దీనిలో సభ్యులుగావుంచాలని అన్నారు ఇప్పుడు ముగ్గురు సభ్యులు వున్నారు ఒకరు ముస్లిమ్, ఒకరు backward community కి చెందినవారు ఒకరు మిగిలిన community కి చెందినవారు ఎవరైనా మంచి desirable హరిజనుడుంటే సభ్యుడిగా వేయగూడదని లేదే ఎన్ని degree లు వున్నవి బాగా చదువుకొన్నవాడు అవునా కాదా అని కాదు Integrity వుందా లేదా 50 సంవత్సరముల జీవితములో ఎట్లా పని చేశాడు అనేది చూచు కోవాలి ఈ రోజునవున్న double graduates చూస్తున్నాము 100 రూపాయ లకు 200 రూపాయలకు అమ్ముడు బోతున్నారు Community ముఖ్యం కాదు గుణం మంచిది కావాలి ఏదయినా పుచ్చుకొనేవారు బయలుదేరితే ప్రమాదము కులాన్నిబట్టి కాకుండా గుణాన్నిబట్టి చేయాలి హరిజనులలో కూడా గుణవంతులు వున్నట్లయితే తప్పక గౌరవము వారికి లభిస్తుంది దానికి సందేహంలేదు

The House then adjourned for recess till four of the clock

(The House reassembled at four of the Clock)

(Mr. Speaker in the Chair)

Discussion Re Flood kovoc caused in the state

سری رنگناتھ راؤ (عادل آباد) (Sri Ranganath Rao) ۔ جناب صدر ۔ آندھرا پردیش میں فلڈس ہونے کے تعلق سے جو رپورٹ پیش کی گئی ہے اوس سلسلہ میں میں یہ عرض کرونگا کہ حد سے زیادہ بارش ہونے کی وجہہ سے یہاں کے (۱۳) ضلعوں میں جانی و مالی نقصان ہوا ہے۔ جو رپورٹ پیش کئی گئی ہے اوس میں بتایا گیا ہے کہ تقریباً (۳) کروڑ کا مالی نقصان ہوا ہے لیکن میں سمجھتا ہوں کہ اس سے کئی گنا زیادہ نقصان ہوا ہے۔ سری کاکولم اور وشاکھاپٹنم ڈسٹرکٹس کے سلسلہ میں اون ڈسٹرکٹس کے دوستوں نے وہاں کے حالات ہاوس کے سامنے رکھے ہیں۔ میں خاص طور پر عادل آباد ڈسٹرکٹ کے بارے میں اپنے کچھہ وچار اور سوچنائیں آپ کے دوارا منتری مہاشے کی سیوا میں رکھنا چاہتا ہوں آپ جانتے ہیں کہ تلنگانہ ایریا میں سب سے زیادہ فلڈ ہووک (flood havoc) عادل آباد میں ہوا ہے۔ میں سمجھتا ہوں کہ کڈم ڈیم ٹوٹ جانے کی وجہہ سے نہ صرف وہاں کے ایریا یعنی خانہ پور تعلقہ میں بلکہ اوسکے ساتھہ ساتھہ عادل آباد کے دوسرے تعلقوں یعنی سرپور۔ لکشٹی پیٹھہ اور آصف آباد وغیرہ کے بھی بہت سے مواضعات میں نقصان ہوا ہے صرف عادل آباد

تعلقه میں بھی ۸ تا ۱۰ ایکڑ کے کراپس واش آوٹ (washout) ہو گئے ہیں۔ اس کے علاوہ کئی مواضعات میں مکانات بہہ گئے اتنا ہی نہیں بلکہ جانور بھی بہہ گئے۔ اگرچہ اس سلسلہ میں وہاں کے دیہاتیوں کو گورنمنٹ کی جانب سے کچھہ امداد ملی ہے۔ لیکن جو نقصان ہوا ہے اوسکے مقابلہ میں یہ مدد بہت ناکافی ہے۔ اس کے علاوہ جو بھی مدد ملی ہے وہ جس ڈھنگ سے ملنا چاہئے نہیں ملی اور جن لوگوں کے ہاتھوں میں وہ مدد جانا چاہئے تھا نہیں گئی۔ خاص طور پر لکشی پیٹھہ تعلقہ میں۔ اتنا ہی نہیں آپ کو معلوم ہے کہ اکٹوبر میں جو فلڈس ہوئے اور اوسکی وجہہ سے جو واش آوٹ ہوا تو وہاں پر ٹمشس اور پروٹکٹڈ ٹننٹس میں سیڈس برابر تقسیم نہیں کئے گئے۔ اسکے علاوہ وہاں کے کلکٹر نے دو لاکھہ روپیہ بطور تقاوی تقسیم کرنے کے لئے گورنمنٹ کے پاس ری کمنڈ (recommend) کیا تھا لیکن وہ رقم سنکشن (sanction) نہیں ہوئی۔ اسکی پوری ذمہ داری گورنمنٹ پر عائد ہوتی ہے۔ آپ کو معلوم ہے کہ عادل آباد ڈسٹرکٹ پہلے ہی سے ٹرائبل اور بیک ورڈ ایریا ہے۔ وہاں کے لوگوں کی اربھک پرسبھتی بہت کمزور ہونے کی وجہہ سے وہاں کے لوگ پہلے سے ہی تباہ ہیں اب تو فلڈس کی وجہہ سے بہت سی مشکلات پیدا ہو گئی ہیں۔ گذشتہ سال وہاں کی کمرشل کراپس خراب ہو گئی تھیں چنانچہ اس سلسلہ میں وہاں کے لوگوں نے منسٹر صاحب کے پاس پٹیشنس دئے تھے۔ وہاں کے کلکٹر نے بھی ری کمنڈ کیا تھا کہ کمرشل کراپس فیلور ہونے کی وجہہ سے یہاں پر لینڈ ریوینیو کی ادائی سے اگزمپٹ کرنا چاہئے۔ مگر آخر میں سیشن میں رکھا گیا معافی تو نہیں دیگئی۔ اس سال بھی وہی حالت ہے۔ ایک تو فلڈس کی وجہہ سے فصلیں خراب ہو گئیں اور پھر کمرشل کراپس خصوصاً کاٹن کراپس بھی ختم ہو گئی۔ اس سلسلہ میں میری پہلی ریکوسٹ یہ ہے کہ کمرشل کراپس کا جو کلکشن ہے وہ اس سال معاف کرنا چاہئے۔ اتنا ہی نہیں بلکہ فلڈ افکٹڈ ایریاز میں لینڈ ریونیو سے بھی اگزمپٹ کرنا چاہئے۔ ساتھہ ہی ساتھہ دوسرا پرابلم جو ہے وہ تقاوی لونس کا ہے۔ بہت سے لوگوں کے جانور بھی بہہ گئے ہیں۔ ان لوگوں کو مویشی خریدنے کے لئے اور زراعت کو ٹھیک ڈھنگ سے چلانے کے لئے تقاوی ملنا چاہئے خواہ وہ محض ٹننٹس ہوں یا پروٹکٹڈ ٹیننٹس ہوں سب کو ملنا چاہئے۔ ایسے لوگوں کی فینانشیل پوزیشن ٹھیک بنانے کے لئے اون کو مدد دینا چاہئے۔ چنانچہ ہم نے کلکٹر صاحب سے اس سلسلہ میں جب کہا تو انہوں نے کہا کہ آندھرا ایریا میں ایک حد تک اس سلسلہ میں کچھہ پراوژن ہے اور ایک سرکولر موجود ہے جسکے تحت پروٹکٹڈ ٹیننٹس کو مدد مل سکتی ہے۔ مگر تلنگانہ میں ایسا کوئی پراوژن موجود نہیں ہے لیکن اس کے باوجود میں پھر لکھونگا۔ اور اسکے لئے کوشش کرونگا۔ میں یہ عرض کرونگا کہ جس طرح آندھرا ایریا کے لئے ایک سرکیولر ہے یہاں بھی ویسا ہی سرکولر نکالنا چاہئے اور

اوسی ڈھنگ سے یہاں کے سنٹس اور پروٹکٹڈ ٹنٹس کو بھی جانور خریدنے کے لیے تقاوی لون ملنا چاہئیے۔ اس کے علاوہ میری ایک اور سوچنا یہ ہے کہ فلڈس تقریباً ایک مہنیے کے اندر تک پھیل گیا تھا جسکی وجہ سے جانوروں کو چارہ نہیں مل رہا ہے۔ نتیجہ یہ ہو رہا ہے کہ وہاں کے مویشیوں کو جنگل میں بھیجنا پڑ رہا ہے۔ پہلے تو یہاں کے لوگوں کو کھانے کیلئے جواری نہیں ہے دوسرے ان کے پاس پیسہ نہیں۔ اس پر بھی فارسٹ والے گریزنگ فیس (grazing fees) کمپلسری (compulsory) طور پر لگاتے ہیں وہ لوگ فیس ادا نہیں کرسکتے نتیجہ یہ ہوا ہے کہ کئی جانور مرگئے۔ بعض لوگ ان تمام مشکلات کا مقابلہ کرتے ہوئے ساہوکاروں سے پیسہ حاصل کرکے گریزنگ فیس ادا کرتے ہیں۔ میری سوچنا یہ ہے کہ گورنمنٹ ایک سرکولر نکالے کہ فلڈس کے اندر میں اگر جنگلات واقع ہوں تو وہاں کے مویشیوں کو مفت جنگلات میں چرانے کی اجازت دیجائے۔ کم از کم اپریل اور جون سنہ ۵۹۔۶۰ء کے لئے جو گریزنگ فیس جنگلات والے لینے والے ہیں وہ فلڈ افکٹڈ ایریا کی حد تک نہ لی جائے۔ میرے بہت سے دوستوں نے فلڈ کنٹرول کے سلسلہ میں بہت سی سوچنائیں دی ہیں میں اس سلسلہ میں ڈیٹیل میں جانا نہیں چاہتا البتہ ایک سوچنا رکھنا چاہتا ہوں کہ کہ عادل آباد میں کافی ندیاں ہیں۔ فلڈس کی روک تھام کے سلسلہ میں چار پانچ سال پہلے دونوں ندیوں کا سروے کرکے وہاں پراجکٹ بنانے کی اسکیم تھی۔ سروے ہونے کے باوجود اسکو پینڈنگ میں رکھا گیا۔ میرے کہنے کا مقصد یہ ہے کہ وہاں مائنر پراجکٹس کا کنسٹرکشن جلد از جلد کریں تو فلڈس ختم ہو سکتے ہیں۔ اس کے علاوہ اس سے وہاں کی زمین بھی اریگیشن کے تحت آجائیگی۔ اور وہاں کے لوگوں کی فینانشل پوزیشن ٹھیک ہوجائیگی۔

శ్రీమతి పి. వాణీరమణరావు (భద్రాచలం - రిజర్వుడు) అధ్యక్షా, గౌరవనీయులైన రెవిన్యూ మంత్రిగారు వరదపీడిత ప్రాంతాల గురించి యీ మధ్య అసెంబ్లీలో ఇచ్చిన స్టేటుమెంటులో భద్రాచలం డివిజన్‌లో వరదలవల్ల తీవ్ర నష్టం జరిగిందని చెప్పారు జిల్లాలవారిగా, అన్ని జిల్లాలలో జరిగిన రిలీఫ్ మెజర్సు తెలియపర్చారు కాని తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన రిలీఫ్ మెజర్స్ తెలియపర్చక పోవటానికి కారణము తెలియలేదు భద్రాచలం డివిజన్‌లో రిలీఫ్ మెజర్స్ సరిగా జరగలేదనే మాట వాస్తవము ఏ ఉద్యోగస్తునికి ఎలాంటి పవర్స్ ఉన్నవో తెలియని తికమక పరిస్థితులలో వరద నివారణ పనులు జరిగాయి వరద మూలముగా లాంచీలు ఎక్కడివక్కడ కట్టివేసి, ప్రజలకు సహాయము కల్పించక పోవటమే కాకుండా, వాళ్ళను చేర్చవలసిన స్థలమునకు చేర్చకుండా, వాళ్ళ దగ్గర ఎక్కువ చార్జీలు వసూలు చేయడము జరిగింది ఈ వరదల టైములో గవర్నమెంటు ఆఫీసర్లు చాలామంది

చాల నిర్లాక్షిణ్యంగా ప్రవర్తించమే కాకుండా వాళ్ళు ప్రజలకు ఏ విధమైన సహకారము, సహాయము చేయకపోవటము జరిగింది నేను అందరి ఆఫీసర్సు గురించి ఆ మాదిరిగా చెప్పటంలేదు. కొందరు ఆఫీసర్సు బాగానే పనిచేశారని మనవిచేయ దలచుకొన్నాను దుమ్ముగూడెం గ్రామంలో గోదావరి గట్టు గండి పడేముందు అక్కడ ఉన్న పి డబ్లు డి సూపర్‌వైజర్, లస్కరులు రాత్రిం బగళ్ళు ఎక్కడైతే వీక్‌గా ఉన్నదో అక్కడ ఇసుకబస్తాలు వేసి, ఆ గ్రామం లోని ప్రజలను కాపాడటం జరిగింది అటువంటి వారికి ప్రభుత్వం మంచి బహుమతి కూడ ఇవ్వటం అవసరమని నేను మనవి చేయుచున్నాను ఆ ప్రాంతంలో చేయవలసి నటువంటి ముఖ్యమైన పనులు గురించి మంత్రిగారికి మనవి చేస్తాను దుమ్ముగూడెం వద్ద ఒక పెద్ద గండి పడింది దుమ్ముగూడెము నకు ఇటు ప్రక్క అటు ప్రక్క గోదావరి గట్టు ఉంది మధ్య ఖాళీస్థలం ఉన్నది అది అట్లా ఉండకుండా 4 వ ఫర్లాంగు దగ్గర నుండి 6 వ ఫర్లాంగువరకు ఆ గట్టు పొడిగించవలసినదిగా కోరుతున్నాను పర్ణశాల దగ్గర ప్రతి ఏటా వచ్చే గోదావరి వరదలవల్ల, అక్కడ యీ గట్టు తెగిపోవటం జరుగుతున్నది దాని వల్ల అక్కడ ఉన్నటువంటి ప్రసిద్ధమైన దేవాలయానికి ప్రమాదము సంభ విస్తుందని నేను భావిస్తున్నాను అక్కడ రివెట్‌మెంట్ అవసరమని నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను భద్రాచలం ఏజన్సీ ప్రాంత గ్రామ ప్రజలు ప్రతి ఏటా యీ వరదలు రావటంవల్ల అనేక విధములైన నష్టములు పొంద ఉం జరుగుతున్నది అటువంటి నష్టాలు కలుగకుండా వాళ్ళకు వేరే ఇళ్ళ స్థలాలు చూపించి, ఉచితంగా కలప సప్లయి చేయించవలసి ఉంటుంది హరి జనులకు, గిరిజనులకు కాలనీలు కట్టి మంచినీటి సదుపాయాలు కలుగజేసి నట్లయితే, వాళ్లకు ఎక్కడ స్థలం చూపించినా వెళ్ళటానికి వారు వెనుకంజ వేయరని నేను అభిప్రాయ పడుతున్నాను ఈ వరదలు సాధారణంగా ప్రతి ఏటా వస్తున్నవి దానివల్ల అనేక గ్రామాలు నష్టపడుతున్నవి కాని అక్కడి ప్రజలకు ఏ విధంగా సహాయం చేయాలో ప్రజలను ఎలాగ రక్షించాలో అక్కడ ఉన్నటువంటి ప్రభుత్వ ఉద్యోగులకు తెలియక చాలా తికమక పరి స్థితిలో ఉంటున్నారు పోలీసు డిపార్టుమెంట్‌వారు "నాకు పవర్స్ లేవు" అని అంటే రెవెన్యూ డిపార్టుమెంటువారు "నాకు పవర్స్ లేవు" అని అంటున్నారు ఈ ఆలోచనతో వారు ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగ జేస్తున్నారు అటువంటి ఇబ్బంది జరుగకుండా ఉండుట కొరకు, అక్కడ జరపవలసిన పనులకు వీరు సహాయం చేయవలసిన అవసరం కల్పించేటట్లుగా ప్రభుత్వం ఒక G O ను పంపాలని కోరుతూ, విరమిస్తున్నాను

Sri B V Subba Reddi (Koilkuntla) Mr Speaker Sir, there are occasions in this House when perhaps to keep silence of mouth amounts not only to failure of duty but would even amount to gross neglect of duty And with that feeling, I am speaking to-day to bring to the notice of the Government, through you, Sir, the extent of damage caused on account of floods due to heavy rains in the first week of October in my taluk of Koilkuntla Sir, as a result of unprecedented heavy rains on 7th October, two tanks in Thimmanayanipeta village and one tank in the village of Hanumanthagundam were breached and as a result of the flood waters from these three tanks, as many as 5 villages have been affected, a number of lands have been washed away even beyond recognition and the standing crops on nearly about 1000 to 1500 acres have been completely washed away and three lives were lost and a number of houses in the villages of B. Tadpatri, B Uppalur and Hanumanthagundam have collapsed on account of water entering their houses In this connection, after visiting the area, I submitted a detailed report to the Government and the Hon Minister for Revenue has been pleased to acknowledge the same promptly, giving me an assurance that instructions have been given to the Collector to do all that is necessary and possible and that steps would be taken to give relief to the affected people of the locality. But the Collector to whom I have sent a report has so far not only not acknowledged the receipt of my report, but I do not know what action is being done I am sorry to observe that so far not much appreciable work has been done and no steps have been taken to provide relief to the affected ryots of these villages Most of the ryots whose lands have been affected, particularly in the village of Timmanayanipeta and B Tadpatri are very poor people who have absolutely no other lands except the lands which have been affected and most of them are in a very precarious condition, so that it is very necessary to provide immediate relief to these people Relief has to be provided not only in the shape of granting long term loans but in the shape of giving free aid for the purpose of reclamation of their lands by providing bulldozers free of cost and also to provide employment to

the people especially agricultural labour now left without employment So far, from the report which has been circulated, I find that excepting granting a sum of Rs 1500 towards construction of buildings of persons who have lost their houses, no other relief seems to have been provided The damage is about a million of rupees and unless immediate relief is rushed to the spot, people, I am afraid, will be in great difficulties

The second thing that I would like to bring to the notice of the Government is that for the two tanks which have been breached particularly the Timmanayanipeta tank where the damage is nearly to the extent of Rs 2 lakhs, unless steps are taken from even now on to close the breaches, it will not be possible to complete the repairs before the next cultivating season So I would only request the Government to see that at least from now on not only relief works are started to provide employment to the unemployed but even to undertake repairs to these breached tanks as soon as possible and at the same time see that long term loans are granted as early as possible Thank you Sir

శ్రీ ఎన్ కె లింగం (నందికోట్కూరు-రిజర్వుడు) అధ్యక్షా, 22-10-58 వ తేదీన ఉదయం 6 గంటలకు నందికోట్కూరు తాలూకాలోని సిద్ధాపురందగ్గర ఒక పెద్దచెఱువు తెగినది వెంటనే మంత్రులు శ్రీ సంజీవయ్యగారు, బ్రహ్మానందరెడ్డిగారు, కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ పిడతల రంగారెడ్డిగారు అక్కడకువచ్చి రైతాంగానికి అమోఘమైన సహాయం చేశారు శ్రీశైలం కొండలలో కురిసిన వర్షపునీరు ఆ చెఱువుకు వస్తుంది ఎప్పుడో శ్రీకృష్ణదేవరాయలవారి పరిపాలనాకాలంలో వారి సతీమణి ఆ చెఱువును త్రవ్వించినట్లు చరిత్ర చెబుతున్నది ఆ ఫిర్కాలో అటువంటి చెఱువులు ఇంకా ఎనిమిదిఉన్నాయి శ్రీ సంజీవయ్యగారు అక్కడకు వచ్చినప్పుడు ఆచెఱువులను వెంటనే మరమ్మతు చేయించాలని చెప్పారు. మళ్ళీ 4 వ తేదీన వెల్లెరామాపురంలో ఒక చెఱువుకు గండిపడినది ఆ 8 చెఱువులకు అనేక సంవత్సరాల నుంచి మరమ్మతులు చేయబడుటలేదు గండిపడుటకు 4 రోజులక్రితం ఆచెఱువు చాల అపాయస్థితిలోవుందని రెవిన్యూ డిపార్టుమెంటువారు P W D వారికి telegram పంపినట్లు రికార్డుమూలంగా తెలుస్తున్నది కాని, వారు అంతకుముందు రోజుననే "ఎలాంటి అపాయస్థితిలేదు" అని certificate ఇచ్చినట్లుకూడ తెలుస్తున్నది అక్కడ సుమారు 4, 5 వేల ఎకరములకు సరిపోయే వరినారు పాడైపోవడానికి సిద్ధపడినది కాని, ప్రభుత్వం వెంటనే oil engines ను పంపినారు వాటిని పంపడంవల్ల కొన్ని గ్రామా

లకు నీరు సప్లయిఅయినది ఆచెరువుతెగిన సమయంలో Revenue Divisional Officer గారు అక్కడకు camp వచ్చి 13 గ్రామాలలోని భూములు పాడైనట్లు ఒకరిపోర్టు తయారుచేశారు భూములను మరమ్మతు చేసుకోడానికి రైతాంగానికి కొంతసహాయం ఉచితంగా ఇస్తే బాగుంటుంది ఒక్కొక్క ఎకరానికి 1,000 రూపాయలు ఖర్చుచేసినా బాగుపడని భూములు కొన్ని ఉన్నాయి భూములు పాడైనరైతులకు ప్రభుత్వం వెంటనే సహాయం ఇవ్వాలి ఆ భూములు పాడైన 13 గ్రామాలలోనివారికి తక్కావిలోన్సు, ఎడ్లు, ఎరువులు కొనుక్కోడానికి డబ్బు ఎక్కువగా ఇవ్వాలని కోరుతున్నాను ఆ 8 చెఱువులుకూడ కొన్నివందల సంవత్సరాలక్రితం కట్టించబడినవి వరదరాజులప్రాజెక్టు నిర్మించినట్లయితే ఆచెఱువులలోనికివచ్చే నీటినంతటినీ ఆపగలుగుతుంది లేకపోతే ప్రతిసంవత్సరమూ ఒకటి రెండు చెఱువులు తెగడం ప్రభుత్వం రెండు మూడు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి, repairs చేయించడం జరిగితే ప్రభుత్వానికికూడా నష్టం డబ్బుఅంతా వ్యర్థం అవుతుంది ఈమధ్య మంత్రిగారు అక్కడి స్థలాలన్నింటినీ పరిశీలించారు 10 వేల పుట్ల ధాన్యంయిచ్చే 13 పల్లెలలోని భూములుపాడై నష్టం కలిగింది అందువలన యీ భూములకు నష్టపరిహారంక్రింద కొంత రెమిషన్ యిస్తే బాగుంటుందని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను

అక్కడి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారు ఇరవైరోజులు రాత్రనక పగలనక నీళ్ళను యింజన్లద్వారా సప్లయి చేసినారు కాని అక్కడ నీరు లేకపోవడంవలన కొన్ని పొలాలకు నీరు అందలేదు వంటపాడైన రైతాంగానికి ప్రభుత్వం ఏవిధంగానైనా కొంత సహాయంచేయడానికి పూనుకొనవలయునని కోరుతున్నాను ఈ ప్రాంతంలోని చెఱువులు తెగకుండుటకుగాను వెంటనే వరదరాజుల ప్రాజెక్టును ప్రారంభిస్తే బాగుంటుందని సూచిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను

శ్రీ పి సత్యనారాయణ (షేర్‌మహమ్మద్‌పురం) అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా చీపురుపల్లి తాలూకాలో అక్టోబరు 18 నుండి 23 తేదీలలో కురిసిన అధిక వర్షములవలన సంభవించిన నష్టములనుగురించి కొన్ని వివరాలు మీద్వారా మంత్రిగారికి తెలియజేయదలచుకున్నాను

వరదముంపువలన చీపురుపల్లి తాలూకాలోని సుమారు 80 గ్రామములు దెబ్బతిన్నవి సుమారు లక్షరూపాయిలవరకు నష్టము కలిగినదని ప్రభుత్వ అంచనా తెలియజేయుచున్నది నష్టపడిన 750 యిండ్లకు 614 ఇండ్లవారికి రిలీఫ్ కల్పించినట్లు లెక్కలలో యున్నది. ఇంకను పడిపోయిన ఇండ్లకుకూడ

ప్రభుత్వం తగు సహాయం చేస్తుందని ఆశిస్తున్నాను అధిక వర్షాలవల్లనూ, నాగావళి పొంగడంవల్లనూ ఆ ప్రాంతంలోని గ్రామాలు పట్లో కలిసిపోయినవి వాటన్నింటిని ముఖ్యమంత్రిగారు చూసివున్నారు వారు ఆ ప్రదేశమునకు వచ్చినపుడు మేము కొన్ని కారణాలవలన అక్కడ లేకపోయినాము నష్టపడిన ప్రాంతాలగురించి వారికి పూర్తిగా తెలుసు ఆ రెండు గ్రామాల ప్రజలు యివతల ప్రైవేట్ స్థలములలో అక్కడక్కడ కొన్ని యిళ్ళు వేసుకున్నారు ప్రస్తుతం వారికి యిళ్ళస్థలాలు దొరకక చాలా యిబ్బందులు పడుతున్నారు వారికి తగువైన యిళ్ళస్థలాల సౌకర్యం ప్రభుత్వం కల్పించవలసినదిగా కోరుతున్నాను

కింతల చానల్ వలన మా తాలూకాలో సుమారు 7, 8 వేల ఎకరాలకు నీరు సప్లయి అవుతుంది. దాని మొగ పంజరామ్‌వద్ద ఏటిలో దిబ్బపడివున్నది మేము ఎన్నిసార్లు కలెక్టరుగారివద్దకువెళ్ళి రెప్రజెంట్ చేసినప్పటికి దానికి సరియైన మరమ్మతులు జరగలేదు అది సక్రమంగా పనిచేస్తే ఆ ప్రాంతంలో రెండవ పంటపండడానికి చక్కని అవకాశముంది ఈ కరువు పరిస్థితిలో అది కొంత సహాయపడగలదు అందువలన యీ విషయాన్ని ప్రభుత్వ దృష్టిలోకి తీసుకోవలసినదిగా కోరుతున్నాను

నారాయణపురం ప్రాజెక్టుగురించి మేము ఇరిగేషన్ కమిటీలో చెప్పాము వచ్చే సంవత్సరం తీసుకుంటామని అప్పుడు చెప్పడం జరిగింది ఇంకను రెండు సంవత్సరాలవరకు నారాయణపురం ప్రాజెక్టు వచ్చేట్లు కనబడడం లేదు ఈ విధంగా ఆయాప్రాంతాలలోని కాల్వలకు మరమ్మతులు చేయకపోవడం వలన రైతులు బాధపడుతున్నారు ఆ కార్యక్రమము వెంటనే తీసుకునేందుకు ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను మా ప్రాంతంలో ఆర్ ఆర్ విలేజెస్ చాల వున్నాయి అవి చాలవరకు వరద దెబ్బతిన్నవి వాటికి శిస్తు రెమిషను యిప్పించవలసి ఉంటుంది ఆ రైతులు చాలా ఆందోళనపడుతున్నారు వారికి శిస్తు రెమిషన్ యిచ్చేందుకు, లోన్సు యిచ్చేందుకు తగు ఏర్పాట్లుచేయవలసిందిగా కోరుతున్నాను

బుడుమూరు గడ్డను విజయనగరం స్పెషల్ డివిజన్‌వారు పరిశీలించి రెండు సంవత్సరాలు అయింది దానిని త్వరలో పూర్తిచేస్తే సంవత్సరానికి ఎటువంటి లోటులేకుండా పంటలు సక్రమంగా పండడానికి అవకాశముంటుంది దానికి సంబంధించిన ఎస్టిమేట్సు అన్నీ పూర్తయి సూపరింటెండెంట్ ఇంజనీరుగారి ఆఫీసులో వున్నట్లు తెలుస్తున్నది దానికి 66 వేల రూపాయిలు ఎస్టిమేషను వేసినట్లు ప్లానింగ్ కమిటీలో ప్లానింగ్ ఆఫీసరుగారు చెప్పారు పని త్వరలో ప్రారంభించడానికి పూనుకోనవలసినదిగా కోరుతున్నాను

చీపురుపల్లి తాలూకా అంతా జమీందారీ ఏరియా ఈ తాలూకాలో కొన్ని పెద్ద చెరువులు వున్నవి వాటి మరమ్మతు విషయములో పి డబ్ల్యు డి వారు రెవెన్యూ డిపార్టుమెంటువారు మావికాదంటే మావికాదని అసలు మరమ్మతులు చేయడంలేదు ఇటువంటి తికమకలు లేకుండా వీటన్నింటిని ఒక డిపార్టుమెంటుకు అప్పగించి ఇరిగేషన్ పనులు సక్రమంగా వెంటనే జరిపించ వలసినదిగా కోరుతున్నాను

వరదవలన మునిగిపోయిన ప్రాంతాలలో లెక్కలు సేకరించేందుకు కొంతమంది గుమాస్తాలను పంపుతున్నారు వారి అంచనాలు సక్రమంగాలేవు 4 అణాలు, 5 అణాలు పంటలు పండినట్లు వేస్తున్నారు యీ ప్రాంతాలలో పంటలు పూర్తిగా పోయినవి అక్కడ యీ 4 అణాలు రెమిషన్ యిచ్చే ఏర్పాట్లు చేయవలసిందిగా కోరుతున్నాను ఈ విషయాలన్నీ ప్రభుత్వం తిరిగి యోచిస్తుందని ఆశిస్తూ, యీ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి అభినందనలు తెలుపుతూ యింతటితో విరమిస్తున్నాను

శ్రీ సి వి సూర్యనారాయణరాజు (ఎలమంచిలి) అధ్యక్షా, మా ఎదుట వుంచిన వరదదెబ్బతిన్న ప్రాంతాలకు సంబంధించిన లెక్కలలో విశాఖపట్నం జిల్లాలో మొట్టమొదట అక్టోబరు 19,22 తారీఖుల్లో వరదలొచ్చాయని వున్నది అది సరికాదు అక్టోబరు 7 వ తేదీ మొదలు 10 వ తేదీవరకు వచ్చాయి, అప్పుడు అనకాపల్లి తాలూకాలో శారదానది వలన మూడు నాలుగు గండ్లు పడ్డాయి దానివలన పంటలు చాలా దెబ్బతిన్నాయి ఆ గండ్లను పూడ్చ ప్రయత్నిస్తుండగనే రెండవసారి మరల వరదవచ్చినది ఈసారి మిగిలినచోట్ల కూడ గండ్లు పడినవి. ప్రభుత్వపు రిపోర్టు ప్రకారము అన్ని జిల్లాలలోకంటె విశాఖపట్నం జిల్లా వరదవలన చాల నష్టపడినది ఈ విషయ మును మేము మంత్రిగారికి మనవిచేశాము చోడవరం, అనకాపల్లి, ఎలమంచిలి తాలూకాలలోని ప్రభుత్వ ప్రాంతములలో ఫ్లడ్ బాంక్సు వున్నవి జమీందారీ ప్రాంతములలో మాత్రము ఫ్లడ్ బాంక్సు లేవు అక్కడ ఫ్లడ్ బాంకులు లేకపోవడం వలన ఆ ప్రాంతాలు వరదవలన విపరీతంగా దెబ్బతిన్నవి ఈ రిపోర్టు ప్రకారము ఖండి ఆనకట్ట మొదలు పైన 8 మైళ్ళవరకు కొత్తగా ఫ్లడ్ బాంకులు వేస్తాం అని, అందుకు ఎస్టిమేట్సు తయారయినవన్నారు వరహానది, శారదానది యీ రెండు నదులు యీ మూడు తాలూకాలను వరదలతో భీభత్సం చేసివేశాయి ఇందులో ముఖ్యంగా ఎలమంచిలి తాలూకా ఎక్కువగా దెబ్బతిన్నది

1923 వ సంవత్సరంలో వచ్చిన వరదలకు ముందు అనకాపల్లి తాలూకాలో డ్రైనేజి వాటరు అంతా వేరొక కాల్వగుండా సముద్రంలోకిపోయే

త్రొవ ఉండేది అది పూడి పోయినది దానిని మరల మరమ్మత్తు చేయలేము ఇప్పుడు కోడవరం, అనకాపల్లి తాలూకాలలోని డ్రైనేజి వాటరు అంతా ఎలమంచిలి తాలూకాలోని ఒక్క నదిగుండానే క్రిందికి పోవలసివస్తున్నది అయితే నర్సీపట్నం డ్రైనేజి వాటరు అంతా ఎలమంచిలి తాలూకాలోని వరహా నదిగుండా సముద్రంలోకి ప్రవేశిస్తున్నది ఈ రెండు నదులు ఒకచోటనే ప్రవేశిస్తున్నవి ఇటువంటి సమయములో ఏ నది ముందు వచ్చినప్పటికి రెండవనది పొంగి వరద గట్లను నాశనం చేస్తున్నవి ఉదాహరణకు 1949 వ సంవత్సరంలో గోయిగాయి ఆనకట్టవద్ద వరదలలో 16 అడుగులు మాత్రమే వచ్చినది ఇప్పుడు 14½ అడుగులు మాత్రమే వచ్చినది కాని అప్పటికంటె డామేజి ఎక్కువ చేసినది ఈ విషయం కూడా ఎంక్వయిరి చేయవలసియున్నది ఇంతకుముందు వచ్చిన వరదల్లో ఎప్పుడూ యింత నష్టం కలుగలేదు దీనికి కారణం రెండు నదులూ ఏకముఖాన్ని ప్రవేశించడముచేత రెండవనది పొంగి యీ విధముగా జరుగుతున్నది 1938 వ సంవత్సరానికి ముందు ఆ ప్రాంతములో ఒక సాల్టు ఫ్యాక్టరీవుండేది వారు అక్కడిడ్రైనేజి వాటరుపోయేందుకు ఎప్పుడూ క్లీన్ చేసి ఉంచేవారు దానిగుండా మహానది సముద్రములోకి ప్రవహించేది ఈ విధంగా వరదలురావడానికి నేను ఋంతకుముందే కారణం మనవిచేశాను

రిమిషన్ గురించి చెబుతూ "The Government also propose to sanction remission of land revenue in the areas where there has been a total failure of crop" అని ఒకమాట చెప్పారు దీనికి అక్కడి local officers తప్పు అర్థం తీస్తారేమోనని మాకు అనుమానంగా ఉంది Total failure కాదు రెండణాలలోపు పంట ఉన్నప్పటికీ రెమిషన్ ఇవ్వాలని ఇదివరకటి Government order లోనే ఉంది కాని మంత్రులు అక్కడకు వచ్చినప్పుడు నాలుగణాలవరకు ఆలోచిస్తామని మాతో చెప్పారు ఈరోజు report లో total failure of the crop అని ఉంది

శ్రీ కె వెంకటరావు నాలుగణాలపంట అని అక్కడ వ్రాసి ఉంది, కాబట్టి తప్పు అర్థం చెప్పడం ఎలా జరుగుతుంది ?

శ్రీ సి. వి. సూర్యనారాయణరాజు 1949 లో ఈ విధంగానే వరదలు వచ్చినపుడు, మా జిల్లాలో బాగా దెబ్బతిన్న గ్రామాలకు ఎనిమిదణాల పంట ఉన్నప్పటికీ half remission ఇచ్చిన పరిస్థితి ఉంది దానిని గురించి మంత్రిగారు బాగా ఆలోచించి మాకు సహాయం చేయాలని కోరుతున్నాను

విశాఖపట్టణం జిల్లాలో పదివేల ఇండ్లు పోయాయని report లో ఉంది మా అనుభవంలో కూడ అంతే నష్టపడ్డాయని తోస్తోంది అందులో 4,600 ఇండ్లకు మాత్రమే relief ఇచ్చారు పదిరూపాయలు శిస్తు కట్టే రైతులకే ఈ relief ఇవ్వాలని పాత rules లో ఉండటంచేత ఈ విధంగా జరిగింది ఇప్పుడు క్రొత్తగా వేసిన పన్నుల ప్రకారం ఏ 60 సెంట్లు భూమి ఉన్నప్పటికీ పది రూపాయిల శిస్తుకు పైనే దాటిపోయింది ఈనాడు ఒక వర్తకుడు కాని, వేరొకరు కాని వారికి రు 40,50 వేల ఆస్తి ఉన్నప్పటికీ, వారి ఇండ్లు పడి పోయి పన్ను కట్టలేదు కాబట్టి, వారికి రు. 30 లు ముట్టాయి ఒక రైతుకు 60సెంట్ల భూమిఉంటే, అతనికి ఏవిధమైనసహాయం జరగలేదు వానికి భూమి, ఇల్లు కూడా పోయాయి మంత్రిగారు అక్కడకువచ్చినపుడు ఈ విషయాలన్నీ చెప్పాము

ప్రభుత్వంవారి రోడ్లకు, చెరువులకు మరమ్మతులయితే జరుగుతున్నాయి. కాని జిల్లాబోర్డు రోడ్లు చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నాయి ఈ report ను బట్టి చూస్తే జిల్లాబోర్డు రోడ్లకే రెండులక్షల యాభై వేల రూపాయిల నష్టం వచ్చినట్లు కనిపిస్తోంది మేము అసెంబ్లీకి వచ్చేనాటికి వాటిని మరమ్మతు చేయ డానికి ఎవ్వరూ ప్రయత్నించినట్లు కనిపించలేదు బండ్లు, కార్లు పోవడానికి ఏదో ఇసుకవేసి పూడ్చారుకాని సరైన order లో పెట్టడానికి ఎవ్వరూ ప్రయ త్నించలేదు ప్రభుత్వంవారు జిల్లాబోర్డులకు ఋణం ఇస్తారో, లేక ఏమిచేస్తారో మాకు తెలియదు ఆ రోడ్లనుకూడ బాగుచేయించవలసిందిగా కోరుతున్నాను

మా ఎలమంచిలి తాలూకాలో శారద, సూఘ్మారుగడ్డ అని రెండు నదులున్నాయి మొన్నటి వరదలో కొన్ని గ్రామాలు మునిగిపోయాయి ఆ గ్రామాలకు పదిరోజులదాకా మేము వెళ్ళలేకపోయాము ఈ రెండు నదుల పైన వంతెనలు కట్టడానికి estimates తయారయి, sanction కూడ అయ్యాయి ఏ కారణంచేత పని ఇంకా ప్రారంభించలేదో తెలియదు కనీసం ఈ చిన్న వంతెనలను పూర్తిచేస్తే గ్రామాలకు వెళ్ళడానికి వీలు కలుగుతుంది డబ్బు మంజూరై సిద్ధంగా ఉన్నప్పటికీ ఈ వంతెనలు కట్టడానికి ఆలస్యం ఎందు కవుతోందో కారణం మాకు తెలియపరచాలని కోరుతున్నాను

శ్రీ ఎల్. లక్ష్మణదాసు (పాతపట్నం - జనరల్) అధ్యక్షా ! మొన్న వచ్చిన వరదలవల్ల శ్రీకాకుళం జిల్లాకు జరిగిన నష్టాన్నిగురించి రెవిన్యూ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు వచ్చి చూశారు. కాని ముఖ్యంగా ఆగష్టు 7, 8 తేదీలలోను, 19 నుంచి 22 వ తేదీలలోను, నవంబర్ 22 వ తేదీన పడిన వర్షాలవల్ల పంటలకు వచ్చిన నష్టం రు 4 లక్షలా ? లేక రు 40 లక్షలా అనేది

తెల్సుకోవాలి అక్కడ జరిగిన నష్టాన్ని రెవిన్యూమంత్రిగారు సమగ్రంగా చూశారు వాటిని report లో సమగ్రంగానే తెలియచేశారు ఎక్కడయినా కొంచెం హెచ్చుతగ్గు ఉండవచ్చు కాని, సమగ్రమైన report తయారుచేసి, అక్కడి పరిస్థితులను స్వయంగా చూసుకొన్నందుకు మంత్రిగారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను శ్రీకాకుళం జిల్లాలో సంవత్సరం పొడుగునా పడేవర్షం మూడురోజులలో పడటంవల్ల కేవలం నదులనుంచి వచ్చిన ప్రమాదాలే కాకుండా, చెరువులు, గుంటలుకూడా పొంగి పొలాలకు కూడా ఎంతోనష్టం వచ్చింది ఈ నష్టాన్ని ఈ report లో తెలియచేయకపోయినా, ప్రతిరైతూ కూడా కొద్దో, గొప్పో నష్టపోయాడని చెప్పడంలో ఏమాత్రం తప్పులేదని నేను భావిస్తున్నాను అక్కడి ఉద్యోగస్థులు కాని, ప్రభుత్వంకాని, వెంటనే తగు చర్యలు తీసుకొని సాధ్యమైనంత సహాయం చేశారని చెప్పక తప్పదు కాని ఇంకాముందు చేయవలసిన సహాయం చాలాఉంది ఇటువంటి కష్టాలు ఇకముందు మాత్రం రాకుండా తగిన కట్టుదిట్టాలు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను శ్రీకాకుళం జిల్లాలో వంశధార, నాగావళి, మహేంద్రతనయా అనే ముఖ్యమైన నదులున్నాయి మహేంద్ర తనయపైన మిలియకుంటవద్ద ఒక ఆనకట్ట కడితే, ఈనదివల్ల ప్రమాదం రాకుండా ఉండటానికి అవకాశం ఉంటుంది వంశధారపైన regulator ఒరిస్సాలో కట్టినాసరే లేక గొట్టవద్ద కట్టాలనే నిర్ణయం జరిగింది కాబట్టి అక్కడైనాసరే వెంటనే ప్రారంభించాలి నాగావళిపైన నందివాడవద్ద రెగ్యులేటర్ కట్టాలి ఈ విధంగా జరిగిననాడు ఈ నదులవల్ల చాలా వరకు ప్రమాదాలు తగ్గుతాయని నేను భావిస్తున్నాను ఈ capital works కు ఢిల్లీ ప్రభుత్వంకూడా డబ్బు ఇస్తుంది కేంద్ర ప్రభుత్వం ఇవ్వదని మంత్రిగారు చెప్పారు ఈ permanent works ను గురించి ప్రభుత్వం వేరుగా ఆలోచించాలి కాని, ఈ సంవత్సరం జరిగిన విపత్తులకూ, వీటికీ ముడిపెట్టరాదు ప్రభుత్వం చూపిన లెక్కలోలేని చెరువులనుకూడా వెంటనే మరమ్మతు చేయిస్తామని హామీ ఇస్తూ మంత్రిగారు తమ report లో తెలియచేసినందుకు వారికి ధన్యవాదాలర్పిస్తున్నాను అక్కడి ఉద్యోగస్థులుకూడా తగుచర్యలు తీసుకునేటట్లు చేయాలని మనవిచేస్తున్నాను క్రిందటిసారి మా దురదృష్టవశాత్తు మా జిల్లాలో నాలుగు తాలూకాలకు నష్టం వచ్చినప్పుడు, ముఖ్యమంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారు స్వయంగావచ్చి అక్కడి ప్రజలకు వెంటనే సహాయం చేయడానికి పూనుకున్నారు రూ 10 లక్షలు ఖర్చయినాసరే వెంటనే కరువుపనులు ప్రారంభించమని సంజీవరెడ్డిగారుచెప్పి, ఆ డబ్బు మంజూరు చేశారు కాని local గా ఉండే ఉద్యోగులు సరిగా పనిచేయలేక రూ 5 లక్షలు ఖర్చుపెట్టలేని పరిస్థితి ఏర్పడింది అటువంటి పరిస్థితి ఇప్పుడు జరుగకుండా చూడాలని కోరు

తున్నాను. మంత్రివర్గానికి మా జిల్లాపై ప్రత్యేకమైన అభిమానం ఉన్నదని మాకు తెలుసు శ్రీకాకుళం జిల్లాకు ఒకకోటి రూపాయలు ఖర్చుపెట్టి చిన్న projects కట్టించాలి ఈ విషయంలో ఎటువంటిఅభిప్రాయభేదాలు లేవు కానీ ముఖ్యంగా ఇటువంటికష్టకాలంలో రేపుచేయవలసిన పనులపట్ల ప్రత్యేకమైన శ్రద్ధవహించి, నెలకొకసారి మంత్రిగారు ఎవరైనావచ్చి, అక్కడ జరుగుతున్న పనులు, developments ఎప్పటికప్పుడు చూసుకొంటూఉంటే, పనులు వేగంగా జరుగుతాయి ఉద్యోగులుకూడా ఎక్కువ శ్రద్ధతీసుకొంటారని ఆశిస్తున్నాను

అధ్యక్షా, మీకు ఈ సందర్భంలో నాదొకమనవి శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలో భగవంతుడు మాకు ఎన్నో సదుపాయాలు కల్పించాడు చక్కటి నదులు, వాగులు ఉన్నాయి కాని దురదృష్టవశాత్తు దానిని సక్రమంగా వినియోగించుకోలేకపోవడంవల్ల, ఇటువంటి ప్రమాదాలకు గురి కావలసివస్తున్నది అందుచేత 40 లక్షల జనాభాకలిగిన ఈ రెండు జిల్లాలకు, ప్రత్యేకంగా ఒక డెవలెప్‌మెంటు బోర్డును స్థాపించినట్లయితే, ఈ రెండు జిల్లాల అభివృద్ధికి తోడ్పడుతుంది తద్వారా ఆంధ్రదేశానికి కావలసిన అన్ని వస్తువులుకూడ యివ్వగలుగుతామని మనవి చేస్తున్నాను మా రెండు జిల్లాలకు అటువంటి శక్తిసామర్థ్యాలు ఉన్నాయి మంచి భూములు, నీటివాగులు ఉన్నాయి. కాని సక్రమంగా వాటిని ఉపయోగించుకోవడంలేదు ఒక బోర్డును స్థాపించి, 3, 4 ఏండ్లలో ఆ రెండుజిల్లాలలో, సర్వతోముఖాభివృద్ధికి పూనుకోవాలని కోరుతున్నాను ముఖ్యంగా, వంశధార, నాగావళి నదులకు ముందుగా flood banks కట్టవలసి యున్నది పాతపట్టణం తాలూకాకు ఇంత నష్టం వచ్చింది అంటే, వంశధార పొంగుటవల్లనే అంత నష్టం రాలేదు వంశధారకు కడెం దగ్గర flood bank లేనందువల్ల ఆ నష్టం వచ్చింది. రెండు సంవత్సరాల నుంచి దానికోసం ప్రయత్నం చేస్తున్నాము టెక్నికల్ శాంక్షన్ యిచ్చి, 40, 50 వేలు ప్రభుత్వం యిచ్చింది ఒరిస్సా బోర్డరులో అది కట్టినట్లయితే ఇంతకంటే చవుకగా అవుతుందనే ఉద్దేశంతో ఇక్కడ ఇంజనీరింగు డిపార్టుమెంటువారు అక్కడ వారితో ఉత్తరప్రత్యుత్తరాలు సాగిస్తున్నారు దానితో కట్టవలసిన పని ఆగిపోయింది ఈ సంవత్సరం ఆ flood bank లేకనే అక్కడ రెండువేల ఎకరాల భూమి సర్వనాశనం అయిపోయింది దానికి ప్రభుత్వం కూడ అంగీకరించింది ఆ flood bank ఎప్పుడో జమీందార్ల కాలంలో కట్టినది అది ఎంత త్వరలో కడితే అంతమంచిది అదేవిధముగా గార, కళింగపట్టణం దగ్గర, వంశధారవల్ల అనేక ప్రమాదాలు వస్తున్నాయి. వాటిని రెవిన్యూ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు చూచారు అక్కడ కట్టడానికి ఆర్డర్లు యిచ్చారు వాటిని వెంటనే నిర్మించడానికి పూనుకొంటారని ఆశిస్తున్నాను

అసలు ఈ flood banks కు సంబంధించినంతవరకు ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరునో, లేక సూపరింటెండెంటు ఇంజనీరునో వేసి, ఏ విధంగా ఎక్కడెక్కడ కట్టాలనేది పరిశీలించి ఒక పథకాన్ని తయారుచేసి, ఆ ప్రకారం యీ కార్యక్రమాన్ని జరిపించవలసినదిగా కోరుచున్నాను

అధ్యక్షా ! ఈ శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలో ఉన్నకరువుపై ప్రభుత్వం వెంటనే యుద్ధం ప్రకటించి, అందుకు కావలసిన చర్యలు వెంటనే తీసుకోవాలని తమద్వారా కోరుతూ యింతటితో విరమిస్తున్నాను

*శ్రీ కె కోటిరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) అధ్యక్షా! ఈవరదలవల్ల బాధపడిన జిల్లాలలో మాకడపజిల్లాకూడా ఒకటి నష్టాన్నిబట్టిచూస్తే కడపజిల్లా నాల్గవ స్థానాన్ని ఆక్రమించినది అసలు వర్షాలులేనటువంటి రాయలసీమలో, వరదల వల్ల యింతనష్టం వచ్చింది అంటే నిజంగా ఆశ్చర్యకరమైన విషయమే! మేమంతా 7 వ తేదీన కడపకు 30 మైళ్ళదూరాన పాదయాత్రలో ఉన్నాము అక్కడ ఏదోకొంతవర్షం పడింది కాని మేము అనుకొన్న ప్రోగ్రాంప్రకారం మిగతా గ్రామాలకు వెళ్ళలేకపోయాము కడపకు ఇంత ప్రమాదం సంభవించినట్లు అప్పటికి మాకుతెలియదు పెన్నబ్రిడ్జిదాటి ఒకమైలు వచ్చునప్పటికి పల్లపు భూములంతా నీటితో నిండిఉన్నవి కడప వచ్చిచూచేసరికి పెద్దప్రమాదం సంభవించినది బుగ్గేరునీరుఅంతా కడపలో వచ్చిపడింది అనేకఇండ్లు కూలిపోయాయి, కలెక్టరుగారు, మ్యునిసిపల్ ఛైర్‌మన్‌గారు సమయానికి ప్రజలకు సహాయంచేశారు. తరువాత రిలీఫ్‌కమిటీలువేసి కొంత ద్రవ్యం వసూలుచేసి సహాయపడ్డారు. ముఖ్యంగా రాయచోటి తాలూకాలో తడికోట అనే గ్రామము ఉన్నది ఆగ్రామానికి రెండుప్రక్కల రెండుకొండలు ఉన్నాయి. ఆకొండలప్రక్కన ప్రవహించే ఏరు బొంగడంవల్ల ఆ భూములకు విపరీతమైననష్టం కల్గినది ఈరోజుకుకూడ ఆ ఊరుపోవాలంటే సాధ్యం కాకుండా ఉన్నది రోడ్డు ఏమీలేదు జీపుపోవాలంటే చాల కష్టంగాపోతుంది బండ్లు అసలేపోవడంలేదు ముఖ్యంగా, ఆగ్రామానికి రోడ్డువిషయం ప్రభుత్వం ఆలోచించి, ప్రత్యేకమైన గ్రాంట్లద్వారానైన దానినిర్మాణమునకు పూనుకోవాలని కోరుతున్నాను లేకపోయినట్లయితే ఆ ఊరుకుపోవడం అనేది కష్టము ఉద్యోగస్థులు ఎవరు పోలేకుండాఉన్నారు రిమిషన్ యిచ్చేవిషయం ఎలాగైన ఉన్నదే! శ్రీకాకుళం, విశాఖజిల్లాలలోని మెట్టప్రాంతాలలో పంటలు పాడైనచోట్ల రిమిషన్ యివ్వడానికి ఒకస్కీము తయారుచేసి ప్రభుత్వానికి పంపారు అదేవిధముగా కడపజిల్లాలో, తరిభూములకే కాకుండా కుష్కీ భూములకుకూడ కొంత నష్టంవచ్చినది ఆ భూములకుకూడ రిమిషన్ యిచ్చేటట్లు కలెక్టర్లకు సూచించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఇంత

వరకు యిచ్చిన relief తాత్కాలికంగా యిచ్చిన relief అయినా అది సకాలం లోనే అందినది అందుకు మేము కృతజ్ఞులము మంత్రి తిమ్మారెడ్డిగారుకూడ వరదరోజులలో కొన్ని ముఖ్యమైన ప్రాంతాలకువచ్చి చూచారు ముఖ్యంగా చాలా భూములలో ఇసుక హెచ్చుగా చేరిపోయినది ఆఇసుక తీయాలంటే, నాఉద్దేశ్యంలో ఒక్క బుల్ డ్రోజర్స్ బాగా పనికివస్తాయి వాటి సహాయంతో ఆఇసుక తీయించడానికి పూనుకోవాలి కలెక్టరుగారుకూడ నాఅభిప్రాయంతో అంగీకరించారు ఈసందర్భంలో నష్టపడినవారికి ప్రభుత్వం అప్పులుగాను, గ్రాంట్లుగాను యివ్వడం అంటూకద్దు అప్పులుగా యిచ్చినప్పటికికూడ తిరిగి యిచ్చేపద్ధతిలో రైతులులేరు అందుచేత కొంత గ్రాంట్లుగాను, మరికొంత వడ్డీలేకుండా అప్పులుగాను యివ్వవలెనని కోరుతున్నాను.

సంకటపల్లి అనేగ్రామం ఉన్నది ఆగ్రామంలో చిన్నపరుపొంగి ప్రవహించి భూములుఅన్నీ పాడైపోయాయి. దానికి ఉన్న flood bank పాడైపోయింది బహుళ ఈసమాచారం ప్రభుత్వానికి వచ్చేవుంటుంది అక్కడ ప్రజలు flood bank ఏర్పాటు చేయవలసినదిగా దరఖాస్తు పెట్టుకొన్నారు దానిని కట్టించవలసినదిగా కోరుతున్నాను ప్రస్తుత రూల్సుప్రకారం ఇండ్లు పడిపోయినవారికి 30 రూ లు మించకుండా యిస్తున్నారు ఆ 30రూ లు అన్నది ఎప్పుడోచేసిన నిర్ణయం ఇప్పుడు ప్రతివస్తువు చాలా పెరిగిపోయింది 30 రూ లు చాలదు, కాబట్టి దానిని హెచ్చుచేయవలసినదిగా కోరుతున్నాను

శ్రీ కె వెంకట్రావు ఇదివరలో 20 రూ లే ఉండేది మనం వచ్చిన తరువాతే 30 రూ లు చేశాము

శ్రీ కె కోటిరెడ్డి ఆ 30 రూపాయిల్నికూడ ఎక్కువచేయాలని కోరుతున్నాను ఇంకా చెప్పేవిషయాలు చాల ఉన్నాయి టైము లేనందున సెలవు తీసుకొంటున్నాను

* శ్రీ పి సత్యనారాయణ (సామర్లకోట) అధ్యక్షా, గోదావరి, కృష్ణా నదులకు ఆనకట్టలుకట్టి డెల్టా నిర్మాణానికి కారకులైన కాటన్‌దొరగారు drainage కు సంబంధించిన ప్లాన్ ఏమీ తయారుచేయలేదు అప్పటినుంచి ఇంత వరకు, 108 సంవత్సరాలైనా, దీనినిగురించి ఒకసమగ్రమైన ప్లాన్ లేకపోవడం వల్ల తరుచుగా ఈరకమైన ఈతిబాధలకు లోనుకావలసివస్తోంది సుమారు 25 సంవత్సరాలనుంచి మన ప్రాంతంలో వర్షాలు జోరుగా కురుస్తున్నాయని అందుకు సంబంధించిన శాస్త్రజ్ఞులు చెబుతున్నారు ఈ విషయాలను మనస్సులో పెట్టుకొని, జిల్లావారీగా జరుగవలసిన drainage కార్యక్రమాలను గురించి లిస్టులను తయారుచేసి ఒక phased programme ను నిర్ణయిస్తేతప్ప వ్యవసాయం

లాభదాయకంగా ఉండేటట్లు కాని, ప్రమాదంనుంచి రక్షించ బడేటట్లు కాని, మనరాష్ట్రంలో చేసుకోవడం కష్టం అయితే డెల్టాలేని ప్రాంతాలలో కూడా వరదలవల్ల నష్టం జరిగింది అక్కడ ఒకేకాలువ వ్యవసాయానికి అవసరమైన తరుణంలో నీరురావడానికి, నీరు అవసరం లేనప్పుడు drainageకి ఉపయోగపడేటట్లు ఉంటున్నది ఈరకమైన double purpose canals చాలా ఎక్కువగా ఉన్నాయి Rotation పద్ధతిలో కనీసం ఏ మూడు సంవత్సరాలకో ఒకసారి అయినా ఈ కాలువలలో silt తీసే కార్యక్రమం ప్రభుత్వం తీసుకోనక పోతే silt పేరుకుపోయి నీరు రాపడంతోనే drain కాక గ్రామాన్ని, పంటను ముంచివేయడం జరుగుతుంది అందుచేత silt removal కార్యక్రమం చాలా శ్రద్ధగా తిసుకుని దానికి ఒక rotation ఏర్పరచి, ప్రదేశంయొక్క అవసరాన్ని బట్టి కొన్నిచోట్ల ఒకసంవత్సరానికి కొన్నిచోట్ల రెండు సంవత్సరాలకు కొన్ని, మూడు సంవత్సరాలకు ఈవిధంగా అమలు చేయవలసి ఉంటుంది లేకపోతే ప్రమాదాలనుంచి తప్పించుకోవడం కష్టం నీటిని తీసుకువెళ్లడానికి కాలవలను త్రవ్వించడానికి ఎక్కువ ఖర్చు అవుతుంది కాని drainage ఏర్పాటుకు ఎక్కువ ఖర్చుకాదు దీనికి ప్రభుత్వం ఎక్కువగా జంకవలసిన అవసరం లేదు వందల మైళ్లకొద్దీ కాలువలను త్రవ్వనవసరంలేదు ఏస్థానానికాస్థానం లోనే drain ను విడిచిపెట్టడానికి తగిన వనరులు ఏర్పడుతాయి ఇటీవల betterment tax మొదలైన అవకాశాలు మనచేతులలోనికి వచ్చాయి కాబట్టి అమలు చేయడం అంతకష్టంకాదు ఎక్కడెక్కడ ఇరిగేషన్ వనరులు అవసరమో ఒక perspective list తయారుచేసి మొన్ననే పంచిపెట్టారు అల్లే drainage విషయంలోకూడా ఏజిల్లాకు ఏవి అవసరమో పరిశీలించి ఒక లిస్టు తయారుచేస్తే దానిని అయిదారు సంవత్సరాలలో అమలుచేసి రాష్ట్రాన్ని బాగుపరుచుకోగలమని మనవి చేస్తున్నాను వెంకటరావుగారు ఇచ్చిన స్టేటుమెంటు మూడవ పేజీలో కోరంగి ప్రాజెక్టు inundate అయిపోయిందని నీలపల్లి, జార్జిపేట, పోలేకుర్రు, మల్లవరం మొదలైన గ్రామాలు మునిగిపోయాయని చెబుతూ breaches ఉంటే బాగుచేయించాలనే ధోరణిలో ఉన్నట్లు చెప్పారు ఆ ప్రాజెక్టుకు సంబంధించినంతవరకు design చేయడంలోనే పెద్ద పొరపాట్లున్నాయని కొంత authority తోనే technical people సలహా తీసుకునే మనవి చేస్తున్నాను దానిని 15 సంవత్సరాల average rainfall మాత్రమే లెక్కలోనికి తీసుకొని కట్టినట్లు ఇటీవల 20, 25 సంవత్సరాల average ని తీసుకోనడం రివాజుగా నున్నట్లు, ఆ రివాజుకు వ్యతిరేకంగా చేయడంవల్ల దెబ్బతగులుతోందని మొత్తంగట్టు అంత కూడా ఎత్తుచేస్తేనే కాని ఆ ప్రమాదం నుంచి బైట పడడం కష్టం అని లేకపోతే తరుచుగా ఆ రకమైన ఇబ్బందులకు గురికావలసి ఉంటుందని చెబుతున్నాను Technical people చేత

ఈ విషయాన్ని reinvestigate చేసే ఏర్పాట్లు చేయించాలని కోరుతున్నాను మా నియోజకవర్గంలో పిఠాపురం తాలూకాలో రవణక్కపేట అనే గ్రామం ఉన్నది చక్కటి భూమి, 20 బస్తాల వరకు ఎకరానికి పండే భూమి అయినా కౌలుదారుకు ఇస్తే ఎకరానికి 5 బస్తాలైనా ఇవ్వని స్థితి అక్కడ ఉన్నది దీనికి కారణం ఏమిటంటే రెండు డు సంవత్సరాల కొకసారి గ్రామం అంతా island మాదిరి అయిపోయి చుట్టూ నీటితో మునిగిపోతుంది దానికి సమీపంలోనే 1½ మైళ్ళలో ఏలేరు కాలువకు సంబంధించినది ఒకటి, మూడు మైళ్ళలో తుని నుంచి వచ్చే వాగు ఒకటి, రెండూ ఒకానొకచోట కలిసి merge అయి గ్రామాన్ని భూములను ముంచివేస్తున్నాయి మొత్తం 1000 ఎకరాలకు ఈ ప్రమాదం జరుగుతున్నది 20, 30 వేల రూపాయల ఖర్చుతోనే పని సులభంగా జరిగి ప్రమాదం నుంచి బైట పడవచ్చును దీనిని గురించి శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను పండూరు అని ఒక గ్రామం ఉన్నది ఇంతకు పూర్వమే ఒక చీటీ పంపినాను పొరపాటున సంతకం చేయకుండా పంపాను ఎవరు వ్రాసినదీ మంత్రిగారికి తెలియదేమో!

శ్రీ కె వెంకట్రావు అక్షరాలనుబట్టి తెలుసుకునే శక్తి ఉన్నది

శ్రీ పి సత్యనారాయణ పెద్దాపురానికి సంబంధించినది కాకినాడ డెల్టాకు సంబంధించినదికాదు రెండువేల ఎకరాలకు 5000 మంది ప్రజలకు సంబంధించిన వ్యవహారం అక్టోబరు నెలలో 2000 మందిని evacuate చేసి రెండురోజులు investigate చేసి రాత్రి 1500 మంది armed Police ను తెచ్చి దిగువ గ్రామాలవారు అభ్యంతర పెడుతున్నా వినక, నాలుగుమైళ్ళు ఇంజనీరు, డిప్యూటీ కలెక్టరు మొదలైనవారు మోకాలిలోతు నీళ్ళలో నడిచి గట్టు తెగ గొట్టవలసి వచ్చింది ఇంతాచేస్తే 2000 ఎకరాలకు సంబంధించిన వ్యవహారం నేను శాసనసభ్యునిగా అయిన 3½ సంవత్సరాలనుంచి ఎన్నో రీముల కాగితాలు ఖర్చు అయినాయి ఆ గ్రామస్థులకుకాని నాకుకాని సుమారు 1000 రూపాయల వరకు ఖర్చై ఉంటాయి ఏదో రిమార్కు వ్రాయడం, పైనుంచి క్రిందకు పంపడంతప్ప పనిమాత్రం జరగదు వచ్చే నష్టం పెద్దది చేయవలసిన మరమ్మతు చిన్నది P W D డిపార్టుమెంటువారు శ్రద్ధగాను బాధ్యతగాను ప్రవర్తించక పోవడంవల్ల ఈ రకమైన నష్టానికి మనం గురికావలసి వస్తున్నది.

***Sri T Veeraraghavulu** (*Kovvuru—Reserved*) Mr Speaker, Sir, the havoc caused by the unprecedented floods in the recent months can be better imagined than described In this connection, Sir, I do not propose to go into the details and give a catalogue of local grievances, but would merely like to make one

or two submissions of a general nature, which are of fundamental character

The subject of controlling floods should be looked upon not in the time-honoured age-old fashion, but in a more scientific way There were days when we thought of floods as if they were acts due to the caprice of nature and there were days when we were led to belive that agriculture should be treated as a gamble with the monsoon, but to-day, in the 20th century, we have got to take a more scientific view of things and try to control floods and things of that sort. I am quite sure, Sir, that so far as the Government is concerned, they have done well as far as the remedial measures go It is true that they have rushed to the places where the people were in distress and have done all that could be done and that was possible It is, however, not enough for us to consider this problem as and when it occurs. We should be in a position to see that floods could also be controlled Floods could also be ruled out just as wars could be ruled out In this context, we have to see that the skill of the Engineers is harnessed and a proper solution found. I would like to mention one or two things in this regard.

If we can think of floods in the same way as fire accidents as not mere acts due to factors beyond human control, but due to causes which can be controlled, we can think of schemes to cover the risks caused by floods We can think of crop insurance. We can organise them on co-operative basis. We can think of Insurance Companies to undertake the risk caused by floods The relief given by the Government, however much it may be, will be of very little avail to the persons concerned. Therefore, my submission is that we should try to take a more rational and more scientific view of things and try to control floods rather than come forward with mere remedies after an event has taken place The Government, I therefore recommend, should take a more scientific view and try to prevent the floods and minimise the loss and inconvenience caused to the country and the people at large

Thank you, Sir

*శ్రీ కె పున్నయ్య(చీపురుపల్లి-రిజర్వుడ్) అధ్యక్షా, ఇటీవల శ్రీకాకుళం జిల్లాలో వచ్చిన వరదలవల్ల కలిగిన నష్టము మంత్రులువచ్చి చూచారు అక్కడి ప్రజలు చెప్పిన అభిప్రాయాలు అతిశయోక్తులు కాదని అంగీకరించారు శ్రీ వెంకటరావుగారు అక్కడకు వచ్చినపుడు ఆ జిల్లాలోని M L A ల నందరిని సమావేశపరచి తగు సలహాలను సూచనలను తీసుకొని, ఉచితరీతిని సహాయము చేస్తామని చెప్పారు వారు అక్కడకువచ్చిన తరువాతనే నష్టపడిన వారికి 30 రూ॥లు, 40 రూ॥లు ఇవ్వడమనేది జరిగింది అంతవరకు అక్కడవున్న స్థానికాధికారులు ఏమీ శ్రద్ధతీసుకొనలేదని వారికి చెప్పడం జరిగింది ఇప్పుడుకూడ చెప్పక తప్పదు ప్రక్కనున్న విశాఖపట్టణం జిల్లాలోని కలెక్టరు తగిన సహాయము చేశారు శ్రీకాకుళం కలెక్టరు ఏమాత్రము శ్రద్ధతీసుకొనలేదని చెప్పక తప్పదు ఆయాజిల్లాలలోని కలెక్టర్లు తగుశ్రద్ధ తీసుకొన్నారని మిత్రులు చాల మంది చెప్పారు కాని మా జిల్లాలోని అధికారులు ఏమాత్రము శ్రద్ధతీసుకొననందుకు విచారపడుతున్నాము. వరదనీరు శ్రీకాకుళం జిల్లాలో 8,9 అడుగుల గుల వరకు వచ్చింది తహశీలుదారుకు, R D O కు స్వయముగా చెప్పినప్పటికి కూడ మేము ఏమిచేస్తాము, మీరే ఎక్కడైనా తలదాచుకొనండి, మేము ఇచ్చు గంజినీళ్ళు త్రాగివుండండి, అంతకంటే మేము ఇంక ఏమీ చెయ్యలేము అని చెప్పారు Minor Irrigation విషయములో తగిన శ్రద్ధతీసుకొన్నందుకు చాల సంతోషము పాతపట్నం, పాలకొండ, బొబ్బిలి, చీపురుపల్లి, సాలూరు, శ్రీకాకుళం తాలూకాలకు remission ఇప్పించాలని చాలమంది సభ్యుల అభిప్రాయము

As a result of severe damage caused to crops in Visakhapatnam and Srikakulam districts, orders are being issued to postpone the collection of land revenue and loans

పన్నులు వసూళ్ళు postpone చేస్తున్నారు కాని remission ఇచ్చు ఉద్దేశములో లేరని చెప్పకతప్పదు అక్కడే శ్రీ వెంకటరావుగారు ఈ క్రింది విధముగా చెప్పివున్నారు

The Government also propose to sanction remission of land revenue in areas where there has been total failure of crop and for this purpose the Collectors of Visakhapatnam and Srikakulam districts have been requested to see that intensive azmoish of crop is carried from now onwards

4 అణాలలోపు పంటఅని రుజువయితే remission ఇవ్వడము జరుగుతోంది. కాని అంతవరకు postponement of collections అన్నారు వచ్చేసంవత్సరం

విధిగా double responsibility hold చేయవలసివుంటుంది ఈ విషయము మంత్రిగారు తమ దృష్టిలో వుంచుకొని liberal గా అజమాయిషీ చేయాలని కోరుతున్నాను కాని వారి అభిప్రాయము కూడ అదే కావచ్చును కాని స్థానికాధికారులు intensive అంటే చాల ఖచ్చితముగా అజమాయిషీచేయాలని అభిప్రాయపడి 4 అణాలు, 2 అణాలు పంట వున్నదానిని 7 అణాలు పంటగా లెక్కవేసి చెప్పడానికి అవకాశంవుంది అందుచే స్థానికముగావున్న M L A లను కూడ ఫిర్కావారీగా ఈ అజమాయిషీచేసే సందర్భంలో వారి సలహాలను కూడ తీసుకోవాలని మనవిచేస్తున్నాను. తాలూకావారీగా రిపోర్టులు వారికి కూడ అందు ఏర్పాట్లు చేయవలయును అవసరమయితే ఏదయినా modifications, alterations చేయడానికి వీలవుతుంది ఈసదుపాయము కల్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను

* శ్రీ బి ఎల్లారెడ్డి (బుగ్గారం) అధ్యక్షా, ఈ వరదలవల్ల నష్టాలు చాల ప్రాంతములలో జరిగినవి చాలమంది సభ్యులు చెప్పినట్లు report లో వివరముగా వుంది నా నియోజకవర్గములో కూడ కొన్ని గ్రామాలు ఈ వరదలపాలు అయినవి ధర్మపురి పట్టణము ముఖ్యముగా ఈ వరదలకు గురి అయినది అక్కడ దాదాపు 200 ఇండ్లు కూలిపోయినవి చాల నష్టము కలిగినది కరీమ్‌నగర్ జిల్లాలోని మంతెన పట్టణములో కూడ 250 ఇండ్లు కూలిపోయినవి మంతెనకు రాకపోకల సౌకర్యములు వుండుటచే కొంత సహాయము సకాలములో చేయడానికి వీలు కలిగిందికాని ధర్మపురికి రాకపోకల సౌకర్యములు లేకపోవుటచే సహాయము సకాలములో అందక బాధ పడవలసివచ్చింది ప్రజలు వరదలపాలు అయినారని రెండు రోజులవరకుకాని తెలియలేదు వర్షాకాలములో కురిసిన వర్షాలవల్ల రోడ్లు పాడైపోవడము, పంటపోవడము చాల నష్టము కలుగుతూవుంటుంది వారికి తగిన సహాయము లభించలేదని మొత్తముమీద చెప్పవలసివస్తుంది

అధిక వర్షాలవల్ల వాళ్ళ ఇళ్ళు అన్నీ కూలిపోయిన సమయములో సహాయముకోసం రావడానికి ఆ ప్రదేశమునుంచి రాకపోకలు తెగిపోవడంవల్ల అవకాశమే లేకపోయింది. వాళ్ళ పరిస్థితి చూస్తే చాలా బాధాకరముగ కనబడింది. ఆ ప్రజలకు సహాయము కొరకు P W D మంత్రిగారిని పదే పదే కోరడము జరిగింది వాళ్ళకు రాకపోకలు తెగిపోవడము వల్ల వాళ్ళ పరిస్థితి కనుక్కోటానికే అవకాశము లేకపోయింది వాళ్ళకు ప్రస్తుతము ఒక రోడ్డు అవసరము గనుక వెంటనే వేయించవలసిందిగా కోరుతున్నాను వర్షాల వల్ల వాళ్ళ గ్రామము చుట్టు బురద, నీళ్ళమయమైపోయినది ఊరు విడిచి

బైటకు రావటానికే వీలులేని పరిస్థితి ఏర్పడింది ఆ రోడ్డుకు యిదివరకు 18 లక్షలు శాంక్షను అయిందని విన్నాను కనీసము ఒకటి రెండు లక్షలైనను ఖర్చుచేసే అవకాశము ఉన్నదని అన్నారు శాంక్షను మాత్రము అయింది కాని, రోడ్డు నిర్మాణము జరుగలేదు ఈ ద్వితీయ ప్రణాళిక కాలములో అది పూర్తికాకపోతే, ఇక తృతీయ పంచవర్ష ప్రణాళిక వరకు వేచిఉండాలనిఅంటే, దాదాపు 7, 8 సంవత్సరాలు కూడ పట్టవచ్చు ఆ విధముగ బాధలు పడే వారు యింకా 7, 8 సంవత్సరముల వరకు ఆగాలంటే, అది చాలా కష్టతరమైన విషయము వారిని ఇంకా ఎక్కువ బాధలు పడమని చెప్పినట్లే అందువల్ల వారికి రోడ్డు వెంటనే ఏర్పాటుచేయమని మంత్రిగారిని కోరుతున్నాను ఇదిగాక ధర్మపురినుంచి రాయపూరు రోడ్డు ఒకటి పూర్తి కావలసి ఉన్నది ఆ స్కీము శాంక్షను అయినదని చెబుతున్నారు దీనివల్ల మరొక సమస్య కూడ ఉద్భవిస్తున్నది గోదావరి నది ఒడ్డున ఉన్న ఇళ్ళు సుమారు ఒక నూరు ఇళ్ళ దాకా కూలిపోయినవి వాళ్ళకు చాలా నష్టము కలిగింది ఆ గ్రామము పల్లపు ప్రదేశములో ఉన్నందున వర్షపు నీరు బైటికి పోకుండా ఊరు చుట్టూ నిలిచి ఉన్నది మరల వాళ్ళ ఇళ్లు అదే ప్రదేశములో కట్టుకునేటట్లయితే ప్రతి సంవత్సరము ఇదేమాదిరి ఇబ్బందిపడడము జరుగుతుంది. వేరేప్రదేశములో కట్టుకోవాలంటే ఎక్కడ కట్టుకుంటారు? మునిసిపాలిటీ వారికి చెబితే, వారు శ్రద్ధ తీసుకోవడములేదు "మేమేమి చేయగలము?" అని అంటున్నారు ఎక్కడైనా భూములు ఉన్నవని చెబితే అవి అన్నీ పట్టా భూములు పట్టాలు రద్దుచేయవలసి ఉంటుంది అది చేయాలంటే, చాలా టైము పట్టుతుంది అటుతరువాత **acquisition proceedings** జరపాలి అది అంతా జరిగి స్వాధీనము చేసుకోటానికి చాలా టైము పట్టుతుందని అంటారు వాళ్ళు టెంపొరరీగా ఎక్కడైనా అద్దెయిళ్ళలో ఉందామని అనుకున్నా, అద్దెకు ఇళ్ళులేనిప్రదేశము దీనివల్ల వారు నిలవ నీడకూడ లేని పరిస్థితిలో ఉండవలసివస్తుంది వేరే ఎక్కడైనా ఎత్తు ప్రదేశము ఉన్నదని చూపించి వాళ్ళు అక్కడ ఇళ్ళు కట్టుకోవటానికి చూస్తున్నారని ఉద్యోగస్థులకు చెబితే, "మమ్ములను ఏమి చేయమంటారు? చట్టములు అడ్డము వస్తున్నవి" అని అంటున్నారు ప్రభుత్వం ఈ విషయములో తగు శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను ఇదిగాక ఇంకొక ఇబ్బంది కూడ కనబడుతున్నది ఒకవేళ ఎక్కడైనా ఒక ప్రదేశము ఉన్నదని చెప్పి దానిని ఉద్యోగస్థుల దృష్టికి తెస్తే కూడా ప్రయోజనము కనబడడములేదు **Social Welfare Department** వారి రిపోర్టులో ఈ విషయము వ్రాయబడింది స్థలము ఎక్కడైనా దొరికినప్పుడు దానిని **acquire** చేయాలన్నప్పుడు రివిన్యూ డిపార్టుమెంటు, **Social Welfare Department** ఈ రెండున్నూ దీనికి ముందు చర్య తీసుకోవలెనని ఉన్నది. కాని వారని వీరు, వీరని వారు ఒకరిమీద ఒకరు నెట్టుకొని

కాలయాపన జరుపుతున్నారు కాబట్టి యీ యిళ్ళసమస్య తక్షణకర్తవ్యముగ తీసుకుని వెంటనే చర్య తీసుకోవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ పి కోదండరామయ్య. (పోలవరం) అధ్యక్షా, గోదావరినదికి వరద వచ్చి నందువల్ల ప్రజలను నష్టపడిన వాళ్లలో నేను ఒకడిని ఈ విషయమును గురించి ప్రభుత్వ మువారు తయారుచేసిన రిపోర్టు కేవలము కలగాపులగముగ ఉన్నదని అనుకుంటున్నాను గోదావరినది వరదలు ఇతరనది వరదలతో కలిపి, వాటికి నివారణోపాయములు ఆలోచిస్తాననడం సమంజసముగ లేదు ప్రభుత్వము ముందు దేనికి సత్వర చర్యలు తీసుకోవాలి అనేది గుర్తించినట్లు కన్పించదు ఈ సంగతిని గురించి వింటూంటే, ఒక సామెత జ్ఞాపకము వస్తున్నది "దినమూ చచ్చేవాడికి ఏడ్చేవాడు ఎవడు" అన్నట్లుగా కన్పిస్తున్నది అంటే మాకు ప్రతి సంవత్సరము కూడ వరదలు వస్తూంటున్న సంగతి ప్రభుత్వానికి తెలుసు ఎక్కడో, ఎప్పుడో వర్షాలు కురిసి ఇళ్లు పోయినవి అని అంటే దానికి వెంటనే ప్రభుత్వం సహాయము చేస్తామని చెప్పడం చూస్తే, నాకు ఆశ్చర్యము కలుగుతున్నది మా పోలవరం ప్రాంతములో గోదావరి వరదలు సుమారు 50 మైళ్ళవరకు వస్తూ ఉంటాయి ముఖ్యంగా పోలవరంనుంచి సంతగట్టుదాకా సుమారు రెండు వందల మైళ్ళ దూరము వరదలు వస్తూండడము చూస్తున్నాము తరువాత చోడవరం, పాలవంచ, భద్రాచలం, బూరగంపాడు, ములుగు, నూగూరు తాలూకాలు అన్నీకూడ గోదావరి వరదలవల్ల నష్టపడే ప్రదేశాలే ఆ ప్రాంతపు ప్రజలు యీ వరదలవల్ల ప్రతి సంవత్సరము అనేక విధములుగ నష్టపడుతున్నారు, ఇళ్ళు కూలిపోవడము, గొడ్లు, గొడ కొట్టుకొనిపోవడము, గడ్డివాములు, కలప వగైరాలు కొట్టుకొని పోవడం జరుగుతున్నది ఈ విషయము ప్రతి సంవత్సరము ప్రభుత్వంవారుచూస్తూనే ఉన్నారు ఈ వరదలకు ఏవో నివారణ చర్యలు తీసుకుంటామని చెప్పడము జరుగు తున్నది ఏ సంవత్సరమున కా సంవత్సరము ఏదో కొంతవరకు **relief measures** ప్రభుత్వము తీసుకుంటున్నారు అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను ఈ దినము వరద నివారణ స్కీమును గురించి **discussion** జరుగుతున్నది గనుక నేను చెప్పవలసి వచ్చింది ప్రభుత్వం ప్రతి సంవత్సరము **temporary measures** తీసుకునే బదులు **permanent** గా చేయవలసిన కార్యక్రమము చేస్తే మంచిదని నా అభిప్రాయము నేను ఈ ఉపన్యాసము చెబుతూంటే పట్టాభిరామారావుగారు నవ్వుతున్నారు వారు, కళా వెంకటరావుగారు ఒక **Region** కు సంబంధించిన వారు నేను ఈ గోదావరి నదికి ఇంకొక **Region** కు సంబంధించిన వాడిని గట్లు పెంచితే వరదలురావు అని వెంకటరావుగారు ఎన్నో పర్యాయములు చెప్పారు గట్లు పెంచడముఅంటే గోదావరినది పొడుగున ఎక్కడ పెంచగలరు?

ఇది సాధ్యమయ్యే పనికాదు ఈ గట్లకు ఖర్చుచేసే సొమ్ము మరొక విధముగ ఉపయోగిస్తే, మా ప్రాంతములో వరదలు రాకుండా చేయటానికి వీలుంటుంది దుమ్ముగూడెం వద్ద ఆనకట్ట అవసరమని ఇదివరకు శ్రీ యల్ వెంకటక్రిష్ణయ్యగారు సలహాయిచ్చారు కిన్నెరసాని, శబరి, ఆరితేరు, ఉబ్బరమంగి వగైరా నదులు అన్నీ ఒక్కసారిగా పొంగితే, అది ఆపటానికి వీలు అయ్యేపనికాదు వీటిమీద చిన్నచిన్న ప్రాజెక్టులు కట్టి నష్టైతేచాలామటుకు ఉపయోగముగ ఉంటాయి అందువల్ల temporary గా పనులు చేయించే బదులు permanent arrangement చేయడము మంచిది దానికి యీ ఎసెంబ్లీలో తీర్మానము చేసి కేంద్రప్రభుత్వానికి గట్టిగా చెప్పి, ప్రాజెక్టులను కట్టించే ఏర్పాటు చేయమని కోరుతున్నాను వరద ప్రాంతాలలో ముఖ్యమైనది మా పోలవరం మా ప్రాంతమునకు ఎంత చిన్నవరద వచ్చినా, ముందు ఆ ప్రాంతము మునుగుతుంది నేను నా 60 వ సంవత్సరము వయస్సులో MLA ను అయ్యాను వరదవచ్చినప్పుడల్లా మా ప్రాంతపు ప్రజలు నా వద్దకువచ్చి నన్ను బాధిస్తున్నారు నన్ను అక్కడ బ్రతకనివ్వడము లేదు ఆ ప్రాంతమునకు సంజీవరెడ్డిగారు వచ్చి చూశారు అక్కడ ring bund వేయించమని అంటే, అదికాదు, ఇంకొకటి ఇస్తామన్నారు అప్పుడప్పుడు కొవ్వాడి కాలవ పొంగుతూ ఉంటుంది ఈ విధముగ పొంగడమువల్ల పల్లపుగ్రామాలు చాలభాగము కొట్టుకొనిపోతూ ఉంటాయి పంటలు పాడైపోతున్నవి జనులు నష్టపడుతూ ఉన్నారు ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలములో యీ చిన్నచిన్న స్కీములైనా take up చేస్తే పంటలుపోకుండా, గ్రామాలు కొట్టుకొనిపోకుండా ఉండే అవకాశము ఏర్పడుతుంది కేంద్రప్రభుత్వమువారు చేయించకపోతే, యీ ప్రభుత్వము అయినా తలపెట్టవలసిందిగా కోరుతున్నాను ప్రభుత్వానికి డబ్బులేదనుకుంటే, రైతులమీద tax వేయండి ఎకరమునకు ఇంత అని tax వేస్తేగూడ రైతులు ఇవ్వటానికి సిద్ధముగా ఉన్నారు ఎంత డబ్బు కావాలంటేగూడ ఇస్తామంటున్నారు గనుక ప్రభుత్వము యీ విషయములో సంశయించనక్కరలేదు ఈ వరదలవల్ల ముఖ్యంగా పోలవరం, కొవ్వూరు తాలూకాలలోని అనేక గ్రామాలు కొట్టుకొని పోతున్నవి ప్రభుత్వం తాత్కాలికంగా బండ్లు రిపేరుచేయడమువల్ల ప్రయోజనము లేదు రైతులు డబ్బు ఇస్తామని చెబుతున్నప్పుడు, ఆ అవకాశము ప్రభుత్వము తీసుకుని వాళ్ళకు కావలసిన సహాయము చేస్తారని ఆశిస్తున్నాము పోలవరం, కొవ్వూరు తాలూకాలలోనివి గోదావరి వరదలవల్ల 20 గ్రామాలు, కొవ్వాడి కాలవ పొంగడముమూలంగా 10 గ్రామాలు మునుగుతున్నవి గోదావరికట్టలు ఎత్తుచేసేబదులు చిన్నచిన్న ఆనకట్టలు కట్టించి పర్మనెంటు అరేంజిమెంటు చేయడము మంచిది కేంద్ర

ప్రభుత్వానికి కూడ గట్టిగా చెబితే, యీ నష్టమును గ్రహించి సహాయము చేస్తారని మా నమ్మకము నెహ్రూగారుకూడ చిన్నచిన్న పనులు ముందు చేయించమని కూడ సలహా ఇచ్చారు చిన్నచిన్నపనులు గనుకనే చేయించమని కోరుతున్నాము గాని, రామపాద సాగర్ లాంటి పెద్దపనులు చేయించమని కోరడములేదు ప్రభుత్వము ఈ విషయములో సహాయము చేస్తారని ఆశిస్తూ ముగిస్తున్నాను

శ్రీ ఎ బి నాగేశ్వరరావు (రాజమండ్రి) అధ్యక్షా! గోదావరి వరదల గురించి మంత్రి కళా వెంకట్రావుగారికి నేను చెప్పాల్సింది ఏమీ లేదు కాని ఒక్క విషయం జ్ఞాపకార్థం ముఖ్యమంత్రిగారికి, వారికి మనవి చేస్తాను 1953 సంవత్సరం వరదలు వచ్చినప్పటి నుంచి రాజమండ్రి పట్టణం ప్రతి సంవత్సరం ఆగస్టు, సెప్టెంబరు నెలలు వచ్చేటప్పటికి పల్లపు ప్రదేశాలన్నీ ఖాళీ చేసి మెరక ప్రదేశానికి వెళ్ళడం, దానివల్ల మునిసిపాలిటీకి, public కు చాల డబ్బు వ్యయం అవటం తటస్థిస్తున్నది రెండు మూడు సంవత్సరాలనుంచి ప్రజలు వాళ్ళంతట వాళ్ళె ఖాళీ చేస్తున్నప్పటికీ ఈ సంవత్సరం స్థానికాధికారులు వాన్‌లు వేసుకొని పల్లపు ప్రదేశాలన్నీ ఖాళీ చేయించి, మెరక ప్రదేశాలకు తీసుకు వెళ్ళి వారంరోజులపాటు Government Arts College లోను, Training College లోను camps ఏర్పాటు చేశారు రాజమండ్రి పట్టణంలో జిల్లా కోర్టు వెనకాల సారంగధర మెట్ట అనే ఒక ప్రాంతం ఉన్నది అక్కడ flood bank లేదు ముఖ్యమంత్రిగారికి, వెంకట్రావుగారికి అందరికీ తెలుసు అక్కడ flood bank ను ఏర్పాటు చేయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఆ గట్లను యింకా కొంచెం హెచ్చు చేస్తే రాజమండ్రి పట్టణానికి ఏమీ ప్రమాదం ఉండదు లేకపోతే ప్రతి సంవత్సరం ఆగస్టు సెప్టెంబరు నెలలు వచ్చేటప్పటికల్లా ఆ ప్రాంతం ఖాళీ చేసి ఊరగాయల జాడీల దగ్గర నుంచి అర్ధరాత్రి అపరాత్రి అనక ఎత్తుకొని వెళ్ళడం తటస్థిస్తోంది ఇది స్వయంగా వెంకటరావుగారు ధవళేశ్వరం బంగళాలో ఉండి చూశారు Seepage వచ్చేటప్పటికల్లా ఎక్కడ తెగిపోతుందో అని భయభ్రాంతులై ఆ ప్రదేశాన్ని ఖాళీ చేసి మెరకప్రదేశానికి వెళ్ళడం తటస్థిస్తోంది ఆ flood bank ను strengthen చేసి కొంచెం height increase చేయవలసిందిగా కోరుతున్నాను రాజమండ్రి పట్టణానికి సంబంధించినంతవరకు శేషాయిమెట్ట దగ్గర ఉన్న flood bnnk ను కొత్తగా ఏర్పాటు చేయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ శెలవు తీసుకొంటున్నాను

శ్రీ పి గున్నయ్య పాతపట్టణం తాలూకాలో కడెం అనే గ్రామం ఉన్నది ఆ గ్రామంలో 1000 ఎకరాల భూమి ఉన్నది ప్రభుత్వం కోట్ల

కొలది రూపాయలు ఖర్చుపెడుతుతున్నది 2 పళ్ళక్రితమే ఆ కడెం గ్రామంలో flood bank కట్టడానికి Chief Engineer గారు, J V నరసింగరావుగారు వచ్చి చూసి sanction అయిపోయిందయ్యా అనికూడ అన్నారు అక్టోబరు 8, 9 తేదీలలో కురిసినటువంటి పెద్ద ప్రళయమైనటువంటి వర్షాలవల్ల అవజన్నీ అంతాకూడ పోయింది నా నియోజకవర్గంలో వంశధారపొంగి కడెం అనే ఊరులో 1000 ఎకరాల భూమిలో 10 అడుగుల నీరు నిలిచింది అదేప్రక్క నెమగాం అనే గ్రామం ఉన్నది 500 ఎకరాలు రమారమి సర్వనాశనమై పోయింది అక్టోబరు 10, 18, 19 వ తేదీలలో కురిసిన వర్షాలకు అమలంగి, బొమ్మిక, గురుమూరు, కొమ్మునాపల్లి, రూలువ, సోదా, సిద్ధిపురం,అమరంగి, రెల్లివలస, నెమగాం, మాతలి, వసప, కోరాడ, జీరమండలం మొదలైనటువంటి 14 గ్రామాలలో షుమారు 2400 ఎకరాలభూమి పోయింది ఆ విషయం నేను పూజ్యులు మంత్రిగారితో కూడ మనవి చేసుకున్నాను పాతపట్నం కూడ కరువుపరియా అని declare చేశారు ఈ దినమే నెమగాం తాలూకా పంచాయితీబోర్డు ప్రెసిడెంటుగ్గారు, ఒక P C C మెంబరు, కడెం పంచాయతీబోర్డు ప్రెసిడెంటు, ఈ రెండు గ్రామాలవారి దగ్గరనుంచి ఒక ఉత్తరం వచ్చింది "వరదనివారణ విషయంలో అధ్యక్షులవారు మీకు 11 వ తేదీన time యిచ్చారు ఆరోజున మా కష్టాలుచెప్పు లేదంటే ఈ వూరు విడిచిపెట్టి agency కి వెళ్ళిపోతామని"కూడ ఉత్తరంలో వ్రాశారు ఆ ఉత్తరం మీకు యిస్తాను. తమరుChamber లో రహస్యంగా చదువుకుందురుగాని ఇప్పుడు 80 వేల రూపాయలు ఖర్చుచేసినట్లయితే నెమగాం అనే గ్రామం ఉంటుంది లేకపోతే వాళ్ళు యింకొకచోట కట్టుకోవచ్చు ఇలాంటి పరిస్థితి ఉన్నది నేను స్వయంగా చూశాను గోపాలరెడ్డిగారు చూశారు పూజ్యులు ముఖ్యమంత్రిగారు P C C President గా ఉండేటప్పుడు చూశారేమో నాకు తెలియదు కడెం అనే గ్రామంలో ఎకరం గరిసెడు ధాన్యం పండుతుంది గరిసెడు ధాన్యం అంటే నాలెక్కలో అయిదుగురు ఉన్నటువంటివాళ్ళకు సరిపోతుంది అందుచేత ఆ వెయ్యి ఎకరాల భూమి పోతుంది

శ్రీ కె వెంకటరావు నెమగాంతాలూకా ఎక్కడఉన్నదో తెలియలేదు ఆ నెమగాం తాలూకా ఎక్కడ ఉన్నదో జాగ్రఫీ చెపితే note చేసుకునేందుకు వీలు ఉంటుంది

మిస్టర్ స్పీకర్ ఆ ఉత్తరం మీకు యిచ్చేస్తారు

శ్రీ పి. గున్నయ్య తమకు యిస్తాను ఈ రెండు గ్రామాలకు రక్షణ కల్పించాలని ప్రార్థిస్తున్నాను

శ్రీ ఎ ఎరుకునాయుడు (సాలూరు-జనరల్) అధ్యక్షా, ఇటీవల వచ్చిన వరదలవల్ల విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో కోట్లకొలది రూపాయలు నష్టం అయినది ఇందులో ముఖ్యంగా సస్యాలు ఉన్న భూమి లక్ష ఎకరాల దాకా నష్టమైపోయిందని, రెండు జిల్లాలలోను యిసుక మేటవేసి 15 వేల ఎకరాలు నష్టమైపోయినట్లు తెలుస్తున్నది అయితే ఇసుక మేట వేసిన వాటికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం దీర్ఘకాలిక అప్పులు యిచ్చి వారికేదో సహాయం చేస్తున్నామని చెపుతున్నారు ఇందులో పెద్ద భూస్వాములేకాకుండా చిన్నరైతులు రెండు, మూడు ఎకరాలు మేటవేసిన వారు కూడ ఉన్నారు అటువంటివారికి extension యిస్తూ అప్పేకాకుండా ఇతర సహాయం subsidy యిస్తేగాని వారి కష్టాలు తీరవని యిందుమూలంగా వారికి నేను తెలియ జేస్తున్నాను

Irrigation sources విషయంలో minor irrigation sources వేల కొలది, medium size వి నూర్లకొలది పోయిన విషయం అందరికి తెలిసినదే మరమ్మతులు చేయవలసివచ్చినప్పుడు Engineering Department లో minor irrigation రెవిన్యూ డిపార్టుమెంటు వారిదని, medium size వి యింకో department వని తక్కినవి regular P W D వి అని చెపుతున్నారు ఒక irrigation source మరమ్మతు చేయమంటే రెవెన్యూ డిపార్టుమెంటు "minor irrigation" నాది కాదని, regular P W D నాది కాదని, ఇలాగే ఒకరిదగ్గరనుంచి ఒకరికి పంపుతూ కాలయాపనచేస్తూ 3 సంవత్సరముల నుంచి మరమ్మతు కాని irrigation sources అనేకం ఉన్నాయి అటువంటివి జిల్లా ప్లానింగు కమిటీలో తెలియజేస్తూ కలెక్టరుగారికి report చేసినప్పటికి అక్కడ దఖలు పుచ్చుకోలేదు మొన్నటి వరదలవలన పోయిన minor irrigations ను మే నెలలో మరమ్మతు చేయిస్తామని మంత్రిగారు సెలవిచ్చి నారు అది ఎలా జరుగుతుందో నమ్మకంలేదు Minor Irrigation ను revenue department చేస్తుంది, medium size వి Engineering Department చేస్తుంది, యింకొకటి P W D చేస్తుంది అని classify చేసి వాళ్ళకు అప్ప చెప్పితే తప్ప, ఒకరి మీద ఒకరు చెపుతూ సంవత్సరాలతరబడి కాలయాపనచేసి రైతులను నష్టపెడుతున్నారు ఆయకట్టుదారులకే ఈ పనులు చాలవరకు యిస్తామని చెపుతున్నారు సంతోషమే కాని ఆయకట్టుదారులనే పని చేయించుకోమని చెపుతూ tender లు పిలిచినటువంటి సంఘటనలు కూడ ఉన్నాయి ఆ విషయాన్ని ఇటీవలనే శ్రీకాకుళం జిల్లా కలెక్టరుగారికి తెలియ జేసి ఉన్నాం ఆ విషయమై ప్రభుత్వం ఏమిచర్య తీసుకుంటుందో ? నా దగ్గర ఉన్న petition ను కూడ మంత్రిగారికి మీ ద్వారా తరువాత యివ్వదలచు కున్నాను

తరువాత flood control schemes విషయంలో శ్రీకాకుళం, విశాఖ పట్టణం జిల్లాలలో కొన్నిటిని చేర్చినట్లు పత్రికలలో వచ్చాయి ముఖ్యంగా సాలూరు బొబ్బిలి తాలూకాలలో ప్రవహించే వేదావతినది పొంగడంవల్ల పాత్తేరు గ్రామంలో సుమారు రెండుమూడు వందల యిళ్లవరకూ కొట్టుకు పోయాయి Flood control scheme క్రింద 5-6 సంవత్సరాలక్రింద వేసినా యిప్పటికీ అమలు జరుగలేదు దానిని వెంటనే అమలు జరపాలని కోరుతున్నాను

శ్రీ కె యల్ నరసింహారావు (ఎల్లందు-జనరల్) అధ్యక్షా, వరదలను గురించి అనేకమంది మిత్రులు తమ నియోజకవర్గాలలోని విషయాలు చెప్పారు నా నియోజకవర్గం గురించి కూడా కొంత వివరిస్తాను మంత్రిగారు దాని పరిష్కారానికి శ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తున్నాను ఖమ్మం జిల్లాలోని వివరాలను చూచినప్పుడు అక్కడి ఉద్యోగస్థులు సరియైనపద్ధతిలో లెక్కలు సేకరించడానికి యేమాత్రం ప్రయత్నం చేయలేదని కనపడుతున్నది

Number of villages attacked 49 Number of houses damaged 3,491 కాని నష్టంమాత్రం 14,000 రూపాయలు మాత్రమే చూపిస్తున్నారు దాదాపు 4,000 గుడిసెలు దెబ్బతినగా వాటికి నష్టం 14,000 రూపాయలు మాత్రమే చూపిస్తున్నారు Damages to crops 3933 ఎకరాలు నష్టం అయినది ప్రాణం నష్టం Nil అన్నారు ఈవివరాలు చూసినతరువాత యిది సరియైనది అనుకోడానికి అవకాశంలేదు అందుకని మరల Collector కి వ్రాసి information తెప్పించుకోడం అవసరం 34,00 ఇండ్లు నష్టపడితే 4,400 రూపాయలు మాత్రమే ఇచ్చి యిండ్లుకట్టే అవకాశం కలిగించినట్లు మంత్రిగారి రిపోర్టులో వుంది Petitions పెట్టుకోలేదు కనుక యివ్వ లేదని జవాబు చెబుతున్నారు ఇటువంటి అవాంతర పరిస్థితులలో బీభత్సనమయంలో ప్రత్యేక దరఖాస్తులకొరకు నిరీక్షించక స్థానికాధికారులు initiative తీసుకొని పంపినలెక్కలను దృష్టిలో పెట్టుకొని sanction చేస్తే బాగుంటుందని నాసూచన ముఖ్యంగా నానియోజకవర్గంలోని కోయప్రజలు దరఖాస్తులు వ్రాసుకోలేరు దరఖాస్తు వ్రాయడానికి ఏపెద్దమనిషి వద్దకు పోయినా ఆయన రూపాయో అర్థో అడుగుతాడు అట్లాంటి యిబ్బందులు చాలావున్నాయి నా నియోజకవర్గంలో గోదావరి ఒడ్డునవుండే యిండ్లు గోదావరి తాకిడికి దెబ్బతినడం జరుగుతోంది నదిఒడ్డునవున్న ప్రజలు చాల కాలంగా "మేము వేరొకచోటు చూపితే పోతాము ఇండ్లస్థలాలివ్వండి" అని కోరుతున్నారు వారి కింతవరకు యిండ్లస్థలాలిచ్చే విషయంలో శ్రద్ధ తీసుకోలేదు అందుచేత వారు నిరాశతో ప్రక్కనున్న అడవుల లోకి పోతే ఆక్కడ వారిపై trespass case పెట్టి కోర్టుల చుట్టూ

Forest Department త్రిప్పుతోంది ప్రభుత్వం తక్కావీ రుణములు మున్నగు సౌకర్యాలు కలిగించే చిన్న, పెద్ద భూకామందులే యీ వరదలలో చాలా యిబ్బందులు పడుతూవుంటే వారిపై ఆధారపడే వ్యవసాయ కూలీల స్థితి యెంత దీనంగా వుంటుందో అర్థం చేసుకోవచ్చు వారికి కావలసిన సౌకర్యములు కలిగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను

The Minister for Communications (Sri M Narasinga Rao) Sanction was accorded for the construction of a submersible bridge over the Nagavali at Sankili in Srikakulam District at a cost of Rs 7 00 lakhs in G. O No 4652 P W D, dated 15-11-1952

2 The submersible bridge or causeway consists of 21 units of multiple box culverts, each of 4 cells 10′ × 10′ The vent way is expected to discharge 60,000 cusecs with a velocity of 9 34′ per second The design provides for a high flood level of 103.00 and an ordinary flood of 96 00 Each unit of box culvert is constructed over a reinforced concrete caisson sunk at depth of 9′ below sill level of 87 00 (the average level of the bed being 89 00). The level of the road way on top is 98 25. Each of the 21 units is 45′ long The approaches on either side are to be formed in an embankment and protected with revetment Aprons 16′ in width with rough stone dry packing with thickened edge are to be provided both up-stream and down stream.

3. After calling for tenders in the usual way, the work was entrusted to a contractor in April, 1954 For want of steel and cement, work could be commenced only in December, 1954. By the end of June 1958, the total progress was that all the 21 caissons had been completely sunk and all thebox units laid and completed with deck slab, but the construction of aprons on the up stream as well as the down-stream side remained to be done Sheet piles were cast and kept ready for driving so as to close the gap between the different units

4 Following heavy rain in the catchment area, the river was in flood on the 8th and 9th October, 1958 and again from 20th October for 2 or 3 days. The structure suffered considerable damage as a result of both floods. As a result of the first flood, units 6 to 12 got tilted towards the up-stream side. The metalling of

the approaches was also badly disturbed. The subsequent flood resulted in further damage Another five units viz. 13 to 17 were also tilted towards the up stream side Unit No. 18 also shows a slight tilt The approach roads were washed away along with the soling and revetment including portions at the end of the bridge, cutting off access to it Units 1 to 5 and 19 to 21 show no sign of damge. The highest flood on the first occassion is said to have reached the level 102 10 and on the second occasion 104 26

5 The immediate problem confronting us is how to repair the damage and put the bridge to use Technical experts have to consider whether it will be possible to salvage the damaged units, restore them to their normal position and put the structure to use. If that is not feasible, their advice has to be sought on the best method of proceeding further in the matter Members of the House will, I am sure, appreciate that the problem is difficult and that its solution will take time The matter is engaging Government's attention While we are anxious to take early action for repair, we would not like to take a hasty decision We would rather give sufficient time to the technical men to ponder over the matter and suggest the best way of remedying the damage

6 I have already given to the House a brief description of the damage that has taken place A financial assessment of the damage cannot, I fear, be given just now It is simple enough to work out the loss on account of damage to the approach roads but an assessment of the loss due to the displacement of some of the units of the structure cannot now be made. It would appear that the units themselves are intact and have not suffered any damage, beyond becoming tilted and partially submerged. A financial assessment of the total damage can be attempted only after a decision is taken in regard to the remedial action.

In regard to the causes for the damage and particularly in regard to the question whether it can be attributed to the somewhat heavy rains that occured in October last, I would only say at this stage that these questions are still under investigation. The technical features of the design have to be studied carefully and

accurate information has to be collected regarding the flood discharges etc , in October last It will not be proper to come to any conclusion on these points without a thorough examination of all aspects, particularly because it has repercussions in other directions I can only assure the House that these questions will be examined thoroughly and if it is found that there have been any lapses, appropriate action will be taken

శ్రీ కె వెంకటరావు అధ్యక్షా, ఈ చర్చలలో 27 మంది గౌరవ సభ్యులు మాట్లాడినప్పటికీ ఏ విధమయిన ఉద్రేకము, వాదోపవాదములు లేకుండా చాలా ప్రశాంతముగా తమ అభిప్రాయములను ఉపయోగకరమయిన సలహాలతో వెల్లడించినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను నేను యిప్పుడు యిచ్చినటువంటి స్టేటుమెంటులోని విషయములను గూర్చి ఒకరిద్దరు సభ్యులు తప్ప మిగిలినవారు ఏమియు ప్రశ్నించలేదు ప్రభుత్వము వరదబాధితులకు ప్రస్తుతము చేసిన సహకారము చాలదనీ, ఇంకా ఎక్కువ సహాయము వారికివ్వవలసినదనీ మాత్రమే ప్రత్యేకముగా చెప్పినారు నేను ఇందుకు చాలా సంతోషించుచున్నాను ఈ వరదలవల్ల వచ్చిన నష్టములకు స్థానికాధికారులు అనధికారులు ఎక్కువగా తోడ్పడినారని నేను యిందాకనే మనవిచేసినాను ఈ విషయముపై కూడా సభ్యులు ఎటువంటి విమర్శ చేయలేదు కొందరు సభ్యులు మాత్రము అక్కడ వున్న స్థానికాధికారులు active గా పనిచేయలేదని మాత్రము ఆరోపించినారు ఈ విషయములను వారికి తెలియజేసి అవసరమైతే వారినుంచి తగిన సంజాయిషీ ప్రభుత్వము తెప్పించుకుంటుందని నేను తమకు మనవి చేస్తున్నాను ఈ సందర్భములోనే కొందరు మిత్రులు permanent remedy ను గురించి మాట్లాడినారు అవి గోదావరి మీద కట్టవలసిన ఆనకట్టలు మొదలుకొని పల్లెటూర్లలో కట్టవలసిన చిన్నచిన్న వనరుల వరకు చెప్పినారు నేను తమకు మొట్టమొదటనే మనవిచేసినాను అసలు ఈ దినము మనము చర్చించవలసిన విషయము, ప్రస్తుతము వరదలవల్ల సంభవించిన నష్టాన్ని ఏ విధముగా ఎదుర్కొనవలెనన్నదే గాని, యింత చర్చ అవసరములేదని నేననుకుంటున్నాను దేశములో వున్న నదులను, ఉపనదులను control చేసినట్లయితే ఇటువంటి నష్టములు సంభవించవనేది మనమందరము అంగీకరించాము కాని మన ఆంధ్రప్రదేశ్‌లో వున్న నదులు ఉపనదులు అన్నింటిపైన ఒక్కసారిగా ఆనకట్టలు కట్టడమనేది యీ ప్లానులో సాధ్యముకాలేదు సరేకదా వచ్చే ఒకటి రెండు ప్రణాళికలు మేరకైనా అవుతుందా అన్న సందేహము నాలో ప్రబలముగా వున్నది "Alladin and the Wonderful Lamp" మాదిరి తెల్లవారేసరికి రాజకుమారికి మహాభవనము కట్టిన ఆ Alladin గాని లేక Wonderful Lamp గాని

మనకు యీ ఆనకట్టలు కట్టియిచ్చేందుకు లేదు ఆ విధముగా జరిగితే ఈ ప్రభుత్వముకంటె ఎక్కువగా సంతోషించేవారుండరు. మనము కొన్ని పరిమితులలో అంటే ప్లాను ననుసరించి పనిచేయదలచుకున్నాము Plan లో చాలా వివరములు చెప్పబడినవి ఏ కార్యక్రమము ఎప్పుడే విధముగా చేయాలి? యే పథకము క్రింద ఎంత ఖర్చు చేయాలి? మొదలగు విషయములు Plan లో వున్నవి ప్లాను సూచనలను మనము అతిక్రమించలేదు

అందువల్ల నేను అంతవరకు నిరాశ కలిగించలేకపోయినప్పటికిని, ఆశ మాత్రము కలిగించడానికిగాని సభ్యులు కోరిన విషయాలన్నింటిపై ఏవైనా హామీలుగాని యివ్వలేను ఈ permanent remedy సాధ్యమవుతుందని చెప్పడానికి నాకు మాత్రము ధైర్యము చాలదు అందుచేత నేను మనవిచేసేదేమంటే ప్లానుకు సంబంధించిన చర్చ ఎప్పుడైన వచ్చినప్పుడే విషయములన్నీ సాకల్యముగా మనము చర్చించుకున్న తరువాత వీటిని గురించి కృషి చేయడానికి మనకు అవకాశముంటుంది మనరాష్ట్రములో ఒక పెద్ద సమస్య వున్నది మామూలుగా సంవత్సరములో 350 రోజులు నీరులేక సైకత వాహనములాగ ఇసుకతప్ప యింకేమీ కనుపించదు కాని ఎప్పుడో వర్షాలు పడినప్పుడు sudden గా నదులన్నీ ఒక్కసారి పొంగిపోయి నానా బీభత్సము చేస్తుంటాయి ఇటువంటి వాటికి Permanent remedies చేయాలంటే చాలాడబ్బు కావాలి ఒక bridge కట్టాలంటే కొన్ని లక్షల రూపాయలవుతుంది ఇవి చేయకపోతే సంవత్సరమున కొక వారము పది రోజులు నీటి ప్రవాహమువల్ల ఆపదలు పొందవలసి వస్తున్నది అందుచేత ఇటువంటి difficulties చాలా వున్నాయి వీటన్నింటిలో in order of priority మనము కట్టుకోడానికి కృషిచేయవలసిందని మాత్రము నేను ప్రభుత్వము తరఫున తమకు మనవిచేస్తున్నాను

ఈ permanent remedy అనుకున్నంత త్వరగా చేయడానికి వీలులేకపోయిందని మీ అందరికంటె నేనెక్కువ విచారిస్తూ వుంటాను ఇప్పటికే నాకు వయస్సు ఎక్కువగా వుందికాబట్టి యీ permanent remdies నేను చూస్తానా అన్న సందేహము నాకున్నది ఇంకా మరికొన్ని విమర్శలు వచ్చినవి. వాటికి సంబంధించిన కొన్ని విషయములు చెప్పదలచుకున్నాను ఇండ్లను గురించి చెప్పినారు 30 రూపాయలు మాత్రమే యిండ్లు పడిపోయిన వారికి ఇస్తున్నామని ఆ సహాయము చాలలేదనీ చెప్పినారు బ్రిటిషు ప్రభుత్వము కాలములో 20 రూపాయలు మాత్రమే యిస్తుండేవారు, ఇప్పుడు దానిని 30 రూపాయలు వరకు పెంచినాము ఇప్పటికి ఈ పద్దుక్రింద 6 లక్షలు రూపాయలు వరకు అయింది ఇంకా లెఖ్ఖలు పూర్తిగా రాలేదు అవి వచ్చినట్లయితే యీ మొత్తము ఇంకా పెరిగే అవకాశము వున్నది ఇండ్లు పోయినవారికి యిండ్లు

కట్టి యివ్వాలంటే చాలా డబ్బు కావాలి ఎంతమందికని ఆ విధముగా యివ్వగలము ? ఆ ఇల్లు పోయినవ్యక్తి rational గా కొన్ని బాధలు పడవలసి వస్తుంది ఆ కష్టము వచ్చినప్పుడు తాత్కాలికముగా మనము ఆదుకొనగలమే గాని అంతకంటె అధికము చేయలేము ఈ సంవత్సరము మరొక విదముగా కూడ సహాయము చేయడమయినది ఇండ్లుపోయినవారికి రు 30 లు చొ॥న ఒక్కొక్కరికి మంజూరు చేయడమే కాకుండా కొంతకలపకూడ సహాయం చేసినాము ముఖ్యముగా విశాఖపట్టణం జిల్లాలోని చింతపల్లి మొదలగు అడవులనుంచి, private lorries కొన్ని engage చేసి కొంత కలప వెదురు తెప్పించి, యిండ్లుపోయినవారికి యిచ్చినాము అడవి ప్రక్కనవున్న గ్రామాలవారికి timber కూడ కొంతవరకు సహాయము చేయాలని forest department వారికి మన వ్యవసాయశాఖా మంత్రిగారు ఆదేశము పంపించినారు అంతేకాకుండా ఇందులో కొన్ని difficulties వున్నవి అవి మీకందరకు నేను ప్రత్యేకించి చెప్పనవసరము లేదు నిజముగా యిండ్లుపోయిన వారికి మరొక 10 రూపాయలు హెచ్చుగా యివ్వవచ్చును కాని అందరు అటువంటి వారుండరు ఒక తాటాకు యిల్లుపోయినా, చిన్నగుడిసె పోయినా ఏదిపోయినా 30 రూపాయలు చొప్పున మంజూరు చేయాలని అడుగుతున్నారు గోడలు నీరువల్ల నానిపోయివుంటే, ఎప్పుడో పడిపోతాయనికూడ సహాయము కావాలని అంటున్నారు సభ్యుల దృష్టిలో నిజముగా కొంతమందికి యీ సహాయము జరుగలేదని వుంటే, ఆ విషయము ప్రభుత్వానికి తెలియజేస్తే తప్ప కుండా సహాయము చేస్తామని మనవిచేస్తున్నాను ఈ సందర్భములోనే సభ్యులు కొందరు కొత్తసూచనలు కొన్ని చేసినారు పల్లపుప్రదేశాలలో యిండ్లుకట్టు కుని ప్రతిసంవత్సరము ఈ వరదతాకిడికి గురిఅయ్యేవారిని మెరక ప్రాంతాలకు చేర్చిడానికి అనువైన నదుపాయాలు చేయాలని సూచించినారు నిజముగా ఈ సూచనలు చాలా బాగుగావున్నవి ఇది చాలాచోట్ల సాధ్యము అవుతుందనే నేను అభిప్రాయపడుచున్నాను ముఖ్యముగా నదులు ప్రక్కనవున్న మెరక ప్రాంతాలలో యిండ్లు కట్టుకొనడానికి స్థలము తప్పకుండా దొరుకుతుంది అయితే, డెల్టాప్రాంతాలలో మాత్రము కొన్నిచిక్కులు వున్నవి నేను గోదావరి గర్భములో పుట్టినాను ఆ నది రెండుగట్లుమధ్య వెడల్పు 1½ మైళ్ళు వుంటుంది ఆ లంకలలో కొన్నివేలమంది ప్రజలు కాపురాలు చేసుకుంటున్నారు మొన్న వరదలకు ఆప్రాంతాలలో ఏమాత్రముకూడ ప్రాణ, ధననష్టము కలుగలేదు వీరందరినికూడ గట్టుమీదకు చేర్చివేయడము జరిగింది నేను ఆ ప్రాంతానికి వెళ్ళినప్పుడు తమకు యిండ్లుకట్టుకొనడానికి స్థలముకావాలని అర్జీలు దాఖలుచేసుకున్నారు ఒకనెల పోయినతరువాత యీ అర్జీలపై చర్య తీసుకొనవలసినదని ప్రజలు అడిగితే తప్పకుండా గట్టిచర్యలు తీసుకొనవలసినదని

కలెక్టరుగారికి చెప్పినాను దీనికి కారణము నాకు తెలుసును స్మశానవైరాగ్యము, పురిటివైరాగ్యమువలె ఆపమయానికి మాత్రమే వీరంతా ఏదో ఆతృతపడి ప్రభుత్వముపై ఒత్తిడితెచ్చి, నానాగొడవ చేస్తారు ఒక నెలఅయి పోయేసరికి ఎక్కడివారక్కడ సర్దుమణిగి వుంటారు ఆ నదీగర్భములో అనాదిగా వ్యవసాయము చేసుకొని జీవనోపాధి చేసుకుంటున్న రైతులు ఆ లంకలను విడిచిపెట్టి 2 లేక 3 మైళ్ల దూరము పోయి కాపురముండడానికి సుతరాము యిష్టపడరు ఆ వరద వచ్చిన వారము రోజులు మాత్రము సర్దుబాటు చేసుకుంటే తరువాత మీరుపోయి అడిగినా వారు రావడానికి యిష్టపడరు ఎందుచేతనంటే ఆ లంకలు చాలా సారవంతమయినవి మరొక దృష్టాంతము మీకు చెప్పాలంటే, మన విద్యాశాఖామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారి నియోజకవర్గములో గోళ్లంక అనే గ్రామము వరదలలో మునిగి పోయింది చాలమంది ధనవంతులయొక్క పెంకుటిళ్లు, డాబాలు కూడ నీటిలో మునిగి పోయినవి వారి అందరిని చేరువలో నున్న వాడపల్లి అనే గ్రామానికి తీసుకొనిపోయి రక్షణ కల్పించినారు అక్కడ ఎకరము 5 వేల రూపాయలు ఖరీదు గల ప్రదేశము వారికి చూపించాము ఆ విధంగా మెరక ప్రాంతాలకు పోయి యిండ్లు కట్టుకుంటే యీ వరద తాకిడి వుండదు స్థలము acquire చేయమని కోరుతున్నాను ఈ land acquisition బిల్లు 16 వ తేదీన మనము pass చేస్తే యిటువంటివన్నీ చేయడానికి అవకాశముంటుంది మరొక ముఖ్య విషయము కూడ సభ్యులు చెప్పినారు Relief సరిగ్గా అంద లేదని చెప్పినారు నేను మొట్టమొదట మనవి చేసినాను ఎక్కడయిన యిటువంటి basis వున్నదని ప్రభుత్వదృష్టికి తెస్తే తప్పకుండా చర్య గైకొంటాము ఈ విషయములో ప్రభుత్వానికి అభ్యంతరముండదు Cuddapah municipality కు జరిగిన నష్టానికి సహాయము చేయాలని చెప్పినారు ఈ విషయమై ప్రభుత్వమునకు రిపోర్టు వచ్చినది Local Administration Department వారి పరిశీలనలో వున్నది వారు ఏదో ఒకచర్య తీసుకుంటారు జిల్లాబోర్డుల సహాయమును గురించి చెప్పారు జిల్లాబోర్డుల అధీనములోవున్న రోడ్లుపోతే మరమ్మతులు విషయమై ప్రభుత్వము కొంతడబ్బు మంజూరు చేయాలని నిశ్చయించినది

శ్రీ ఎ ఎరుకునాయుడు మ్యునిసిపాలిటీల అధీనములో వున్న రోడ్లు మరమ్మత్తు విషయమై . . . .

శ్రీ కె వెంకటరావు జిల్లాబోర్డు రోడ్డులుఅంటే మునిసిపాలిటీలకు కూడ వర్తిస్తుంది మీరు మునిసిపాలిటీ Chairman గా వున్నారు కాబట్టి

ఒక్క మునిసిపాలిటీల విషయమే మీకు జ్ఞాపకమున్నది నాకు అన్నింటితో సంబంధమువున్నది కాబట్టి నాకు అంతా జ్ఞాపకమున్నది

ఇసుక కొన్ని వేల ఎకరాలలో ఏర్పడినది 1953 లో గోదావరి వరదల వల్లకూడా ఇన్ని వేల ఎకరాలకు ఇసుకపడలేదు ఈసారి ఎక్కువ ప్రాంతాలలో పడినది అదిగాక గోదావరి వరదకాలంలో పడిన ఇసుకలో ఒండ్రు కలిసివుంది అది వరిసాగుకు పనికిరాకపోయినా తోటలకు ఉపయోగించింది ఇప్పుడు గండ్ర ఇసుక పడింది ఏ వర్షం వచ్చినా ఇసుక వెళ్ళి పొలంమీద పడుతుంది కొన్ని చోట్ల 4, 5 అడుగుల ఎత్తునకూడ పడింది 4, 5 అడుగుల ఎత్తును ఎత్తటం బుల్ డోజర్లవల్లకూడ సాధ్యంకాదు ప్రభుత్వం ఎంత సహాయపడినా రైతుకు ఉపయోగపడటం కష్టమే బుల్ డోజర్ మట్టిని ఎత్తినప్పటికి దూరం తీసుకువెళ్ళలేదు ప్రక్కన పోస్తుంది అందువల్ల అతనిభూమిలో సగంభాగం అయినా ఇసుక ఆక్రమిస్తుంది ఆ భూమినికూడా పోగొట్టుకోటానికి రైతు బాధపడతాడు అందుచేత ఏవిధంగానైనా ఈసమస్యనుపరిష్కరించటానికి వీలుంటుందేమో పూర్తిగా study చేయమని agricultural department వారికి తెల్పాము All India వారి help తో ఏవిధంగానైనా ఈ సమస్యను పరిష్కరించటానికి ప్రయత్నిస్తున్నాము బుల్ డోజర్లు కావాలని కోరినవారికి సప్లయిచేస్తున్నాము అవసరమైతే long term loans కూడా ఇస్తామని మనవిచేశాను 3 సంవత్సరాలు దాటి అప్పు ఇచ్చే అధికారం ప్రస్తుతంవున్న రూల్స్ ప్రకారం మనకు లేకపోయినా ఆ రూల్స్‌ను relax చేసి అయినా ఆ అధికారాన్ని తీసికోవాలని నిర్ణయించాము ముఖ్యమంత్రిగారుకూడ ఈ విషయం గురించి తీవ్రంగా ఆలోచించాలని చెప్పారు ఎంతవరకు అప్పు ఇవ్వటానికి అవకాశం వుంటుందో అంతవరకు ఇవ్వటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మనవి చేస్తున్నాను నూతులు బాగుచేసుకోటానికి ప్రభుత్వం loans ఇస్తుంది

రెమిషన్ గురించి చాలామంది మాట్లాడారు రెమిషన్ గురించిఉత్తర్వులు వెళ్ళలేదు గాని postponement గురించి ఉత్తర్వులు వెళ్ళినవి Affect అయిన ప్రాంతాలలో వసూలుచేయవద్దని orders పంపించాము డిసెంబరు నుండి వసూలుచేస్తారు గనుక వాటిని ఆపటం జరిగింది అజ్మాయిషీ తఖీఖు జరుగకపోతే పోయిందని రైతులు, పోలేదని తహసీల్దారు తెల్పటం 14 అణాలకు కరణం పంట వ్రాస్తే 3 అణాలు కూడా కాలేదని రైతు చెప్పటం జరుగుతుంది కనుక immediate గా రికార్డులో వుంచాలని చెప్పాము ఆప్రకారం వారు చేస్తున్నారు వాటిలో తేడా ఏదైనావుంటే సర్దుబాటు చేసుకోవచ్చునని మనవి చేస్తున్నాను నీళ్ళలో ముందు చేను మునిగినా, తరువాత 20 బస్తాల వరకు పండిన ప్రదేశాలు లేకపోలేదు With a view to grant remission

ఈ postponement జరిగింది కాని దానిని ఎగగొట్టే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని మనవిచేస్తున్నాను 4 అణాల లోపు పంటకు పూర్తి రెమిషన్, 6 అణాలకు పైన పంట పోతే అర్ధ రెమిషన్ ఇవ్వాలని నిర్ణయించాము

ప్రభుత్వము ఉత్తర్వులు చేసినా చెఱువులకు సరిగా మరమ్మతులు జరగటములేదని కొంతమంది చెప్పారు Classification గురించి కొందరు చెప్పారు నాకు తెలిసినంతవరకు అది వుంది క్లాసిఫికేషన్ కంటే మార్జినల్ కేసులు ఎక్కువ వుంటాయి 100 ఎకరాలని రెవెన్యూ డిపార్టుమెంటులో వుంటే 101 అయినా 99 అయినా వున్నప్పుడు ఇబ్బంది కల్గుతుంది శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో 400 మైనర్ చెఱువులు తెగిపోయాయి ఇవిగాక పెద్ద చెఱువులు వున్నాయి వీటన్నిటిని గురించి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నది Minor irrigation works క్రింద ఈ రెండు జిల్లాలకు 25 లక్షల రూపాయలు శాంక్షను చేశాం Work start అయిన తరువాత మిగిలిన డబ్బును ఇస్తాము Minor irrigation tanks ను మరమ్మతు చేయటానికి ఉత్తర్వులు పంపబడ్డాయి కర్నూలులో సిద్దిపురం, తేమనాయనపేట చెరువుల మరమ్మత్తుకు 6 లక్షలు అంచనా వేయబడింది ప్రభుత్వము చర్యలు తీసుకొంటున్నది మిగిలిన జిల్లాలలోకూడ చర్యలు తీసుకొంటున్నది మళ్ళీ పంటకాలం లోపుగా (May నెల లోపుగా) అన్ని పనులను పూర్తిచేస్తుంది National Highways గురించి కొందరు చెప్పారు వంశధారగురించి నేనేమీ ప్రస్తావించలేదని కొందరు విమర్శించారు వంశధార గురించి చెప్పకపోవటానికి కారణముంది. ప్రవాహంవల్ల గట్టు కొట్టుకొనిపోయే మాట వాస్తవమే అదీగాక అటు కళింగపట్టణంనుండి వరద వస్తుంది ఇటునుండి సముద్రపోటు వస్తుంది అందువల్ల గట్టు కోసుకుపోతూ వుంటుంది గట్లు కట్టి ఎరోజన్‌ను ఆపటానికి గవర్నమెంటువారు డబ్బును శాంక్షను చేశారు పని ప్రారంభించటానికి ఉత్తర్వులు వెళ్ళినవి

డ్రైనేజి గురించి పి సత్యనారాయణరావుగారు మాట్లాడారు గోదావరి, కృష్ణా డెల్టాలలో Special divisions ను వెసి డ్రైనేజి స్కీమును వేయవలసిందిగా చెప్పాము స్కీము తయారై వున్నది 1947 లో మేమంతా శాసనసభ్యులుగా వున్నప్పుడే ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి రొంపేరు డ్రెయిన్సు చేయటం జరిగింది Uplands నుండి, hill streams నుండి water వచ్చే ప్రదేశాలకు ఫ్లడ్ కంట్రోలు అవసరం పథకాలు సిద్ధంగా వున్నాయి. ధనం దొరకగానే అమలు జరువుతాము కోరంగి ప్రాజెక్టుకు టెక్నికల్‌గా ఏదో తప్పు వుందని చెప్పారు ఇంజనీర్లు దానిని చెప్పాలిగాని నేను చెప్పలేను జయప్రదమవుతుందనే ఉద్దేశ్యంతో వాటిని తీసుకోవటం జరిగింది కొంత

వరకు బండ్ వేశారు తరువాత కొన్నిచోట్ల బ్రీచ్ అయింది కోరంగి ఏరియాలో ఆయపురం ఏనాం ప్రక్కగా flood banks కు స్కీమును మొన్ననే ప్రభుత్వం sanction చేసింది

రాజమండ్రి పట్టణం గురించి నాగేశ్వరరావుగారు చెప్పారు ఊటనీరు ఎక్కువ అవుతోందని, గోదావరి బ్రిడ్జి ప్రక్క ఫర్లాంగువరకు గట్టు లేదని వారు చెప్పారు రైల్వే ఇంజనీరు ఆఫీసు నుండి సీతంమెట్ట వరకు గట్టులేదు ప్రభుత్వమువారు దీనిపై ప్రత్యేక శ్రద్ధను తీసుకొంటున్నారు నేను, నరసింగరావుగారు వెళ్ళి చూచాము అల్కాటుతోట దగ్గర నది గట్టులో నుండి నీళ్ళు ఇవతలకు ప్రవహిస్తూ రోడ్డుమీదకు వస్తున్నాయి

నీరు రోడ్డుమీదకు వచ్చింది కట్ట damage కాకుండా Fire Engines పెట్టి పంపుచేయించారు కాలేజి విద్యార్థులు, N C C వారు, స్పెషల్ పోలీసు, ప్రజలుఅంతా తెల్లవార్లూ పనిచేశారు ఇసుకబస్తాలు, సున్నంబస్తాలు వేసి కట్టను కాపాడటంవల్ల damage జరగలేదు ఇంజనీర్సు ఒక విషయం చెబుతున్నారు కట్టమీదకూడ పునాదులుత్రవ్వి ఇళ్ళు కట్టారు బీదవారని అంటాము బీదవారి ఇళ్లుఅయినా ఉండాలి, కట్టఅయినా వుండాలి గట్టు నుంచి 100 అడుగులు లోపలకు acquire చేసి దానిని బాగుచేస్తే వ్యవహారం నడుస్తుందిగాని లేకపోతే siltage అవుట కష్టమైపోతుంది అన్నారు ఈ విషయం వెంకటకృష్ణయ్యగారు ఆలోచిస్తున్నారు చర్య తీసుకొనుటకు ప్రయత్నిస్తున్నామని మనవిచేస్తున్నాను

ముఖ్యంగా raise చేసినpointsకు జవాబుచెప్పాను Individual cases కు జవాబుచెప్పాలి దొడ్డ నరసయ్యగారు చీటి వ్రాసిపంపారు వారు యిచ్చిన సలహాలు అన్నింటినిగురించి నేను నోట్ చేసుకున్నాను మిగతావారుకూడ వ్రాసియివ్వండి అవికూడ తీసుకొని సమగ్రరీతిని యీ కార్యకలాపాన్ని పూర్తిచేస్తామని మనవి చేస్తున్నాను చాలా విషాదకరమైన సంఘటన ఈ సంవత్సరం యింతదూరం పోయింది అయినప్పటికి ప్రజలు చూపించిన సహకారం, ప్రభుత్వోద్యోగులు సకాలములో తీసుకొన్న చర్యలవల్లను ప్రజలకష్టాలను కొంతవరకు వెంటనే తొలగించుటకు వీలయినది ఇదే కార్యవిధానంతో పూర్తిగా యీకష్టాలను తొలగించుకొనే విషయంలో అందరూ ప్రభుత్వానికి తోడ్పడాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

మిస్టర్ స్పీకర్ రేపు ఉదయం 9 గంటలకు సభను వాయిదా వేయడమైనది.

(The House then adjourned till Nine of the Clock, on Friday, the 12th December, 1958.)